ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాల నిగ్గుతేలుస్తూ సమకాలిన అంశాల విశ్లేషనతో ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దిన పత్రిక
అక్షరం తెలుగు దిన పత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Editor&Publisher: 9391690609, office: 7893003409
Email:aksharamtsnews@gmail.com https://www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 02 డిసెంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 256 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## బ్యాలెట్,కంట్రోల్ యూనిట్లు,వివి ప్యాట్లను స్ట్రాంగ్ రూంలో భద్రపరిచాం..

జిల్లా ఎన్నికల అధికారి-కలెక్టర్ బాదావత్ సంతోష్

➤ 3వ పేజిలో..

# అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌కు పక్కాగా ఏర్పాట్లు

- 8గంటలకు తొలుత పోస్టల్ బ్యాలెట్ల కౌంటింగ్
- ఆ తరవాత ఇవిఎంల కౌంటింగ్ ప్రారంభం
- స్ట్రాంగ్ రూంల వద్ద సీసీ టీవీ కెమెరాల ఏర్పాటు
- 40 కంపెనీల కేంద్ర బలగాలతో భారీ భద్రత
- ఆయా ప్రాంతాల వద్ద 144 సెక్షన్ అమలు
- గత ఎన్నికలతో పోలిస్తే 3శాతం తగ్గిన పోలింగ్
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ వెల్లడి



**హైదరాబాద్, డిసెంబర్1 అక్షరం న్యూస్)** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ చెప్పారు. ఎక్కడా రీపోలింగ్ అవకాశాలు లేవన్నారు. 3న జరగబోయే ఓట్ల లెక్కింపు పక్రియ కోసం జిల్లా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేశామని వికాస్ రాజ్ వెల్లడించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత కొసాగుతోందన్నారు. మొత్తం 49 కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని వివరించారు. ఆదివారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను తొలుత లెక్కిస్తారని, ఉదయం 8:30 గంటల నుంచి ఈవీఎంల్లో ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుందని చెప్పారు. గురువారం జరిగిన పోలింగ్‌కు సంబంధించిన వివరాలను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధాకారి వికాస్‌రాజ్ హైదరాబాద్‌లో మీడియా సమావేశం లో వెల్లడించారు. ఈ సమావేశంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్‌కు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. స్ట్రాంగ్ రూంల వద్ద సీసీ టీవీ కెమెరాలతో పాటు భారీ భద్రత కల్పించినట్లు సీఈవో వికాస్ రాజ్ తెలిపారు. ఆయా ప్రాంతాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందని, ఓట్ల లెక్కింపు ప్రారంభమయ్యే వరకూ ఆయా గదుల వద్ద ఆంక్షలు విధించినట్లు చెప్పారు. 40 కంపెనీల కేంద్ర బలగాలు భద్రత విధుల్లో ఉన్నట్లు వివరించారు. లెక్కింపు కేంద్రాల్లో 1,766 లెక్కింపు టేబుళ్లు, 131 పోస్టల్ బ్యాలెట్ టేబుళు ఉంటాయని పేర్కొన్నారు. ప్రతి టేబుల్‌పై మైక్రో అబ్జర్వర్, ఒక కౌంటింగ్ సూపర్ వైజర్, ఇద్దరు అసిస్టెంట్లు ఉంటారని చెప్పారు. ప్రలోభాలు, ఉల్లంఘనలకు సంబంధించి గతం కంటే ఈసారి ఎక్కువ కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. 2018లో 2,400 కేసులు ఉంటే.. ఇప్పుడు 13,000 కేసులు నమోదైనట్లు వెల్లడించారు. కొందరు మంత్రులపై కూడా పోలీసులు కేసులు నమోదు చేసినట్లు వికాస్‌రాజ్ తెలిపారు. రాష్ట్రంలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు ఓట్లు ఎక్కవగా నమోదయ్యాయని చెప్పారు. రాష్ట్రంలో మొత్తం 70.74 శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. 2018 ఎన్నికలతో పోలిస్తే 2023లో పోలింగ్ 3 శాతం

➤ మిగతా 2వ పేజిలో..

## గెలుపుపై ఎవరి ధీమా వారిదే

- విజయం తమదే అన్న భరోసాలో కెసిఆర్
- ఎగ్జిట్ పోల్స్‌తో కాంగ్రెస్‌లో ధీమా
- 3 వరకు అన్ని పార్టీల్లోనూ టెన్షన్





**హైదరాబాద్, డిసెంబర్1అక్షరం న్యూస్)** ఓ వైపు బిఆర్‌ఎస్‌లో అధికారం తమదే అన్న ధీమా..మరోవపై ఎగ్జిట్ పోల్స్‌తో కాంగ్రెస్‌లో అధికారం తమదే అన్న భావన బలపడిన నేపథ్యంలో 3న ఎవరి భవితవ్యం ఏంటన్నది బయటపడనుంది. అయితే కాంగ్రెస్ మాత్రం అధికారంలోకి రావడం ఖాయమన్న రీతిలో ఏర్పాట్లు చేసుకుంటోంది. సిఎం కెసిఆర్ మాత్రం ఎక్కడా తగ్గడం లేదు. 4న కేబినేట్ భేటీకి ఆదేశించారు. విజయం మనదే అని పార్టీ శ్రేణలుకు భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ కూడా ఇదే ధీమాతో ఉంది. 3 వరకు అన్ని పార్టీలకు టెన్షన్ తప్పేలా లేదు. ఎవరు విజేతలో..ఎవరు పరాజితులో అన్న ఫలితం కోసం ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఒక వైపు.. ఎగ్జిట్ పోల్స్.. మరోవైపు రూరల్ ప్రాంతాల్లో నమోదైన ఓటింగ్ శాతాన్ని బట్టి ఈసారి అధికారం తమదేనని కాంగ్రెస్ భావిస్తోంది. మరీ ఎవరు రాజు.. ఎవరు రాణినో తెలియాలంటే డిసెంబర్ 3 వరకు ఆగాల్సి ఉంది. ప్రజల నాడీ ఎటువైపు ఉందో.. కౌంటింగ్ ప్రారంభమైన 2, 3 గంటలకు తేలనుంది. ఎగ్జిట్ పోల్స్ నిజమవుతాయా లేకుంటే అట్టర్ ప్లాప్ అవుతాయా అన్నది మరికొన్ని గంటల్లోనే క్లియర్ కట్‌గా తెలిసిపోనుంది.మరోవైపు తెలంగాణలో ఓటర్ల తీర్పుపై తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగోళ్లు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగినా.. ఈసారి మాత్రం తెలంగాణలో ఎవరు గెలుస్తారన్న చర్చ నడుస్తోంది. వాస్తవానికి తెలంగాణలో కంటే పొరుగు రాష్ట్రాల్లోనే ఎక్కువ ఆసక్తి

➤ మిగతా 2వ పేజిలో..

## మా హక్కులను మాత్రమే కాపాడుకున్నాం

- చుక్కనీరు కూడా ఎక్కువగా తీసుకున్నది లేదు
- మేం తీసుకున్న చర్య చట్టబద్ధమైనదే
- నీటి పంచాయితీలకు చంద్రబాబు అసమర్థతే కారణం
- సాగర్ ఉద్రిక్తతలపై జలవనరుల మంత్రి అంబటి రాంబాబు



**అమరావతి, డిసెంబర్1 అక్షరం న్యూస్)** నాగార్జునసాగర్ వద్ద గురువారం మేం చేసిన చర్య న్యాయమైనదని, ధర్మమైనది, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకునేదని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు సమర్థించుకున్నారు. ఇందులో తామేమీ తప్పు చేయలేదన్నారు. నాగార్జున సాగర్ వివాదంపై మంత్రి అంబటి రాంబాబు స్పందించారు. తాము తెలంగాణ భూభాగంలోకి వెళ్లలేదని చెప్పారు. అమరావతిలో

➤ మిగతా 2వ పేజిలో..

## హ్యాట్రిక్ కొడతాం..

- ఎగ్జిట్‌పోల్స్‌పై ఆందోళన వద్దు
- బీఆర్‌ఎస్ పార్టీ మళ్లీ విజయం సాధించబోతుంది
- 3న సంబురాలు చేసుకుందాం
- ఎమ్మెల్యేలు, మంత్రులకు కేసీఆర్ భరోసా
- అధికారంలోకి రావడంపై సీఎం కేసీఆర్ ధీమా



**హైదరాబాద్, డిసెంబర్1 అక్షరం న్యూస్)** తెలంగాణలో మళ్లీ అధికారంలోకి రావడంపై సీఎం కేసీఆర్ ధీమాగా ఉన్నట్లు తెలుస్తోంది. హ్యాట్రిక్ కొడతామని ప్రస్తుత ఎమ్మెల్యేలు, మంత్రులకు ఆయన భరోసా ఇచ్చినట్లు సమాచారం. ఈ మేరకు నేడు తనను కలిసిన నేతలతో పోలింగ్ సరళి, గెలుపు అవకాశాలపై చర్చించిన గులాబీ దళపతి.. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను కొట్టిపారేసినట్లు

➤ మిగతా 2వ పేజిలో..

## 4న తెలంగాణ కేబినేట్ భేటీ

- ప్రకటన విడుదల చేసిన సిఎంవో
- ఫలితాల విడుదల తరవాత కేబినేట్‌పై అనుమానాలు
- కేబర్‌లో విశ్వాసం నింపడానికే అన్న ప్రచారం

**హైదరాబాద్, డిసెంబర్1అక్షరం న్యూస్)** ఈ నెల 4వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సీఎం కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ సమావేశం జరగనున్నది. ఈ మేరకు తెలంగాణ సీఎంవో ప్రకటన జారీ చేసింది. తెలంగాణ మూడో శాసనసభకు నవంబర్ 30న ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఓట్ల లెక్కింపు డిసెంబర్ 3వ తేదీన జరగనుంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. డిసెంబర్ 3న భవితవ్యం తేలనుంది. అయితే ఫలితాలు రాకముందే బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. డిసెంబర్ 4న డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో కేబినెట్ సమావేశం నిర్వహించాలని కేసీఆర్ తలపెట్టారు. ఈ మేరకు తెలంగాణ సీఎంవో కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. అయితే ఫలితాలు వెల్లడి కాకముందే కేసీఆర్ కేబినెట్ భేటీ ఏర్పాటు చేయాలన్న నిర్ణయంపై అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. గెలుస్తామని విశ్వాసమా.. లేదా ఓడిపోతామని అపనమ్మకంతో ఆయన ఈ మీటింగ్ పెడుతున్నారా అంటూ రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అసలు కేబినెట్‌లో ఉన్న మంత్రులు ఈ ఎన్నికల్లో గెలుస్తారా అని ఒకవైపు బీఆర్‌ఎస్ శ్రేణులు టెన్షన్ పడుతుంటే కేసీఆర్ కేబినెట్ మీటింగ్ ఎలా పెడతారని పలువురు నోరెళ్లబెడుతున్నారు. అటు

➤ మిగతా 2వ పేజిలో..

## సమసిన జలజగడం

- నాగార్జున సాగర్ జలాల విడుదల వివాదానికి తెర
- నవంబర్ 28కి ముందు ఉన్న పరిస్థితి కొనసాగింపు
- కృష్ణ వాటర్ మేనేజ్మెంట్ కు డ్యామ్ నిర్వహణ బాధ్యతలు
- సీఆర్పీఎఫ్ దళాల పరధిలో డ్యామ్ పర్యవేక్షణ

**హైదరాబాద్, డిసెంబర్1 అక్షరం న్యూస్)** నాగార్జున సాగర్ జలాల విడుదల వివాదం ముగిసింది. నవంబర్ 28కి ముందు ఉన్న పరిస్థితిని కొనసాగిస్తూ.. ఈ డ్యామ్ నిర్వహణను కృష్ణ వాటర్ మేనేజ్మెంట్ కు అప్పగించడంతోపాటు సీఆర్పీఎఫ్ దళాల పర్యవేక్షణకు అప్పగించాలన్న కేంద్ర హోమ్ శాఖ కార్యదర్శి ప్రతిపాదనలకు తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు అంగీకరించాయి. నాగార్జున సాగర్ డ్యామ్ నుండి నవంబర్ 29న ఆంధ్రప్రదేశ్ ఏకపక్షంగా సాయుధ దళాలను మోహరించి.. కుడి కాలువ ద్వారా నీటిని విడుదల చేసిన సందర్భంగా వివాదం తలెత్తింది. ఈ క్రమంలో.. నేడు కేంద్ర హోంశాఖ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లా.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, డీజీపీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కేంద్ర జల వనరుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి, కేంద్ర జల సంఘం, కృష్ణా రివర్ వాటర్ మేనేజ్మెంట్ బోర్డు అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, నవంబర్ 29న రాత్రి ఆంధ్రప్రదేశ్ కు చెందిన దాదాపు 500 మంది సాయుధ పోలీసులు

➤ మిగతా 2వ పేజిలో..

# గెలుపుపై ఎవరి ధీమా వారిదే

**మొదటిపేజీ తరువాయి..** నెలకొంది. పెద్ద ఎత్తున బెట్టింగ్‌లు కూడా కాస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇక గెలుపుపై ఎవరి అంచనాలు వాళ్లకు ఉన్నాయి. పోలింగ్ ముగిసిన అనంతరం వెలువడిన ఎగ్జిట్ పోల్స్ ఫలితాలతో నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. అంచనాలు తారుమారు కావడంతో ఒక విధమైన ఆందోళన మొదలైంది. పైకి గాంభీర్యంగా మేమే అధికారంలోకి వస్తామని చెప్పుకుంటున్నా.. లోలోపల మాత్రం తెలియని టెన్షన్ ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇక దాదాపుగా ఎగ్జిట్ పోల్స్ ఫలితాలన్నీ కాంగ్రెస్ వైపే మొగ్గు చూపాయి. ఈసారి హస్తం హవా బాగా ప్రభావం చూపినట్లుగా కనిపిస్తోంది. అర్బన్ ఏరియాలో ఎలాగున్నా... రూరల్ ఏరియాలో మాత్రం చాలా బిగ్ ఛేంజ్ కనిపించినట్లుగా ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను బట్టి అర్థమవుతోంది. ముఖ్యంగా దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ గాలి బాగా వీచినట్లుగా తేటతెల్లమవుతోంది. ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేయొచ్చని అంచనాలు వేస్తున్నారు. అంతేకాకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కూడా చెయ్యి పార్టీకి ఊహించని విజయం దక్కొచ్చని సర్వేలు చెప్పుకొస్తున్నాయి. అలాగే మిగిలిన జిల్లాల్లో కూడా ఈసారి ఓ మోస్తరు నుంచి అధిక శాతం సీట్ల గెలుపొందుతామని కాంగ్రెస్ ధీమా వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా సింగరేణి ప్రాంత ఓటర్లతో పాటు నిరుద్యోగులు, కొత్త ఓటర్లు తమ వైపే ఉన్నారని అంచనాకు వస్తోంది. ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి ప్రాంతంలోని నియోజకవర్గాల్లో ఎక్కువ స్థానాలు తమ ఖాతాలోనే పడతాయని కాంగ్రెస్ ధీమాగా ఉంది. అంతేకాకుండా హైదరాబాద్ శివార్లలో కూడా కాంగ్రెస్‌కే భారీగా పోలింగ్ నమోదైందని అంచనా వేస్తోంది. తెలంగాణ ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన పోలింగ్ పక్రియ ముగిసింది. ఓటర్ల తీర్పు ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. గెలుపు కోసం ప్రధాన పార్టీలన్నీ అహర్నిశలు శ్రమించాయి. ఈసారి 70కు పైగా ఓటింగ్ శాతం నమోదైంది. అర్బన్ ఏరియాలో ఓటర్లు బద్దకించినా.. రూరల్‌లో మాత్రం పోలింగ్ కేంద్రాలు జాతరను తలపించాయి. గ్రామీణ వాసులు చైతన్యం పొంది ఓటు వేశారు. ఇక చిన్నపాటి ఘర్షణలు తప్పా ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. పోలీసులు, అధికారులంతా ఊపిరిపీల్చుకున్నారు.

# 4న తెలంగాణ కేబినేట్ భేటీ

**మొదటిపేజీ తరువాయి..**పోలింగ్ ముగిసిన వెంటనే వచ్చిన ఎగ్జిట్ పోల్స్ ఫలితాల్లో ఎక్కువ శాతం బీఆర్ఎస్‌కు ప్రతికూలంగా ఉండటంతో ఆ పార్టీ శ్రేణులు కలవరపడుతున్నాయి. అయినా బీఆర్ఎస్ నేతలు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలకు భిన్నంగా అసలు ఫలితాలు ఉంటాయని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. హంగ్ వస్తే మిత్రపక్షాలతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ధీమా బీఆర్ఎస్ నేతల్లో కనిపిస్తోంది. మరోవైపు ప్రగతి భవన్‌లో బీఆర్ఎస్ సీనియర్ నేతలతో సీఎం కేసీఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మనమే మరోసారి రాష్ట్రానికి సుపరిపాలన అందించబోతున్నామని కేసీఆర్ అన్నారు. ఎందుకు పరేషాన్ అవుతున్నారని.. రెండు రోజులు నిమ్మలంగా ఉండాలని కేసీఆర్ తమ పార్టీ సీనియర్ నేతలకు సూచించారు. 3వ తేదీన అందరం కలిసి సంబరాలు చేసుకుందామని కేసీఆర్ స్పష్టం చేశారు. ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా తాము హ్యాట్రిక్ కొట్టబోతున్నామని పార్టీ శ్రేణులకు సమాచారం ఇస్తున్నారు. ఎగ్జిట్ పోల్స్ బుల్‌షిట్ అని.. గతంలోనూ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తప్పు అయ్యాయని.. తమకు ఎగ్జిట్ పోల్స్‌తో పనిలేదని.. ఎగ్జాట్ పోల్స్ తమకు అనుకూలంగా వస్తాయని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# సమసిన జలజగడం

**మొదటిపేజీ తరువాయి..**నాగార్జున సాగర్ డ్యామ్ పైకి వచ్చి సీసీ కెమెరాలను ధ్వంసం చేయడంతో పాటు.. 5, 7 గేట్ల వద్ద ఉన్న హెడ్ రెగ్యులేటర్లను తెరిచి దాదాపు ఐదు వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారని పేర్కొన్నారు. తెలంగాణా శాసన సభ ఎన్నికల నిర్వహణలో ఉండగా ఏపీ ప్రభుత్వం చేసిన చర్య తమ రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యను సృష్టించిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విధమైన అతిక్రమణలు పాల్పడడం ఇది రెండవసారి అని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చేసిన ఈ చర్య వల్ల హైదరాబాద్ నగరంతో పాటు పరిసర ప్రాంతాల.. రెండు కోట్ల ప్రజల తాగునీటి అవసరాలకు తీవ్ర ఆటంకం కలుగుతుందని శాంతి కుమారి ఆందోళన వ్యక్తం చేశారు. 2014 నుండి కొనసాగుతున్న మాదిరిగానే స్టేటస్-కో ని కొనసాగించాలని కేంద్ర హోమ్ శాఖ కార్యదర్శికి విజ్ఞప్తి చేశారు. కాగా.. నాగార్జున సాగర్ డ్యాం పై గతంలో ఉన్న మాదిరిగానే స్టేటస్-కో కొనసాగించాలని, ఈ డ్యామ్ ను తాత్కాలికంగా కేంద్ర రిజర్వ్ పోలీస్ దళాల పర్యవేక్షణలో ఉంటుందని కేంద్ర హోమ్ శాఖ కార్యదర్శి పేర్కొన్నారు. ఈ అంశంపై కేంద్ర జల వనరుల శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించబోతున్నట్లు భల్లా పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్ లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు డీజీపీ అంజనీ కుమార్, నీటి పారుదల శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, జీఏడీ కార్యదర్శి శేషాద్రి, హోమ్ శాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్, అడిషనల్ డీజీ ఎస్.కె.జైన్, ఐజి షా నవాజ్ కాశీం, నీటిపారుదల శాఖ సలహాదారు మురళీధర్, ఓ.ఎస్.డి శ్రీధర్ దేశ్ పాండే లు పాల్గొన్నారు.

# ఎపి పోలీసులపై సాగర్‌లో కేసు

**అర్ధరాత్రి సిసి కెమెరాల విధ్వంసం..**

**అక్రమంగా తెలంగాణ భూభాగంలోకి రాక**

**నల్గొండ, డిసెంబర్1** (అక్షరం న్యూస్)

నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ వద్ద హైటెన్షన్ కొనసాగుతోంది. ముళ్లకంచెల నడుమ సాగర్ డ్యాంపై పోలీసులు పహారా కాస్తున్నారు. కాగా ఏపీ పోలీసులపై నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఏపీ పోలీసులు అనుమతి లేకుండా నాగార్జునసాగర్ డ్యామ్‌పైకి వచ్చి కుడి కాల్వకు నీటిని విడుదల చేశారని తెలంగాణ ఎస్పీఎఫ్ పోలీసులు, తెలంగాణ నీటి పారుదల శాఖ అధికారులు నాగార్జునసాగర్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. అర్ధరాత్రి సీసీ కెమెరాలు ధ్వంసం చేశారని ఫిర్యాదులో అధికారులు తెలిపారు. దీంతో ఏపీ పోలీసులపై కేసు నమోదు చేశారు.నాగార్జున సాగర్ విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏపీ పోలీసులపై ఈ కేసు నమోదు చేశారు. ఎ-1గా ఏపీ పోలీస్ ఫోర్స్‌ను పేర్కొంటూ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తెలంగాణ భూభాగంలోకి దౌర్జన్యంగా చొచ్చుకువచ్చారని తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ ఫోర్స్ ఫిర్యాదు చేసింది. 500 మంది సాయుధ బలగాలతో.. సాగర్ డ్యామ్‌పైకి ఏపీ పోలీసులు వచ్చారని ఫిర్యాదులో తెలిపారు. ప్రధాన డ్యామ్‌లోని 13 నుంచి 26 గేట్ల వరకూ ఆస్తుల ధ్వంసానికి పాల్పడ్డారని చెప్పారు. కుడికాలువ 5వ గేటు నుంచి కృష్ణా బోర్డు నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నీళ్లు వదిలారని ఫిర్యాదులో వెల్లడించారు. ఏపీకి నీటిని అక్రమంగా వదిలారని విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 447, 427 సెక్షన్ల కింద తెలంగాణ ఎస్పీఎఫ్ పోలీసులు, తెలంగాణ నీటి పారుదల శాఖ అధికారులు కేసు నమోదు చేశారు

# అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌కు పక్కాగా ఏర్పాట్లు

**మొదటిపేజీ తరువాయి..** తగ్గిందని చెప్పారు. 2018లో 73.37 శాతం పోలింగ్ నమోదైందని వెల్లడించారు. రాష్ట్రంలో డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరుగుతుందని, అందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఓట్ల లెక్కింపు కోసం మొత్తం 49 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఇది మంచి ఫలితాలను ఇచ్చిందని అన్నారు. ఈ ఎన్నికల్లో లక్షా 80 వేల మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు. ఓట్ ఫ్రమ్ హోమ్ మంచి ఫలితాలను ఇచ్చిందని, 80 ఏండ్లు పైబడిన వారికి ఓట్ ఫ్రమ్ హోమ్ అవకాశం కల్పించామని అన్నారు. ఎన్నికల కోసం 2 లక్షల కంటే ఎక్కువ మంది సిబ్బంది కష్టపడ్డారని చెప్పారు. రాష్ట్రంలో రీపోలింగ్‌కు అవకాశం లేదని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో అత్యధికంగా 90.03 శాతం, హైదరాబాద్‌లో అత్యల్పంగా 46.56 శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. ఇక నియోజక వర్గాల వారీగా చూస్తే మునుగోడులో అత్యధికంగా 91.5 శాతం, యాకుత్‌పురాలో 39.6 శాతం పోలింగ్ నమోదైందని వికాస్ రాజ్ వెల్లడించారు. చాలా చోట్ల రాత్రి 9.30 వరకు పోలింగ్ జరిగిందని తెలిపారు. ఈసారి ఓటర్లలో 18, 19 ఏండ్ల వయసున్న వారు 3.06 శాతం ఉన్నారన్నారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ తెలిపారు. రాష్ట్రంలోని 79 నియోజకవర్గాల్లో 75 శాతానికి పైగా పోలింగ్ జరిగింది. ఓట్ ఫ్రం హోం మంచి ఫలితాన్ని ఇచ్చింది. తెలంగాణలో ఎక్కడా రీపోలింగ్ కు అవకాశమే లేదు.' అని సీఈవో వికాస్ రాజ్ స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో 1.80 లక్షల మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని, 80 ఏళ్లు పైబడిన వారికి ఓట్ ఫ్రం హోం అవకాశం ఇచ్చామని వివరించారు. ఎన్నికల కోసం 2 లక్షల కంటే ఎక్కువ మంది సిబ్బంది కష్టపడ్డారని చెప్పారు. రాష్ట్రంలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారని తెలిపారు. 18 - 19 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న ఓటర్లు 3.06 శాతం ఉన్నట్లు పేర్కొన్నారు. థర్డ్ జెండర్స్ కూడా ఎక్కువ సంఖ్యలో ఓటు వేశారని చెప్పారు. 27,094 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, 7,591 కేంద్రాల వెలుపల సీసీ టీవీ సదుపాయం కల్పించినట్లు వివరించారు.

# హ్యాట్రిక్ కొడతాం..

**మొదటిపేజీ తరువాయి..** తెలుస్తోంది. రాష్ట్రంలో ఎగ్జిట్ పోల్స్ ఫలితాలతో పరేషాన్ కావొద్దని.. బీఆర్ఎస్ పార్టీ మళ్లీ విజయం సాధించబోతుందని పార్టీ నేతలతో ఆ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. ప్రగతిభవన్?లో పలువురు నేతలు కేసీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఎగ్జిట్ పోల్స్ ఫలితాలపై సీఎం వారితో మాట్లాడారు. ఫలితాలపై జరుగుతున్న ప్రచారంతో ఆందోళన చెందవద్దని.. రాష్ట్రాన్ని పాలించబోయేది బీఆర్ఎస్ పార్టీయేనని చెప్పినట్లు సమాచారం. ఓపిక పడితే 3వ తేదీన సంబురాలు చేసుకుందామని పార్టీ నేతలతో వ్యాఖ్యానించినట్లు తెలిసింది.ఇదిలా ఉండగా.. ఎగ్జిట్ పోల్స్ అంచనాలపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్ ఇప్పటికే అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. 2018లోనూ ఎగ్జిట్ పోల్స్‌లో ఒక్క సంస్థ మాత్రమే టీఆర్ఎస్ (ప్రస్తుత బీఆర్ఎస్) గెలుస్తుందని సరిగా చెప్పిందని.. టీఆర్ఎస్(బీఆర్ఎస్) ఓడిపోతుందని చాలా సంస్థలు చెప్పాయని గుర్తు చేశారు. అప్పుడు ఎగ్జిట్ పోల్స్ అంచనాలు అన్నీ తప్పాయన్న ఆయన.. అప్పుడు ఫలితాలు ఎలా వచ్చాయో.. ఈసారి కూడా అలాంటి ఫలితాలే వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్ తమకు వ్యతిరేకంగా ఉండటం ఇదే తొలిసారి కాదని మంత్రి స్పష్టం చేశారు. ఈసారి 80కి పైగా స్థానాలు వస్తాయని అనుకున్నామని.. కానీ 70 వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్‌కు అంత శాస్త్రీయ ఉందని అనుకోవట్లేదని చెప్పారు. పోలింగ్ జరుగుతుండగానే ఎగ్జిట్ పోల్స్ సర్వే జరుగుతుందని వెల్లడించారు. ఎగ్జిట్ పోల్స్ చూసి కార్యకర్తలు ఆందోళన చెందవద్దని మంత్రి కేటీఆర్ సూచించారు. అదేవిధంగా కేటీఆర్ విజయంపై ధీమాను పునరుద్ఘాటిస్తూ ఇవాళ మరో ట్వీట్ చేశారు. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు ఎక్కువ చేసి చూపించినా.. వాస్తవ ఫలితాలు తమకే శుభవార్త చెబుతాయని కేటీఆర్ పేర్కొన్నారు. చాలా కాలం తర్వాత ప్రశాంతంగా నిద్రపోయినట్లు కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఎగ్జిట్ పోల్స్‌పై కేటీఆర్ సీరియస్ - 100 శాతం అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాగా.. తెలంగాణ శాసనసభకు ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసిన సంగతి తెలిసిందే. ఇక మిగిలింది ఓట్ల లెక్కింపు మాత్రమే. ఓట్ల లెక్కింపునకు సమయం ఉండడంతో.. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి రాబోతుంది.. ప్రజలు ఎవరికి పట్టం కట్టబోతున్నారు.. సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టబోతున్నారా.. వంటి ప్రశ్నలకు సమాధానాలు రాబట్టేందుకు ప్రజలు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. ప్రజల్లో ఎవరి అంచనాలు వారికి ఉన్నాయి. ఇక ఎగ్జిట్ పోల్స్‌పై కూడా జనాలు దృష్టి సారించారు. పలు సర్వే సంస్థలు వివిధ రకాలుగా ఎగ్జిట్ పోల్స్‌ను వెల్లడించాయి. అధికార బీఆర్ఎస్ పార్టీనే హ్యాట్రిక్ కొట్టబోతుందని కొన్ని సర్వే సంస్థలు వెల్లడిస్తే, కాంగ్రెస్‌దే అధికారమని మరికొన్ని సంస్థలు వెల్లడించాయి. నిన్నటి నుంచి ఎగ్జిట్ పోల్స్ విషయంలో ప్రజలు ఊగిసలాటలో ఉన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా మరో సర్వే సంస్థ బీఆర్ఎస్‌దే మళ్లీ అధికారమని తేల్చేసింది. రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి భారత్ రాష్ట్ర సమితి అధికారం స్వీకరించబోతుందని హెచ్‌కేఎస్ ప్రయివేటు లిమిటెడ్ సంస్థ వెల్లడించింది. అధికార పార్టీ బీఆర్ఎస్ 53 నుంచి 58, కాంగ్రెస్ 48-52, బీజేపీ 4-8, ఎంఐఎం 5-7, ఇతరులు 2 స్థానాల్లో గెలిచే అవకాశం ఉందని హెచ్‌కేఎస్ ప్రయివేటు లిమిటెడ్ సంస్థ వెల్లడించింది. 2014, 2018 ఎన్నికల్లో విజయం సాధించిన మాదిరిగానే ఈ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ రాష్ట్రంలో పాగా వేస్తుందని ఆ సర్వేలో స్పష్టం చేశారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించబోతున్నట్లు ఆ సర్వే చెప్పకనే చెప్పింది. ప్రతి నియోజకవర్గంలో విభిన్న వర్గాల నుంచి స్పష్టమైన అభిప్రాయాన్ని తీసుకోవడం జరిగింది. ఈ అభిప్రాయాలపై సమగ్రంగా చర్చించి, అది పోలింగ్ బూత్‌లో అదే విధంగా కన్వర్ట్ అయిందనే అంశాలను కూడా పరిగణనలోకి తీసుకున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆయా పార్టీలకు చెందిన ప్రభావవంతమైన నాయకులతో చర్చించి, అభిప్రాయాలు తీసుకోవడం జరిగింది. ఆ అభిప్రాయాలను ఓటర్ల అభిప్రాయాలతో సరిపోల్చడం కూడా జరిగింది. ఇక ప్రీ పోల్ నుంచి ఎగ్జిట్ పోల్ వరకు ప్రతి విషయాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ సర్వేను రూపొందించారు. అసెంబ్లీ నియోజకవర్గాల్లో పూర్తిస్థాయి దృష్టి సారించి దాదాపు 8 నెలల పాటు విస్తృతంగా ప్రజాభిప్రాయ సేకరణ తీసుకోవడం జరిగింది. అంటే ఈ ఏడాది ఏప్రిల్ నుంచి నిన్న పోలింగ్ ముగిసే సమయం వరకు పూర్తి స్థాయిలో గ్రౌండ్‌లో తిరిగి చేసిన సర్వే. అంతేకాకుండా ప్రతి నియోజకవర్గంలో ఈ సర్వే సంస్థ ఒక వాలంటీర్‌ను కలిగి ఉండటం. వారు ఎప్పటికప్పుడు హెచ్‌కేఎస్ ప్రయివేటు లిమిటెడ్ సంస్థ నిర్వాహకులతో చర్చలు జరపడం, ఓటర్ల అభిప్రాయాలతో ఇతర అంశాలను ప్రధానంగా తీసుకొని ఈ సర్వేను వెల్లడించినట్లు సర్వే నిర్వాహకులు పేర్కొన్నారు. గతంలో జీహెచ్ఎంసీ, ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు హుజురాబాద్, మునుగోడు, దుబ్బాక ఉప ఎన్నికల సందర్భంగా ఈ సంస్థ వెల్లడించిన ఎగ్జిట్ పోల్స్ నిజమయ్యాయి.

# మా హక్కులను మాత్రమే కాపాడుకున్నాం

**మొదటిపేజీ తరువాయి..** నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడాడుతూ..రాష్ట్ర విభజన సమయంలో సాగర్ గేట్లను సమంగా పంచారు. ఏపీ గేట్లను కూడా తెలంగాణ అధికారులే ఆపరేట్ చేస్తున్నారు. కుడి కాల్వ నిర్వహణ తెలంగాణ చేతుల్లోకి ఎందుకు వెళ్లిందో ఆలోచించాలి. ఏపీ భూభాగంలోనూ తెలంగాణ పోలీసుల చెక్‌పోస్టులు ఉన్నాయి. మేం తెలంగాణ వారి గేట్లు ఆపరేట్ చేయలేదు. తాగునీటి కోసం కూడా తెలంగాణ అనుమతి తీసుకోవాలా? 2వేల క్యూసెక్కులు తాగునీటి కోసం విడుదల చేశాం.తెలంగాణలో మా పార్టీ లేదు. అక్కడ ఏ పార్టీనీ గెలిపించాల్సిన అవసరం మాకు లేదు. మా నీటిని విడుదల చేసుకునే స్వేచ్ఛ మాకు కావాలి. శ్రీశైలం ఎడమ విద్యుత్ కేంద్రాన్ని తెలంగాణ వాడుకుంటోంది. పరిమితికి మించి విద్యుత్ ఉత్పత్తి చేస్తోంది. ఏపీ హక్కులను సాధించుకునే ప్రయత్నం చేస్తున్నాం. ఇప్పటికీ తెలంగాణ దయాదాక్షిణ్యాలపైనే మేం ఉన్నాం. తెలంగాణ వాటా మేం అడగం.. మా వాటా వదులుకోం. ఇకపై ఏపీ వాటా వినియోగంపై మేమే నిర్ణయం తీసుకుంటాం అని అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు. ఈ విషయంలో ప్రభుత్వ చర్య సరైనదేనని, తమ ప్రభుత్వం ఏ తప్పూ చేయలేదని స్పష్టం చేశారు. ఏపీ పోలీసులు చేసింది దండయాత్ర అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తమకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దేందుకు యత్నిస్తే అది దండయాత్ర ఎలా అవుతుందని ప్రశ్నించారు. తమకు రావాల్సిన నీటిని రైతుల పంటల కోసం విడుదల చేస్తే తప్పేంటని నిలదీశారు. 'తెలంగాణలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఆ ప్రభుత్వంతో సత్సంబం ధాలు ఉంటాయి. తెలంగాణలో మా పార్టీ లేదు. మేము పోటీ చేయడం లేదు. అలాంటప్పుడు ఎవరినీ ఓడించాల్సిన అవసరం మాకు లేదు. మా వాటాకు మించి మేము ఒక్క నీటి బొట్టునూ వాడుకోం.' అని అంబటి స్పష్టం చేశారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టులో 13వ నెంబర్ గేట్ వరకూ భౌగోళికంగా ఏపీకే చెందుతాయని, వాటినే తాము స్వాధీనం చేసుకున్నట్లు మంత్రి అంబటి ప్రకటించారు. సమయానుగుణంగా వ్యూహాత్మక నిర్ణయం తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని, ఏపీ ప్రభుత్వ హక్కుల్ని కాపాడుకునేందుకే తమ నీటిని తాము వదులుకున్నట్లు చెప్పారు. 2015 ఫిబ్రవరి 12న 7 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేసేందుకు యత్నిస్తే తెలంగాణ ప్రభుత్వం అడ్డుకుందని, ఆ రోజు చంద్రబాబు అసమర్థత వల్లే సాగర్ భూ భాగాన్ని వదులుకున్నారని ఆరోపించారు. విభజన చట్టంలో కృష్ణా నదిని కూడా విభజించారని, నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నాయని, విడిపోయిన తర్వాత కూడా ఉమ్మడిగానే ఉన్నందున కెఆర్ఎంబిని ఏర్పాటు చేశారన్నారు. కెఆర్ఎంబి తాము నిర్వహిస్తామని కేంద్రం చెప్పినా తెలంగాణ అంగీకరించలేదని అంబటి వివరించారు. సాగర్ జలాల విషయంలో ఏపీ హక్కులకు భంగం కలిగేలా తెలంగాణ ప్రభుత్వం ప్రాజెక్టు మొత్తాన్ని స్వాధీనం చేసుకుని నిర్వహించడం వల్ల ఏపీ ప్రయోజనాలకు విఘాతం కలుగుతోందని అంబటి ఆగ్రహం వ్యక్తం చేశారు. విభజన చట్టం ప్రకారం ప్రాజెక్టు 26 గేట్లలో 13 గేట్ల బాధ్యత ఏపీకి ఉందని వివరించారు. అప్పటి చంద్రబాబు ప్రభుత్వ అసమర్థత వల్లే రైట్ కెనాల్ నిర్వహణ తెలంగాణ చేతుల్లోకి వెళ్లిందని విమర్శించారు. తెలంగాణ చెక్ పోస్టులు ఆంధ్రాలో ఎందుకున్నాయని ప్రశ్నించారు. చట్టంలో సమాన హక్కులు వచ్చిన ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వ పెత్తనం ఏంటని నిలదీశారు. సాగర్ విషయంలో ఏపీ పోలీసుల తీరును మంత్రి సమర్థించారు. వారు తమ భూభాగంలో ఉన్నారే తప్ప, తెలంగాణలోకి వెళ్లి స్వాధీనం చేసుకోలేదని స్పష్టం చేశారు. ఆంధ్రా భూభాగంలో ఆంధ్రా పోలీసులు వెళ్లడం తప్పెలా అవుతుందని, ఏపీ పోలీసులపై తెలంగాణ పోలీసులు నమోదు చేసిన కేసులు చెల్లవన్నారు. 'మేము వారితో ఘర్షణ పడలేదు. మా హక్కు సాధించుకున్నాం. ఈ విషయాన్ని తెలుగు ప్రజలందరూ గమనించాలి.' అని అంబటి పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో ఏపీకి 66 శాతం ఏపీకి, తెలంగాణకు 34 శాతం దక్కుతాయని, ఆంధ్రా వాటాకు మించి ఒక్క బొట్టునూ వాడుకోమని తేల్చిచెప్పారు. తెలంగాణ ప్రభుత్వం శ్రీశైలంలో ఎడమగట్టున ఉన్న విద్యుత్ కేంద్రాలను పూర్తి స్వేచ్ఛగా వాడుకుంటోందని అంబటి అన్నారు. తమ భూభాగంలో తమ కాల్వల గేట్లను తెరిపించుకోడానికి ఎవరి అనుమతి అవసరం లేదని స్పష్టం చేశారు. కృష్ణా బోర్డు సభ్యులకు కూడా తమ వాదనలు వినిపిస్తామని, ఇంతటి వివాదం జరగడానికి చంద్రబాబే కారణమని మండిపడ్డారు.

# ప్రభుత్వ నిర్ణయాలపై కట్టడి

**ఇసికి ఫిర్యాదు చేయనున్న కాంగ్రెస్**

**హైదరాబాద్, డిసెంబర్1**(అక్షరం న్యూస్)

శనివారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్‌ను తెలంగాణ కాంగ్రెస్ నేతలు కలవనున్నారు. కేసీఆర్ ఓటమి భయంతో రైతుబంధు నిధులను ఇతర మార్గాలకు మళ్లిస్తున్నారని, కమీషన్ల కోసం రైతు బంధు నిధులు కాంట్రాక్టర్లకు ఇస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న అసైన్డ్‌మెంట్ భూములను ఇతరుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేసే పక్రియ జరుగుతుందని రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఓటమి భయంతో రైతు బంధు నిధులను ఇతర మార్గాలకు మళ్లిస్తున్నారు. కమీషన్ల కోసం రైతు బంధు నిధులు కాంట్రాక్టర్లకు ఇస్తున్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న అసైన్డ్‌మెంట్ భూములను ఇతరుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేసే పక్రియ జరుగుతుంది. ప్రభుత్వ అన్ని లావాదేవీలపై నిఘా పెట్టాలని ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తాం. ప్రభుత్వ లావాదేవీలపై విజిలెన్స్ నిఘా పెట్టాలని, ఇటు హైదరాబాద్‌లో అటు ఢిల్లీలో ఎన్నికల సంఘం, ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం.' అని రేవంత్ రెడ్డి అన్నారు.

## రాష్ట్రంలో బీఆర్ ఎస్ గెలుపు ఖాయం : కౌన్సిలర్ శివారెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 01/ అక్షరం న్యూస్ : రాష్ట్రంలో బీఆర్ ఎస్ పార్టీ భారీ విజయం సాధించడం ఖాయమని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ శివారెడ్డి అన్నారు. ముచ్చటగా మూడవ సారి బీఆర్ ఎస్ అధికారంలోకి రావాలని, రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ప్రకాష్ గౌడ్ నాల్గవ సారి గెలుపొందాలని తుల్జా భవాని అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ప్రకటించబోయే ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్, బీజేపీలు చిత్తు చిత్తుగా ఓడిపోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ గోపాల, ప్రవీణ్, రఘు, విశ్వనాథ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు..

- **హస్తం గుర్తుపై ఓటు వేసిన ఓటర్లకు ధన్యవాదాలు..**
- **టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్**



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 1 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా ప్రజలకు ప్రజాప్రతినిధులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, 60 శాతం బీసీలకు, విద్యార్థి, నిరుద్యోగులకు, పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని టీపీసీసీ అధికార ప్రతినిధి,తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ స్ట్రాటజీ నెంబర్ డాక్టర్ లోకేష్ యాదవ్ అన్నారు.ఖమ్మం జిల్లా లో శాసనసభ ఎన్నికల కోసం గత నెల రోజులుగా ప్రచార పర్వంలో ఏ ఊరు వచ్చిన అపూర్వ స్వాగతం పలికి హారతులు ఇచ్చిన నా అక్క చెల్లెళ్లకు డపుకు వాయిద్యాలతో కోలాటం నృత్యాలతో పుల వర్షం కురిపించిన ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ప్రజాప్రతినిధులకు సానుభూతిపరులకు ప్రత్యేక కృతజ్ఞతలు, ప్రచార పర్వంలో మా అభ్యర్థులకు అండగా ఉండి చేయూతని అందించి, మా అభ్యర్థుల హస్తం గుర్తుపై ఓటు వేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని లోకేష్ యాదవ్ తెలిపారు.

## సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు...

- **హస్తం గుర్తు పై ఓటు వేసిన ఓటర్లకు ధన్యవాదాలు..**
- **సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిడాక్టర్ మట్టా రాగమయి దయానంద్**



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 1 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు ప్రజాప్రతినిధులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శాసనసభ ఎన్నికల

కోసం గత నెల రోజులుగా ప్రచార పర్వంలో ఏ ఊరు వచ్చిన అపూర్వ స్వాగతం పలికి హారతులు ఇచ్చిన నా అక్క చెల్లెళ్లకు కోలాటం నృత్యాలతో పుల వర్షం కురిపించిన ప్రతి కాంగ్రెస్ , టిడిపి, సిపిఐ.కార్యకర్తకు ప్రజాప్రతినిధులకు సానుభూతిపరులకు ప్రత్యేక కృతజ్ఞతలు, ప్రచార పర్వంలో నాకు అండగా ఉండి

చేయూతని అందించి నా హస్తం గుర్తుపై ఓటు వేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటాను, నియోజకవర్గంలో ఇదే ఆప్యాయతతో మీ కుటుంబ సభ్యుడిగా మీలో ఉంటాను మీ ప్రేమానురాగాలు ఎప్పటికీ మర్చిపోలేను ఆమె అన్నారు.

## మాలధార ధరించిన అయ్యప్ప స్వాములు



మహబూబాబాద్ జిల్లా/ గంగారం /డిసెంబర్ 1 (అక్షరం న్యూస్) గంగారం మండలం కేంద్రంలో అయ్యప్ప స్వాములు ఈరోజు మాలదరణ ధరించి 41 రోజులు అయ్యప్ప స్వామి దీక్షను పొందారు పెద్ద గంగారం మండల కేంద్రములో అయ్యప్ప స్వాములు అయ్యప్ప దీక్షను తీసుకున్నారు ఎంతో భక్తి శ్రద్ధలతో కటోర దీక్షతో 41 రోజులు అయ్యప్ప స్వాములు స్వామివారికి పూజించి ఇరుముడి కట్టిన తర్వాత శబరిమల యాత్రకు బయలుదేరుతారు రామచంద్ర గురుస్వామి స్వాములకు మాల యొక్క నియమాలను తెలుపుతూ ఆ అయ్యప్ప స్వామి ఆశీస్సులకు పాత్రులు కావాలని బోధించారు ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప అనే మంత్రాన్ని స్మరించాలని తెలిపారు ఈకార్యక్రమంలో శ్యాం దుర్గం కృష్ణ కిరణ్ కుమార్ (కాంతి కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## తల్లి మందలించిదని కొడుకు ఆత్మహత్య



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/డిసెంబర్01 (అక్షరం న్యూస్)

గంభీరావుపేట మండలంలోని దుమ్మన్నపేట గ్రామంలో విషాదం చోటుచేసుకుంది గ్రామానికి చెందిన అవునూరి శ్రీనివాస్ (27) అనే వ్యక్తి మృతి.పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం మృతుడు తరచు ఫోన్ చూడటం గమనించి తన తల్లి సత్తవ్వ తరచు మందలించగ.కోపం తో మొబైల్ ఫోన్ పగలగొట్టి మనస్థాపం తో పొలం వద్దకు వెళ్లి క్రిమిసంహారక మందు సేవించి మృతి చెందాడని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

# ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం




రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట /అక్షరం న్యూస్ /డిసెంబర్ :1

ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ క్యాతం సత్యనారాయణ అన్నారు. జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎయిడ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలనీ ఎయిడ్స్ రహిత సమాజం నిర్మించాలన్నారు. ఎయిడ్స్ సంభోగంద్వారా, రక్తమార్పిడిద్వారా ,కలుషిత సిరంజీద్వారా, తల్లిపాలద్వారా వ్యాపిస్తుందనీ తెలిపారు. హ్యూమన్ ఇమ్మునియో డిఫిసియెన్సీ వైరస్ వ్యాపిస్తుందనీ, ఎయిడ్స్ కు ఎలిసా టెస్టు చేయబడుతుందనీ మందు లేదనీ జాగ్రత్తలు పాటించాలనీ సూచించారు. శరీరంలో రోగనిరోధకశక్తి తగ్గుతుందనీ మానవులు బలహీనులపైపోతారనీ పేర్కొన్నారు.జాతీయ సేవాపథకం ప్రోగ్రామ్ అధికారి వాసరవేణి పర్శరాములు మాట్లాడుతూ ఎయిడ్స్ అధికంగా ఉన్న దేశాలలో మొదటిస్థానంలో ఆఫ్రికా ఉండగా, రెండవస్థానంలో భారతదేశం ఉందనీ తెలిపారు. ఎయిడ్స్ వ్యాధిపట్ల భయం అవసరంలేదనీ, దోమకాటువల్ల , వ్యాధి ఉన్నవారితో కలిసి ఉండటంవల్ల, స్పర్శించడంవల్ల రాదనీ జాగ్రత్తలు పాటించడంద్వారా నివారించవచ్చుననీ ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం పాటలపోటీలో విజేత ఆలియా కు బహుమతి అందించారు.ఈ కార్యక్రమంలో పర్శరాములు, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, ఆర్.గీత, అగోలం గౌతమి, చిలుక ప్రవళిక, కొడిముంజ సాగర్, మరియు లక్ష్మీ, ఎన్.ఎస్. ఎస్ వాలంటీర్లు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్యాలెట్,కంట్రోల్ యూనిట్లు,వివి ప్యాట్లను స్ట్రాంగ్ రూంలో భద్రపరిచాం..

**జిల్లా ఎన్నికల అధికారి-కలెక్టర్ బాదావత్ సంతోష్**





మంచిర్యాలబ్యూరో,డిసెంబరు1,( అక్షరం న్యూస్): శాసనసభ నియోజకవర్గ సాధారణ ఎన్నికలు-2023లో భాగంగా నవంబరు-30న జిల్లాలోని చెన్నూర్ ఎస్సి,బెల్లంపల్లి ఎస్సి,మంచిర్యాల నియోజకవర్గాలకు పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే.ఆ నేపద్యంలో ఈ నెల-1న నియోజకవర్గాలలోని పోలింగ్ కేంద్రాల నుంచి బ్యాలెట్ యూనిట్లు,కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్లను జిల్లాలోని హాజీపూర్ మండలంలోని ముల్కల్ల గ్రామంలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రానికి తరలించారు.దాంతో స్ట్రాంగ్రూమ్లలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపరిచి వాటికి సీల్ వేశామని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ తెలిపారు.అయితే ఎన్నికల సాధారణ పరిశీలకులు బిశ్వజిత్ దత్తా,సజ్జన్ ఆర్,పోలీసు పరిశీలకులు ఆర్. ఈలంగో, బెల్లంపల్లి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి,జిల్లా అదనపు పాలనాధికారి స్థానిక సంస్థలు బి.రాహుల్,జిల్లా అదనపు పాలనాధికారి రెవెన్యూ సబావత్ మోతిలాల్, మంచిర్యాల డిసిపి సుధీర్ రాంనాథ్ కేకన్,చెన్నూర్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సిడాం దత్తు, మంచిర్యాల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాములులతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలప్రతినిధుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను నియోజకవర్గాలు,పోలింగ్ కేంద్రాల వారిగా ఆ స్ట్రాంగ్ రూంలలో భద్రపరిచారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు..

**పొంగులేటి ప్రధాన అనుచరుడు**

**బిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 1 (అక్షరంన్యూస్)

పొంగులేటి శీనన్న చేసిన శపథం మేరకు జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు నాయకులు ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారని, ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని పొంగులేటి ప్రధాన అనుచరుడు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని, అదేవిధంగా పొంగులేటి శీనన్న చేసిన ప్రతిజ్ఞ మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని ఎగ్జిట్ పోల్ సర్వే ఫలితాలలో రావడం పట్ల ఆనందోత్సాహాల మధ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ అధికార దుర హంకారానికి తెలంగాణ ప్రజల ఆత్మగౌరానికి మధ్య జరిగిన యుద్ధంలో చివరకు తెలంగాణ ప్రజలే గెలిచారని, పదవిలో ఉన్నామన్న అహంకారంతో, ఎదురు తిరిగి ప్రశ్నిస్తే నైజాం రజాకార్ల పాలన లాగా అక్రమ కేసులు బనాయించి అమాయకులను జైల్లో పెట్టి, పైశాచిక ఆనందం పొందిన వారికి ప్రజలంతా ఏకతాటిపై ఉండి తగిన మూల్యం చెల్లించారని, బడుగు బలహీన వర్గాల వారు, అణగారిన ప్రజలు, ముఖ్యంగా కురుమ యాదవులు పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో మోసపోయారని, వారందరి శాపం తగిలిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోతు నరసింహ నాయక్, ధరావత్ లాలు, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, మత్స్యశాఖ సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, దేరంగుల తిరుపయ్య బండి ఉపేందర్ చల్ల మల్లయ్య తురక బిక్షం, బాదావత్ నాగరాజు, దొడ్డ వేణు మేకల లక్ష్మీనారాయణ, చల్ల నాగేశ్వరరావు, బానోతు లక్ష్మ, చల్ల మల్లయ్య, బండి నాగరాజు, భానోత్ వీరనాగులు, రవి వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి పూజల్లో పాల్గొన్న.. వైరా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రామదాసు నాయక్...

ఖమ్మం /వైరా డిసెంబర్ 1 (అక్షరంన్యూస్) వైరా నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో శ్రీ అయ్యప్ప స్వామి పీఠం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రామదాసు నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాందాస్ నాయక్ అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని అయ్యప్ప స్వామి భక్తులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ గురుస్వాములు బాసాటి రామారావు, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, శ్రీరామనేని శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూములను పోలీస్ కమిషనర్ విష్ణు వారియర్‌తో కలిసి తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్...





ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 1 (అక్షరంన్యూస్ )
ఖమ్మం జిల్లాలోని ఐదు శాసనసభ నియోజకవర్గాల పరిధిలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ గురువారం ముగిసిన అనంతరం కట్టుదిట్టమైన భద్రత నడుమ, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో, పారదర్శకంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేయనున్న ఓట్ల లెక్కింపు కేంద్రాలలోని స్ట్రాంగ్ రూమ్ లకు చేర్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి, ఇవిఎం ల భద్రత, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయా నియోజకవర్గాల నుండి ఓట్ల లెక్కింపు ఈవీఎంలు తరలించగా, జాగ్రత్తగా వాటిని సరిచూసుకుని స్ట్రాంగ్ రూంలలోకి ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా క్రమపద్ధతిలో అమర్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం అభ్యర్థుల ఏజెంట్లు, ఎన్నికల పరిశీలకుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లకు సీల్ వేసినట్లు ఆయన అన్నారు. ఎలాంటి గందరగోళం, లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టామన్నారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సాయుధ బలగాలతో పహారా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఎలాంటి అనుమానాలకు తావులేకుండా స్ట్రాంగ్ రూంలతో పాటు వాటి పరిసరాలను అనుక్షణం పరిశీలించేందుకు వీలుగా సీసీ కెమెరాలను అమర్చి, మానిటర్ల ద్వారా పర్యవేక్షణ జరిపిస్తున్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద శుక్రవారం సాయంత్రం ఐదు గంటల నుండి సోమవారం ఉదయం 6.00 గంటల వరకు 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలుకు ఉత్తర్వులు జారీ చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోకి ఇతరులెవరూ వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టారు. జిల్లా ఎన్నికల అధికారి, సీపీ లు అన్ని ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఒక్కో నియోజకవర్గానికి సంబంధించి 14 లెక్కింపు టేబుళ్లు ఏర్పాటు చేయనున్నట్లు, ఒక్కో టేబుల్ కు ఒక కౌంటింగ్ సూపర్వైజర్, ఒక కౌంటింగ్ అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్ లు టీమ్ గా ఉంటారని, అదనంగా 20 శాతం సిబ్బందిని స్టాండ్ బై గా సిద్ధంగా ఉంచుతామని అన్నారు. ఒక్కో నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుకు ఒక టీమ్ తో పాటు, ఏఆర్ఓ లు, సర్వీస్ ఓట్ల లెక్కింపుకు ఒక టీమ్ తో పాటు ఒక ఏఆర్ఓ, రిటర్నింగ్ అధికారి వద్ద ఒక టీమ్ ఉంటుందని ఆయన తెలిపారు. కౌంటింగ్ ఉదయం 8.00 గంటలకు ప్రారంభం అవుతుందని ఆయన అన్నారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరపాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది రాకపోకలకు, అభ్యర్థులు, ఏజెంట్ల రాకపోకల కోసం వేర్వేరు మార్గాలతో ఏర్పాటు చేసిన బారికేడ్లను పరిశీలించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, కౌంటింగ్ టేబుల్స్, ఇతర అన్ని ఏర్పాట్లను నిశితంగా పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, రిటర్నింగ్ అధికారులు, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు డిసిపి ప్రసాదరావు, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, ఆర్ అండ్ బి ఇఇ శ్యామప్రసాద్, ఎసిపిలు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.






# కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్షరం న్యూస్ డిసెంబర్ 1: కౌంటింగ్ ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలపరిశీలకులు కమల్ కిషోర్, హరి కిషోర్, గణేష్. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ లకు చేరిన ఈ.వీ.ఎం లను పరిశీలించారు. పరిశీలకులు, రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లకు సీల్స్ వేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీ.సీ కెమెరాల ద్వారా, సాయుధ బలగాల పహారాతో పటిష్ట పర్యవేక్షణ చేయనున్నట్లు చెప్పారు. 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలలో ఉన్నాయని చెప్పారు. జిల్లాలోని ఐదు శాసనసభ నియోజకవర్గాల పరిధిలో ప్రశాంత వాతావరణం నడుమ పోలింగ్ ప్రక్రియ జరగడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములైన ప్రతి ఒక్కరిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. శుక్రవారం ఉదయం అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ఓట్ల లెక్కింపు కేంద్రాలలోని స్ట్రాంగ్ రూమ్ లకు చేర్చి పటిష్ట భద్రత మధ్య భద్ర పరిచినట్లు చెప్పారు. పాల్వంచ మండలంలోని అనుబోస్ ఇంజినీరింగ్ కళాశాలల్లో మూడంచల భద్రత నడుమ ఆదివారం లెక్కింపు ప్రక్రియ చేపట్టనున్నామని చెప్పారు. లెక్కింపు కేంద్రాలకు వచ్చిన ఈవీఎంలను జాగ్రత్తగా పరిశీలించి స్ట్రాంగ్ రూంలలోకి ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా క్రమపద్ధతిలో అమర్చామని చెప్పారు.అభ్యర్థుల ఏజెంట్లు, ఎన్నికల పరిశీలకుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లకు సీల్ వేశామని చెప్పారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సాయుధ బలగాలతో పటిష్టమైన పహారా ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి అనుమానాలకు తావులేకుండా



స్ట్రాంగ్ రూంల వద్ద సీ.సీ కెమెరాలను అమర్చి, మానిటర్ల ద్వారా పర్యవేక్షణ చేస్తున్నారలమని చెప్పారు. కౌంటింగ్ కేంద్రం వద్ద శుక్రవారం సాయంత్రం ఐదు గంటల నుండి సోమవారం ఉదయం 6 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని చెప్పారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోకి ఇతరులెవరూ లోనికి వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టారు. కేంద్రం వద్ద అన్ని ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అధికారులకు పలు సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది రాకపోకలకు, అభ్యర్థులు, ఏజెంట్ల రాకపోకల కోసం ఏర్పాటు చేసిన బారికేడ్లను పరిశీలించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, కౌంటింగ్ టేబుల్స్, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. రిటర్నింగ్ అధికారులు ప్రతీక్ జైన్, రాంబాబు, శిరీష, మంగిలాల్, కార్తిక్, ఆర్ అండ్ బి ఈ ఈ భీంలా, మున్సిపల్ కమిషనర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా పరిహారం చెక్కులు పంపిణీ..



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 1 (అక్షరంన్యూస్)
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు తల్లాడ బ్రాంచి లో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా ఇన్సూరెన్స్ పరిహారం డబ్బులు, బ్యాంక్ నుంచి రెండు లక్షల రూపాయలు అందించారు. తల్లాడ మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన యలమర్తి యేసోబు ఖాతాదారులు గా ఉండి, ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన పథకం లో సభ్యత్వం పొంది అంటారు. ఆయన కొన్ని నెలల క్రితం మృతి చెందారు. బ్యాంక్ సిబ్బంది ఆయన కి ఇన్సూరెన్స్ ఉన్న విషయం గుర్తించి వారి వారసులును నుంచి తగిన పత్రాలను క్లైమ్ కోసం పంపడం జరిగింది. బ్రాంచి మేనేజర్ శివ సతీష్ చేతుల మీదుగా వారి వారసులు శ్రీమతి యలమర్తి అవ్వమ్మ కి బ్యాంక్ తరుపున రెండు లక్షల రూపాయల భీమా సొమ్ము ని వారి ఖాతాలకు జమ చేసి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులు అందరూ కేవలం 456/- మొత్తం చెల్లించి ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన మరియు సురక్ష భీమా యోజన పథకం కింద నాలుగు లక్షల రూపాయలు వరకు ఇన్సూరెన్స్ పొందే సౌకర్యం ని ఉపయోగించు కోవాలని తెలియ చేశారు. అలాగే ప్రస్తుతం ఉన్న అన్ని ప్రభుత్వ రంగ మరియు ప్రైవేట్ బ్యాంక్ ల కన్నా ఎక్కువ వడ్డీ ని, ఒక సంవత్సర కాల పరిమితి ఉండే పొదుపు మొత్తానికి ఎనిమిది సాతం వరకు సీనియర్ సిటిజన్స్ కి, 7.50 సాతం వరకు సాధారణ పౌరులకు మన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు ఇస్తుంది అని తెలియ చేశారు. ఖాతాదారులు, రైతులు, మహిళలు అందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది సౌభాగ్యమ్మ , రవి కుమార్, బాల చంద్రుడు, రామారావు, బ్యాంక్ ఖాతాదారులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి....







ఖమ్మం/ వైరా డిసెంబర్ 1 (అక్షరంన్యూస్)
ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగావైరా లోని ఠాగూర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎయిడ్స్ ర్యాలీని నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎయిడ్స్ వ్యాధి వచ్చిన వారిపట్ల ప్రేమతో సానుభూతి తో వ్యవహరించాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఠాగూర్ విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ఎన్ ఎస్ ఎస్‌పిఓ లింగారావు, కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారావు, అధ్యాపకులు మజీద్, వేణు,శిరీష, చైతన్య, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పినపాక లో బిఆర్ఎస్ నాయకుల దౌర్జన్యం..

### మహిళల పట్ల దౌర్జన్యం చేసిన వారిపై కఠిన శిక్షలు వర్తించేది లేదా



భద్రాద్రికొత్తగూడెం, పినపాక, డిసెంబర్ 01(అక్షరంన్యూస్):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పినపాక ఎమ్మెల్యే అభ్యర్థి తనకు ఓటు వేసి గెలిపించిన ప్రజలపై మీ అంతు చూస్తాం అంటూ మీడియా ముఖంగా తెలియజేయడం నియోజకవర్గంలో సంచలనం సృష్టిస్తుంది మరోసారి గెలిస్తే సామాన్య ప్రజల బ్రతుకులు అంధకారంలోకి చేరుతాయని భయభ్రాంతులకు గురవుతున్నారు వివరాలు ఇలా ఉన్నాయి పినపాక మండలంలో బిఆర్ఎస్ నాయకులు ఆదివాసి గిరిజన మహిళల పట్ల ప్రవర్తించిన తీరు అసభ్యకరంగా మారింది సమాజం తలదించుకునేలా ఒక రాజకీయ నేత మాట్లాడడం సంచలనం సృష్టిస్తుంది మహిళల పట్ల దుర్భాషలాడటమే కాక తనకు ఎదురు వచ్చిన వారి అంతు చూస్తా అని మాట్లాడటం ఏమిటి అని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఒక ఓటు వేసిన మహిళ ప్రశ్నించే హక్కు లేదా మహిళ పట్ల దౌర్జన్యంగా ప్రవర్తించిన నాయకులపై చర్యలు తీసుకోలేరా ఇలాంటి వారిపై కఠిన శిక్ష అమలు చేయాలని కోరుతూ ఏడుల బయ్యారం పోలీస్ స్టేషన్ లో ఆదివాసి మహిళలు పోలీసు వారిని ప్రాధేయపడినారు ఇప్పటికైనా ఎలక్షన్ కమిషన్ జిల్లా కలెక్టర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ వెంటనే బిఆర్ఎస్ అభ్యర్థి కాంతారావు పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివాసులు ప్రజలు కోరుకుంటున్నారు.

## ర్యాష్ డ్రైవింగ్..మహిళ మృతి

### పోలీస్ అధికారి తనయుడి నిర్వాకం

వరంగల్,డిసెంబర్1అక్షరంన్యూస్)

వరంగల్ సిటీలో ఓ పోలీస్ అధికారి కొడుకు అతివేగంతో కారు నడుపడంతో ఓ మహిళ దుర్మరణం చెందింది. నిందితుడు వంశీ అని పోలీసులు గుర్తించారు. ఇతను ఎక్సైజ్ సీఐ కుమారుడు. హన్మకొండ జిల్లాలోని కాజీపేట కేంద్రంలో ఈ ప్రమాద ఘటన జరిగింది. స్థానిక సెయింట్ గ్యాబ్రియల్ స్కూల్ దగ్గర కవిత అనే మహిళ బైక్ ఎక్కబోతుండగా, స్విఫ్ట్ డిజైర్ కారు అతి వేగంతో దూసుకొచ్చి కవితను గుద్దేసింది. ఓటు వేయడం కోసం దంపతులు ఆ ప్రాంతానికి వచ్చి తిరిగి బైక్ పై వెళ్లాలని ప్రయత్నించగా ఈ ప్రమాదం జరిగింది. నిందితుడు తన కారును రాంగ్ సైడ్‌లో ఓ బైక్‌ను ఓవర్ టేక్ చేయబోయినట్లుగా సీసీటీవీ కెమెరాలో రికార్డు అయిన వీడియోను బట్టి తెలుస్తుంది. అదే సమయంలో రోడ్డు పక్కనే తన భర్త బైక్ ఎక్కబోతున్న కవితను కారు బలంగా ఢీకొట్టింది. దీంతో ఆమె అక్కడికక్కడే చనిపోయింది.

## భారత్ - ఆస్ట్రేలియా మధ్య 4వ టీ20 మ్యాచ్‌కు అడ్డంకులు!!




హైదరాబాద్,డిసెంబర్1 (అక్షరంన్యూస్)

భారత్ ఆస్ట్రేలియా మధ్య 4వ టీ20 మ్యాచ్ రాయపూర్‌లో జరగనుంది. ఇప్పటికే రెండు టీ20 మ్యాచ్‌లను టీమ్ ఇండియా విజయం సాధించగా.. మూడో టీ20 లో ఆస్ట్రేలియా విజయం సాధించింది. ఇక నేడు 4వ టీ20 మ్యాచ్ చతిస్గఢ్‌లోని రాయపూర్‌లో జరగనుంది. రాయపూర్ లోని షాహిద్ వీరనారాయణ స్టేడియంలో సాయంత్రం ఈ మ్యాచ్ జరగనుంది. అయితే ఈ మ్యాచ్ పై ఒక సందిగ్ధత నెలకొని ఉంది. ఈ స్టేడియంకి కట్టాల్సిన కరెంట్ బిల్లు గత 15 సంవత్సరాల నుంచి పెండింగ్ లోనే ఉంది. దీంతో ఈ మ్యాచ్ కి ఎలాంటి అంతరాయం కలుగుతుందోనని అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2009 నుంచి స్టేడియంకు చెందిన కరెంట్ బిల్లు పెండింగ్‌లో ఉండటంతో స్టేడియంకు పవర్ కట్ చేశారు అధికారులు. 2009 నుంచి స్టేడియంకు సంబంధించిన కరెంటు బిల్లు అక్షరాల 3.16 కోట్ల రూపాయలు ఉంది. ఈ బిల్లును చెల్లించడంలో సంబంధిత అధికారులు విఫలం కావడంతో స్టేడియంకు పవర్ కట్ చేసేశారు. గత ఐదు సంవత్సరాల నుంచి ఈ స్టేడియంలో కరెంటు సప్లై నిలిచిపోయింది. ఎప్పుడైనా మ్యాచులు స్టేడియంలో జరిగితే టెంపరరీగా జనరేటర్‌లను ఏర్పాటు చేస్తూ వచ్చింది చతిస్గఢ్ క్రికెట్ అసోసియేషన్. కానీ, ఈ జనరేటర్లు కేవలం వీఐపీ బాక్సులతోపాటు గ్యాలరీ వరకు మాత్రమే ఈ సప్లై వస్తుంది. స్టేడియంలోని ఫ్లడ్లైట్లు వెలగాలంటే అదనపు జనరేటర్ ను ఏర్పాటు చేసుకోవాల్సి వస్తుంది. రాయపూర్ పోలీస్ అధికారి అశోక్ తెలిపిన వివరాల ప్రకారం స్టేడియం సెక్రెటరీ ఇప్పటికే వచ్చే పవర్ కెపాసిటీని పెంచాలని దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతానికి స్టేడియంలో ఉన్న జనరేటర్ల కెపాసిటీ కేవలం 200కేవీ మాత్రమే ఉంది. దీనిని ఒక 1 వెయ్యి %ఎజ% కు పెంచుకునేందుకు అసోసియేషన్ సెక్రెటరీ దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై ఇంకా ఎలాంటి రిప్లై రాలేదు.

## సౌతాఫ్రికా టూర్‌కు కెప్టెన్‌గా కేఎల్ రాహుల్




హైదరాబాద్,డిసెంబర్1 (అక్షరంన్యూస్)

సౌతాఫ్రికా పర్యటనకు టీమిండియా ఎంపిక చేశారు. డిసెంబరు 10 నుంచి జనవరి 7 వరకు ఈ టూర్ జరగనుంది. ఈ టూర్ లో టీమిండియా 3 టీ20లు, 3 వన్డేలు, 2 టెస్టులు ఆడనుంది. అయితే ఈ పర్యటనలో టీ20లు, వన్డే సిరీస్ లకు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి బీసీసీఐ రెస్ట్ ఇచ్చింది. అయితే, డిసెంబరు 26 నుంచి జరిగే రెండు టెస్టుల సిరీస్ లో ఆడనున్నట్లు తెలిపింది. ఇక.. టీ20ల్లో టీమిండియాకు సూర్యకుమార్ యాదవ్ ను కెప్టెన్ గా నియమించగా.. వన్డేల్లో కెప్టెన్సీని కేఎల్ రాహుల్ కు అప్పగించింది. ఇదిలా ఉంటే.. రజత్ పాటిదార్, సాయి సుదర్శన్ లకు వన్డే జట్టులో తొలిసారి అవకాశం కల్పించారు. మరోవైపు.. టీ20ల్లో రవీంద్ర జడేజాకు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. ఇదిలా ఉంటే.. యువ లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్, పేసర్ ముఖేశ్ కుమార్ లను కూడా దక్షిణాఫ్రికా టూర్ కు సెలక్ట్ అయ్యారు. టీ20, వన్డేల్లో రవి బిష్ణోయ్, ముఖేశ్ కుమార్ కు స్థానం లభించింది. కాగా.. సీనియర్ బ్యాట్స్ మెన్ అజింక్యా రహానే, ఛటేశ్వర్ పుజారాలు లేకుండానే టెస్ట్ జట్టును ప్రకటించారు. టీమిండియా వన్డే జట్టు: కేఎల్ రాహుల్ (కెప్టెన్), రుతురాజ్ గైక్వాడ్, సాయి సుదర్శన్, తిలక్ వర్మ, రజత్ పాటిదార్, రింకూ సింగ్, శ్రేయాస్ అయ్యర్, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, యజువేంద్ర చహల్, ముఖేశ్ కుమార్, అవేష్ ఖాన్, అర్షదీప్ సింగ్, దీపక్ చహర్.టెస్టు జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), జస్ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), శుభ్ మాన్ గిల్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, మహ్మద్ సిరాజ్, ముఖేశ్ కుమార్, మహ్మద్ షమీ, ప్రసిద్ధ్ కృష్ణ.

టీ20 జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రవీంద్ర జడేజా (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్ మాన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్, తిలక్ వర్మ, రింకూ సింగ్, శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), జితేశ్ శర్మ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్, మహ్మద్ సిరాజ్, ముఖేశ్ కుమార్, దీపక్ చహర్.

# ప్రభాస్ అభిమానులకు పండగే పండగ

### గూస్‌బంప్స్ తెచ్చేలా సలార్ ట్రైలర్




హైదరాబాద్,డిసెంబర్1(అక్షరంన్యూస్)

ప్రభాస్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సలార్ ట్రైలర్ విడుదలయ్యింది. ప్రభాస్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో వస్తున్న పాన్ఇండియా చిత్రం 'సలార్' పై ఇప్పటికే అంచనాలు దాటి ఎక్కడికో పోయాయి. ఈ సినిమా నుంచి అప్డేట్ కోసం అభిమానులు కళ్లు కాయలు కాచేలా నెలల పైబడి ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు వారిని సంతృప్తి పరుస్తూ ట్రైలర్ ఎట్టకేలకు చెప్పిన విధంగానే రాత్రి 7.19 గంటలకు విడుదలైంది. 3 నిమిషాల 47 సెంకడ్ల నిడివితో ఈ ట్రైలర్ ఆద్యంతం ఫ్యాన్స్ అంచనాలకు తగ్గట్టుగా రూపొందింది. రెండు రోజుల ముందు నుంచి సోషల్‌మీడియా ఎక్స్‌లో సలార్ ట్రైలర్ డే అంటూ హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్‌లో ఉందంటే బజ్ ఏ రేంజ్‌లో ఉందో అర్థం చేసుకోవచ్చు. ట్రైలర్‌లో ఒక్కో సీన్ గూస్‌బంప్స్ తెచ్చేలా ఉండగా రవి బసూర్ బ్యాగ్రౌండ్ మ్యూజిక్ అంతకు మించి అనేలా ఉంది. వీటన్నింటిని మించి ఒక్కో పాత్ర డైలాగ్స్ అయితే ఫ్యాన్స్‌కు పిచ్చెక్కించేలా ఉన్నాయి. యాక్షన్ సీన్స్ భీబత్సమే అన్నట్లుగా ఉన్నాయి. ప్రభాష్ కు ఇచ్చిన ఎలివేసన్స్ అయితే అంతకుమించి అనేలా ఉన్నాయి. మొత్తంగా ట్రైలర్ చూస్తే ÷ఖణొను తలదన్నేలా ఉన్నాయి. కేజీఎఫ్, కాంతారా వంటి బ్లాక్‌బస్టర్స్ తర్వాత హోంబలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరగందూర్ నిర్మిస్తున్న ఈ చిత్రం రెండు భాగాలుగా వస్తున్నది. ఈ క్రమంలో మొదటి భాగం సలార్ సీజ్‌ఫైర్ పేరుతో కిస్మస్ పండుగ సందర్భంగా డిసెంబర్ 22 న విడుదల చేస్తున్నారు. శృతి హాసన్ కథానాయికగా నటిస్తోంది. మలయాళ అగ్ర నటుడు పృథ్విరాజ్ ప్రతినాయకుడిగా చేస్తుండగా, జగపతి బాబు, శ్రీయా రెడ్డి ఇతర ముఖ్య పాత్రల్లో కనపడ నున్నారు. ఇదిలాఉండగా షారుఖ్ ఖాన్, రాజ్ కుమార్ హిరానీ కాంబినేషనన్‌లో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన 'డంకి' ఆబీనీతి పాన్ ఇండియా సినిమా అదే రోజు దేశవ్యాప్తంగా విడుదల కావడం ఇప్పుడు అంతటా హాట్ టాపిక్‌గా ఉంది. అయితే సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో మేకర్స్ సినిమానపై అభిమానులు పెట్టుకున్న హోప్స్ ఒక్కోక్క దానికి క్లారిటీ ఇస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా 'కేజీఎఫ్' చిత్రంతో 'సలార్'ను పోల్చుకోవద్దనీ, ఈ సినిమా చాలా విభిన్నం అని ప్రశాంత్ నీల్ ఓ ఆంగ్ల వెబ్ సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. 'బద్ధ శత్రువులుగా మారిన ఇద్దరు మిత్రుల కథ ఇదనీ, ఇందులో ప్రభాస్, పృథ్వీరాజ్ సుకుమారన్ స్నేహితులుగా నటిస్తున్నారన్నారు. కథలో సగ భాగం ఫస్ట్ పార్ట్‌లో ఉంటుందని, కథ డిమాండ్ మేరకు రెండో భాగాన్ని కూడా తీయాల్సి వచ్చిందని తెలిపారు. ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే రామోజీ ఫిల్మ్‌సిటీలో సిమ్రత్‌కౌర్ తదితరులపై రాజు సుందరం నృత్య దర్శకత్వంలో ఓ ప్రత్యేక గీతాన్ని చిత్రీకరించగా తదుపరి సినిమా సెన్సారు కార్యక్రమాలకి సన్నాహాలు చేస్తున్నట్టుగా పరిశ్రమలో టాక్ నడుస్తోంది. అందుకోసమం ఇందులో పనిచేసిన ఆర్టిస్టుల చేత డబ్బింగ్ చెప్పించే పనిలో చిత్ర నిర్వాహకులు ఉన్నారు. ఈ చిత్రం ఐమాక్స్ వెర్షనలో కూడా రిలీజ్ కానుంది.

# నేటి నుంచే ప్రో కబడ్డీ లీగ్ పోరు

- గుజరాత్ జెయింట్స్, తెలుగు టైటాన్స్ మధ్య తొలి మ్యాచ్
- ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రో కబడ్డీ లీగ్



హైదరాబాద్,డిసెంబర్1(అక్షరంన్యూస్)

10వ ఎడిషన్ ప్రారంభానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. డిసెంబర్ 2న టోర్నీ ప్రారంభం కానుంది. భారతదేశంలో, 2014లో ప్రారంభమైన ప్రో కబడ్డీ లీగ్, ఇండియన్ ప్రీమియర్ లీగ్ తర్వాత అత్యధికంగా వీక్షించిన రెండవ స్పోర్ట్స్ లీగ్‌గా పేరుగాంచింది. 2006 ఆసియా క్రీడలలో కబడ్డీ టోర్నమెంట్ ప్రజాదరణతో ప్రభావితమై, ప్రో కబడ్డీ లీగ్ ప్రారంభించారు. 2014లో ఎనిమిది జట్లతో ప్రారంభమైన ప్రో కబడ్డీ లీగ్‌లో 2019 నాటికి పన్నెండు జట్లు ఉన్నాయి. ఇప్పుడు పదో ఎడిషన్‌కు సిద్ధమవుతున్న తెలుగు టైటాన్స్, గుజరాత్ జెయింట్స్ మధ్య శనివారం ఓపెనింగ్ మ్యాచ్ జరగనుంది. ప్రో కబడ్డీ లీగ్ 2023 గురించి పూర్తి సమాచారం ఇప్పుడు తెలుసుకుందాం..

ప్రో కబడ్డీ లీగ్ 2023 షెడ్యూల్:
అహ్మదాబాద్: 2-7 డిసెంబర్ 2023
బెంగళూరు: 8-13 డిసెంబర్ 2023
పూణే: 15-20 డిసెంబర్ 2023
చెన్నై: 22-27 డిసెంబర్ 2023
నోయిడా: 29 డిసెంబర్ 2023 %--% 3 జనవరి 2024
ముంబై: 5-10 జనవరి 2024
జైపూర్: 12-17 జనవరి 2024
హైదరాబాద్: 19-24 జనవరి 2024
పాట్నా: 26-31 జనవరి 2024
ఢిల్లీ: 2-7 ఫిబ్రవరి 2024
కోల్‌కతా: 9-14 ఫిబ్రవరి 2024
పంచకుల: 16-21 ఫిబ్రవరి 2024

ప్రో కబడ్డీ లీగ్ 2023 వేదికలు:
ట్రాన్స్‌స్టాడియా అహ్మదాబాద్
శ్రీ కంఠీరవ ఇండోర్ స్టేడియం, బెంగళూరు
పూణేలోని బాలేవాడి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో బ్యాడ్మింటన్ హాల్
ఇండోర్ స్టేడియం, చెన్నై
నోయిడా ఇండోర్ స్టేడియం, నోయిడా
%చీూజ×%, ముంబై
ఇండోర్ స్టేడియం, జైపూర్
గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం, హైదరాబాద్
పాట్లీపుత్ర ఇండోర్ స్టేడియం, పాట్నా
త్యాగరాజ్ ఇండోర్ స్టేడియం, ఢిల్లీ

ప్రో కబడ్డీ లీగ్ 2023 జట్లు:
బెంగాల్ వారియర్స్
బెంగళూరు బుల్స్
దబాంగ్ ఢిల్లీ %ఖజ
%గుజరాత్ జెయింట్స్
హర్యానా స్టీలర్స్
జైపూర్ పింక్ పాంథర్స్
పాట్నా పైరేట్స్
పుణేరి పల్టన్
తమిళ్ తలైవాస్
తెలుగు టైటాన్స్
యు ముంబా
%ఖూ% యోధాప్రో కబడ్డీ లీగ్ 2023 శనివారం (డిసెంబర్ 02) ప్రారంభం కానుంది. ఫిబ్రవరి నుంచి రెండు నెలల పాటు టోర్నీ కొనసాగనుంది. 21కి ముగుస్తుంది. ప్రో కబడ్డీ లీగ్‌లో భాగంగా శనివారం (డిసెంబర్ 02) ఉదయం 08:00 గంటలకు గుజరాత్ జెయింట్స్, తెలుగు టైటాన్స్ మధ్య తొలి మ్యాచ్ జరగనుంది. స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ టీవీ ఛానెల్‌లు భారతదేశంలో ప్రో కబడ్డీ లీగ్ పదో ఎడిషన్‌ను ప్రత్యక్ష ప్రసారం చేసే హక్కులను కలిగి ఉన్నాయి.

## టీమిండియా కెప్టెన్‌గా కేఎస్ భరత్!



హైదరాబాద్,డిసెంబర్1(అక్షరంన్యూస్)

దక్షిణాఫ్రికా పర్యటన కోసం గురువారం బీసీసీఐ సెలెక్టర్లు జట్లను ప్రకటించారు. భారత సీనియర్ జట్టుతో భారత్-ఏ జట్టు కూడా దక్షిణాఫ్రికాలో పర్యటనలో భాగం కానుంది. ఈ పర్యటనలో భారత్-ఏ జట్టు దక్షిణాఫ్రికా-ఏతో రెండు నాలుగు రోజుల మ్యాచ్‌లు ఆడనుంది. మరోవైపు సీనియర్ జట్టుతో ఓ ఇన్‌ట్రా స్క్వాడ్ మ్యాచ్ కూడా ఆడుతుంది. భారత్-ఏ జట్టుకు ఆంధ్ర వికెట్‌కీపర్, టీమిండియా ఆటగాడు కేఎస్ భరత్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. సెంచూరియన్ వేదికగా జరిగే తొలి టెస్ట్ (భారత్ %జం% దక్షిణాఫ్రికా) మ్యాచ్‌కు ముందు భారత్-ఏ మొదటి నాలుగు రోజుల మ్యాచ్ ఆడనుంది. భారత్ %జం% దక్షిణాఫ్రికా ఆడబోయే రెండో టెస్ట్‌కు ముందు రెండో మ్యాచ్ జరుగనుంది. తొలి మ్యాచ్ కోసం ఎంపిక చేసిన భారత్-ఏ జట్టులో సర్ఫరాజ్ ఖాన్, దేవ్‌దత్ పడిక్కల్, సాయి సుదర్శన్‌లకు చోటు లభించింది. రెండో మ్యాచ్ కోసం ఎంపిక చేసిన జట్టులో రుతురాజ్ గైక్వాడ్, తిలక్ వర్మ, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, నవదీప్ సైనీలు ఉన్నారు. తొలి నాలుగు రోజుల మ్యాచ్‌కు జట్టు:

సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, దేవదత్ పడిక్కల్, ప్రదోష్ రంజన్ పాల్, సర్ఫరాజ్ ఖాన్, కేఎస్ భరత్ (కెప్టెన్), ధ్రువ్ జురెల్, శార్దూల్ ఠాకూర్, పుల్కిత్ నారంగ్, సౌరభ్ కుమార్, మానవ్ సుతార్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్, విధ్వత్ కావరప్ప, తుషార్ దేశ్‌పాండే.

### రెండో నాలుగు రోజుల మ్యాచ్‌కు జట్టు:

సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, రుతురాజ్ గైక్వాడ్, తిలక్ వర్మ, కేఎస్ భరత్ (కెప్టెన్), ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, మానవ్ సుతార్, ఆకాష్ దీప్, విధ్వత్ కావరప్ప, నవదీప్ సైనీ.

# సాగర్ డ్యామ్ వద్ద సడలని ఉద్రిక్తత

**ఇరు ప్రాంత పోలీసులు పహారా**

**పరిస్థితిని సమీక్షిస్తున్న అధికారులు**

గుంటూరు/నల్లగొండ,డిసెంబర్1(అక్షరంన్యూస్)

నాగార్జున సాగర్ డ్యామ్ దగ్గర రెండోరోజు ఉద్రిక్తత కొనసాగుతోంది. ముళ్లకంచెల మధ్య సాగర్ డ్యాంపై రెండు తెలుగురాష్ట్రాల పోలీసుల పహారా

కొనసాగుతోంది. సాగర్ ప్రాజెక్ట్ పై ఏపీ వైపు, తెలంగాణ వైపు భారీగా పోలీసులు మోహరించారు. గురువారం మధ్యాహ్నం దౌర్జన్యంగా కుడి కాల్వకు ఏపీ అదికారులు నీటిని విడుదల చేసుకున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు దగ్గర పరిస్థితులపై తెలంగాణ,ఏపీ ప్రభుత్వాలు అరా తీస్తున్నాయి. ఏపీ పోలీసుల దాడిలో గాయపడ్డ కానిస్టేబుల్స్, ధ్వంసం చేసిన సీసీ కెమెరాలు అక్కడి పరిస్థితులను సిఎంవో అధికారి స్మితా సబర్వాల్ పర్యవేక్షిస్తున్నారు. కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ నిబంధనలు ఏపీ ప్రభుత్వం పాటించడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే సుమారు 4వేల క్యూసెక్కుల నీటిని ఏపీ విడుదల చేసుకుంది. ప్రస్తుతం సాగర్‌లో 522 అడుగుల నీటిమట్టం ఉండగా.. మరో 12 అడుగులకు చేరితే డెడ్ స్టోరేజీకి చేరే అవకాశముంది. నేడు ఇరు రాష్ట్రాలకు చెందిన ఐజీ స్థాయి అధికారులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అంచనా వేసే అవకాశముంది. 2015 ఫిబ్రవరి 13న నాగార్జున సాగర్ పై ఏపీ, తెలంగాణ పోలీసుల మధ్య ఇలాంటి గొడవే జరిగింది. రెండు ప్రభుత్వాలు పంతానికి పోవడంతో నాగార్జున సాగర్ డ్యామ్ దగ్గర తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తాయి. అప్పట్లో తెలంగాణ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఏపీ అధికారులు కుడిగట్టు క్రస్ట్‌గేట్ల స్విచ్‌రూమ్ తలుపులు పగలగొట్టారు. ఈ సందర్భంగా ఏపీ, తెలంగాణ పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. డ్యామ్ 13వ గేట్ వరకు ఆక్రమించుకున్న ఆంధ్రా పోలీసులు కుడి కాలువకు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో ప్రాజెక్టులో ప్రస్తుతం నీటినిల్వ 522 అడుగులకు చేరింది. నీటి విడుదల ఇలాగే కొనసాగితే ప్రాజెక్టు డెడ్ స్టోరేజీకి చేరే అవకాశం ఉన్నది. ఇప్పటి వరకు సుమారు 4 వేల క్యూసెక్కుల నీటిని ఏపీ విడుదల చేసుకున్నది. మరో 12 అడుగుల మేర నీటిని విడుదల చేస్తే డెడ్ స్టోరేజీకి చేరుతుందని అధికారులు తెలిపారు. నాగార్జునసాగర్ డ్యామ్‌పై బుధవారం రాత్రి నుంచి ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది. ఏపీ ఇరిగేషన్ అధికారులు సుమారు 500 మంది పోలీసులతో బుధవారం అర్ధరాత్రి ఆంధ్రా ప్రాంతం వైపు ఉన్న ఎంట్రెన్స్ నుంచి డ్యామ్‌పైకి ప్రవేశించ డానికి ప్రయత్నించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్‌పీఎఫ్ సిబ్బంది వారిని అడ్డుకోవడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో ఆంధ్రా పోలీసులు డ్యామ్ సెక్యూరిటీ గేట్‌పైనుంచి దూకి, గేట్ మోటర్‌ను ధ్వంసం చేసి గేట్‌ను తెరుచుకొని లోపలికి చొరబడ్డారు. వారిని నియంత్రిస్తున్న ఎస్‌పీఎఫ్ సిబ్బందిపై దాడిచేశారు. డ్యామ్ సీసీ కెమెరాలు, ఎస్‌పీఎఫ్ సిబ్బంది ఫోన్లను ధ్వంసం చేశారు. డ్యామ్ 13వ గేట్ వరకు డ్యామ్ తమదని, అక్కడ ముళ్ల కంచెలు, బారికేడ్లు ఏర్పాటు చేసి రోడ్డును మూసి వేశారు. దాంతో రాకపోకలు నిలిచిపోయాయి. డ్యామ్‌పై విధులు నిర్వహించే సిబ్బంది 13వ గేట్ దాటి అటువైపు ఉన్న తెలంగాణ కంట్రోల్ రూమ్ వైపు వెళ్లలేకపోయారు. తెలంగాణ పోలీస్ అధికారులు వచ్చి పరిస్థితిని పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు డ్యామ్ పైన ఇదే పరిస్థితి నెలకొన్నది. కాగా డ్యామ్ నిర్వహణ అంతా తెలంగాణ ప్రభుత్వం చేపడుతుంది. ఆంధ్రా సర్కారుకు ఆ బాధ్యత లేదు. కృష్ణా రివర్ బోర్డు సూచించిన నీటి వాటాల ప్రకారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లు డ్యామ్‌లోని నీటిని వినియోగించుకుంటాయి. ఈ నీటి వినియోగం విషయంలో పలుమార్లు ఇరు రాష్ట్రాల అధికారుల మధ్య వివాదాలు చోటుచేసుకున్నాయి. కాగా, సాగర్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లో అక్రమంగా నీటిని విడుదల చేసుకుంటుండటంతో కృష్ణా ట్రిబ్యునల్‌కు తెలంగాణ అధికారులు ఫిర్యాదు చేశారు.

# కమర్షియల్ సిలిండర్ ధర పెంపు

- **ఎన్నికలు ముగియడంతో వాతలు**
- **స్వల్పంగా తగ్గిన పెట్రో,డీజిల్ ధరలు**

న్యూఢిల్లీ,డిసెంబర్1అక్షరంన్యూస్)

కమర్షియల్ గ్యాస్ సిలిండర్ వినియోగదారులకు బిగ్ షాక్ ఇచ్చారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిశాయో లేదో అలా సిలిండర్ ధరల్లో మార్పు చోటు చేసుకుంది. దేశీయ చమురు కంపెనీలు 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధరను రూ.21 పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. పెరిగిన ధరలు వెంటనే అమల్లోకి వస్తాయని ప్రకటించాయి. గత నెలలో కూడా కమర్షియల్ సిలిండర్ల ధరను రూ.103 పెంచారు. దీంతో ఢిల్లీలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.1796.50కు చేరింది. ఇక హైదరాబాద్ లో రూ.2024.5గా ఉంది. అయితే 14.2 కిలోల ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరలో ఆయా కంపెనీలు ఎలాంటి మార్పు చేయలేదు. ప్రస్తుతం డొమెస్టిక్ సిలిండర్ రూ.918.50కి విక్రయిస్తున్నారు. అంతకుముందు ప్రభుత్వం ఈ సిలిండర్ ధరను రూ.200 తగ్గించింది. కాగా గ్యాస్ సిలిండర్ ధరలు అంతర్జాతీయ ముడి చమురు రేట్లపై ఆధారపడి ఉంటుంది. ఈ ధరలను ప్రతి నెల ఒకటో తారీఖున మారుస్తుంటారు. మరోవైపు ఈ రోజు పెట్రోల్, డీజిల్ ధరలు వరుసగా 5పైసలు, 4పైసల చొప్పున తగ్గాయి. విజయవాడలో ఈ రోజు లీటర్ పెట్రోల్ ధర రూ. 111.87 గాను, లీటర్ డీజిల్ రూ.99.61 గా ఉంది. హైదరాబాద్ లో ఈ రోజు లీటర్ పెట్రోల్ ధర రూ. 109.66 గాను, లీటర్ డీజిల్ ధర రూ. 97.82 గా ఉంది, నిన్న నమోదైన ధరలతో పోల్చితే ఇవాళ హైదరాబాద్ లో పెట్రోల్, డీజిల్ ధరలలో ఎలాంటి తేడా లేదు. వాహన వినియోగదారులకు కాస్త ఉపశమనం కలిగింది. నవంబర్ 30తో పోలిస్తే.. పెట్రోల్, డీజిల్ ధరలు వరుసగా 5పైసలు, 4పైసల చొప్పున తగ్గాయి. విజయవాడలో ఈ రోజు లీటర్ పెట్రోల్ ధర రూ. 111.87 గాను, లీటర్ డీజిల్ రూ.99.61 గా ఉంది. హైదరాబాద్ సిటీలో ఈ రోజు లీటర్ పెట్రోల్ ధర రూ. 109.66 గాను, లీటర్ డీజిల్ ధర రూ. 97.82 గా ఉంది, నిన్న నమోదైన ధరలతో పోల్చితే ఇవాళ హైదరాబాద్ లో పెట్రోల్, డీజిల్ ధరలలో ఎలాంటి తేడా లేదు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ రోజు లీటరు పెట్రోల్ ధర రూ. 96.72 గాను, లీటర్ డీజిల్ ధర రూ. 89.62 గా నమోదైంది, దేశ ఆర్థిక రాజధాని ముంబై నగరంలో నేడు లీటర్ పెట్రోల్ ధర రూ. 106.31గాను, అలాగే డీజిల్ ధర లీటర్ రూ. 94.27గా నమోదు కాగా.. నిన్నటి ధరలతో పోల్చితే ఈ రోజు కూడా పెట్రోల్, డీజిల్ ధరలలో ఎలాంటి వ్యత్యాసం లేదు.

## ప్రభుత్వ నిర్ణయాలపై కట్టడి

**ఇసికి ఫిర్యాదు చేయనున్న కాంగ్రెస్**

హైదరాబాద్,డిసెంబర్1(అక్షరంన్యూస్)

శనివారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్‌ను తెలంగాణ కాంగ్రెస్ నేతలు కలవనున్నారు. కేసీఆర్ ఓటమి భయంతో రైతుబంధు నిధులను ఇతర మార్గాలకు మళ్లిస్తున్నారని, కమిషన్ల కోసం రైతు బంధు నిధులు కాంట్రాక్టర్లకు ఇస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న అసైన్డ్‌మెంట్ భూములను ఇతరుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేసే పక్రియ జరుగుతుందని రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఓటమి భయంతో రైతు బంధు నిధులను ఇతర మార్గాలకు మళ్లిస్తున్నారు. కమిషన్ల కోసం రైతు బంధు నిధులు కాంట్రాక్టర్లకు ఇస్తున్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న అసైన్డ్‌మెంట్ భూములను ఇతరుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేసే పక్రియ జరుగుతుంది. ప్రభుత్వ అన్ని లావాదేవీలపై నిఘా పెట్టాలని ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తాం. ప్రభుత్వ లావాదేవీలపై విజిలెన్స్ నిఘా పెట్టాలని, ఇటు హైదరాబాద్‌లో అటు ఢిల్లీలో ఎన్నికల సంఘం, ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం.' అని రేవంత్ రెడ్డి అన్నారు.

# ఎపి పోలీసులపై సాగర్‌లో కేసు

- **అర్ధరాత్రి సిసి కెమెరాల విధ్వంసం..**
- **అక్రమంగా తెలంగాణ భూభాగంలోకి రాక**

నల్గొండ,డిసెంబర్1అక్షరంన్యూస్)

: నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ వద్ద హైటెన్షన్ కొనసాగుతోంది. ముళ్లకంచెల నడుమ సాగర్ డ్యాంపై పోలీసులు పహారా కాస్తున్నారు. కాగా ఏపీ పోలీసులపై నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఏపీ పోలీసులు అనుమతి లేకుండా నాగార్జునసాగర్ డ్యామ్‌పైకి వచ్చి కుడి కాల్వకు నీటిని విడుదల చేశారని తెలంగాణ ఎస్పీఎఫ్ పోలీసులు, తెలంగాణ నీటి పారుదల శాఖ అధికారులు నాగార్జునసాగర్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. అర్ధరాత్రి సీసీ కెమెరాలు ధ్వంసం చేశారని ఫిర్యాదులో అధికారులు తెలిపారు. దీంతో ఏపీ పోలీసులపై కేసు నమోదు చేశారు.నాగార్జున సాగర్ విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏపీ పోలీసులపై ఈ కేసు నమోదు చేశారు. ఎ-1గా ఏపీ పోలీస్ ఫోర్స్‌ను పేర్కొంటూ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తెలంగాణ భూభాగంలోకి దౌర్జన్యంగా చొచ్చుకువచ్చారని తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ ఫోర్స్ ఫిర్యాదు చేసింది. 500 మంది సాయుధ బలగాలతో.. సాగర్ డ్యామ్‌పైకి ఏపీ పోలీసులు వచ్చారని ఫిర్యాదులో తెలిపారు. ప్రధాన డ్యామ్‌లోని 13 నుంచి 26 గేట్ల వరకూ ఆస్తుల ధ్వంసానికి పాల్పడ్డారని చెప్పారు. కుడికాలువ 5వ గేటు నుంచి కృష్ణా బోర్డు నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నీళ్లు వదిలారని ఫిర్యాదులో వెల్లడించారు. ఏపీకి నీటిని అక్రమంగా వదిలారని విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 447, 427 సెక్షన్ల కింద తెలంగాణ ఎస్పీఎఫ్ పోలీసులు, తెలంగాణ నీటి పారుదల శాఖ అధికారులు కేసు నమోదు చేశారు

## దొంగ సర్వేలతో ప్రజల్లో అయోమయం

**కాంగ్రెస్ నేతలపై మంత్రి గౌడ్ మండిపాటు**

మహబూబ్‌నగర్,డిసెంబర్1(అక్షరంన్యూస్)

కాంగ్రెస్ దొంగసర్వేలు, దొంగ హామీలతో ప్రజలను అయోమ యానికి గురిచేస్తున్నారని కాంగ్రెస్ నేతలపై మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శలు గుప్పించారు. ఎగ్జిట్ పోల్స్ అన్ని బూటకమని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2018లో కూడా ఇలాగే హంగామా, హైపు చేశారు. కాంగ్రెస్ కుల రాజకీయాలు, బీజేపీ మత రాజకీయాలు చేశారు. నీచ, స్వార్ధ రాజకీయాలతో పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు. 3వ తేదీన తప్పకుండా కేసీఆర్ మూడవ సారి సీఎం కావటం ఖాయం. తొమ్మిదిన్న ఏళ్లలో చేసిన అభివృద్ధితో తాము గెలుస్తున్నాం. అన్ని వర్గాలకు మేలు చేసిన నేత కేసీఆర్. రేవంత్ రెడ్డి కుల రాజకీయాలతో ప్రజలను విడగొట్టాలని చూశారు. గెలిచిన ఎమ్మెల్యేలను హైదరాబాద్‌లో పెట్టుకోలేని స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉంది. డీకే శివకుమార్ చేతిలో రాష్ట్ర కాంగ్రెస్ నేతలు కీలుబొమ్మలుగా మారారు. ఈ రాష్ట్రానికి కేసీఆర్ పాలనే శ్రీరామ రక్ష. కేసీఆర్ లేని తెలంగాణను ఇక్కడి ప్రజలు ఊహించ లేరని అన్నారు. రాష్ట్రంలో హంగ్ వచ్చే పరిస్థితి లేదు. బీఆర్ఎస్ దే మూడోసారి విజయం తథ్యమని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

## జనగామలో నేనే గెలవబోతున్నా...

- **ఎవరికీ అనుమానాలు అక్కర్లేదు**
- **బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ధీమా**

జనగామ,డిసెంబర్1(అక్షరంన్యూస్)




చాలా గౌరవప్రదంగా బీఆర్ఎస్ పార్టీ గెలవబోతున్నదని, ఇందులో ఎవరికి కించిత్ అనుమానం కూడా లేదని జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ధీమాగా చెప్పారు. ఓటర్లను ప్రతిపక్షాలు ప్రలోభ పెట్టాలని, బెదిరించాలని చూసినా విచక్షణతో ఓటేశారు. ప్రచారంలో భాగంగా నేను ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తానని తెలిపారు. ఇతర జిల్లాల నుంచి మిత్రులు వచ్చి నా కోసం పని చేశారని వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. 45 రోజులుగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలంతా ఐక్యంగా పని చేశారు. ఎన్ని భేదాభిప్రాయాలు ఉన్నా పార్టీకి కట్టుబడి నిలబడ్డారు. ఐక్యంగా ఉండి జనగామలో బీఆర్ఎస్ ను గెలిపించుకోబోతున్నారని పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాత్రనక, పగలక పార్టీ కోసం పని చేసిన శ్రేణులకు శిరస్సు వంచి వందనం చేస్తున్నాను. ప్రణాళికబద్ధంగా ప్రచారం జరిగింది. 131 గ్రామాలు, రెండు పట్టణాలు, 8 మండల కేంద్రాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారన్నారు. పట్టణంలో మేధావులు, న్యాయవాదులు, డాక్టర్లు అంతా నా వైపు ఏకపక్షంగా ఉన్నారని స్పష్టం చేశారు. బీజేపీ తాడు బొంగరం లేని పార్టీ.. ఎన్నికల్లో చిల్లరగా ప్రవర్తించిందన్నారు. సీపీఎం నాయకులు గూండాల్లగా ప్రవర్తించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యలర్తలపై దాడి చేసిన వారిపై కేసులు పెట్టాం.. చర్యలు తీసుకునేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తాటికొండ రాజయ్య, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జము, మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, రైతుబంధు సమితి అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, నిమ్మతి మహేందర్ రెడ్డి, పసుల ఏబెల్, తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్‌రూమ్‌లకు చేరిన ఇవిఎంలు

- **మూడంచెల భద్రల కల్పన**

హైదరాబాద్,డిసెంబర్1అక్షరంన్యూస్)

తెలంగాణలో పోలింగ్ పక్రియ పూర్తైంది. ఓటర్లు అభ్యర్థుల భవితవ్యాన్ని ఈవీఎంల్లో నిక్షిప్తం చేశారు. ఇవిఎలను సురక్షితంగా స్ట్రాంగ్ రూమ్‌లకు చేర్చారు. అక్కడ మూడంచెల భద్రత కల్పించారు. డిసెంబర్ 3న ఆదివారం ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ పక్రియ ప్రారంభం కానుంది. ముందుగా పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ తర్వాత ఈవీఎంల కౌంటింగ్ చేపట్టనున్నారు. ఈ క్రమంలో కౌంటింగ్ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కేంద్రాల్లో కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేస్తున్నారు. హైదరాబాద్ సహా అన్ని జిల్లా కేంద్రాల్లోని పలు విద్యా సంస్థలు, కార్యాలయాల్లో లెక్కింపు కేంద్రాలు సిద్ధం చేస్తున్నారు. స్ట్రాంగ్ రూంల వద్ద పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశారు. ఈవీఎంలు భద్రపరిచిన గదుల వద్దకు ఎవరినీ అనుమతించడం లేదు. ఆయా ప్రాంతాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంది. ఓట్ల లెక్కింపు ప్రారంభమయ్యే వరకూ ఆయా గదుల వద్ద ఆంక్షలు విధించినట్లు అధికారులు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో గుంపులుగా తిరిగితే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## ఆగ్నేయ బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం

- **నేడు తుఫాన్‌గా మారే ఛాన్స్ ఉందన్న వాతావరణశాఖ**

విశాఖపట్టణం,డిసెంబర్1అక్షరంన్యూస్)

: ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడన ప్రభావంతో పశ్చిమ వాయవ్య దిశగా పయనిస్తూ వాయుగుండంగా బలపడింది. దీని ప్రభావంతో డిసెంబర్ 2వ తేదీన తుఫానుగా మారనుందని వాతావరణ శాఖ వెల్లడించింది. తుఫాను కారణంగా రానున్న రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా ఏపీ, తమిళనాడులో భారీ నుంచి అతి భారీ వర్షాలు ముంచెత్తుతాయని ప్రకటించింది. ఈ తుఫానుకు మైచౌంగ్ గా నామకరణం చేశారు. డిసెంబర్ 4, 5వ తేదీనా ఏపీ తీరానికి సమీపంగా వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అది తీరం దాటే ప్రాంతంపై ఇంకా స్పష్టత రాలేదని తెలిపారు. సాధరణంగా ఈశాన్య రుతుపవనాల సీజన్‌లో ఏర్పడే తుపాన్లు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒడిశాలలో తీరం దాటుతాయని చెబుతున్నారు. వాతావరణ మార్పు కారణంగా ఈ సీజన్‌లో ఇప్పటికే రెండు తుఫాన్లు ఉత్తరదిశగా వెళ్లిపోయాయి. తమిళనాడు నుంచి ఏపీ వరకు సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండటం దీనికి ఒక కారణం అంటున్నారు వాతావరణ అధికారులు. ఃసెంబర్ 1 నుంచి మూడు రోజుల పాటు రాయలసీమ జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురవనున్నాయని ఐఎండీ అంచనా వేసింది. అల్పపీడనం కారణంగా కోస్తా ఆంధ్రలో 65.2 మిల్లీమీటర్ల నుంచి 204.4 మిల్లీమీటర్ల వరకూ వర్షపాతం నమోదు అవ్వచ్చని వాతావరణ శాఖ తెలిపింది. మత్స్యకారులు చేపలవేటకు వెళ్లొద్దని హెచ్చరించింది.

## పలు స్కూళ్లకు బాంబు బెదిరింపు మెయిల్స్

**గుర్తించే పనిలో పడ్డ పోలీసులు**

బెంగళూరు,డిసెంబర్1అక్షరంన్యూస్) బెంగళూరులో బెదరింపు మెయిల్స్ కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తు తెలియని మెయిల్ అడ్రస్ ల నుంచి బెంగళూరులోని 13 పాఠశాలలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. విషయాన్ని స్కూళ్ల యాజమాన్యాలు పోలీసులకు చేరవేశారు. భయంతో పిల్లలను ఇళ్లకు పంపించారు. ఆయా బడులకు చేరుకున్న పోలీసులు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా ఉన్న వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అయితే ఇప్పటి వరకు ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదని పోలీసులు వివరించారు. మెయిల్ పంపిన వ్యక్తులను గుర్తించే పనిలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. గతేడాది బెంగళూరులోని ఏడు పాఠశాలలకు ఇలాంటి బాంబు బెదిరింపులు కాల్స్ వచ్చినప్పటికీ అది బూటకమని తేలిందని పోలీసులు తెలిపారు.

## కృష్ణా జలాల వివాదం సుప్రీంకోర్టులో విచారణ

న్యూఢిల్లీ,డిసెంబర్1అక్షరంన్యూస్) సుప్రీంకోర్టులో కృష్ణా జలాల వివాదం కేసుపై శుక్రవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర జలశక్తి విజ్ఞప్తి మేరకు ఈ వివాదంపై కేసు విచారణను జనవరి 12కు కోర్టు వాయిదా వేసింది. అయితే, కృష్ణా ట్రిబ్యునల్‌కు నూతన విధి విధానాలు ఇవ్వడాన్ని ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ క్రమంలో విచారణ సందర్భంగా దీనిపై కౌంటర్ దాఖలు చేసేందుకు తమకు మరింత సమయం కేంద్ర జలశక్తిశాఖ న్యాయవాది.. సుప్రీంకోర్టును కోరారు. దీంతో, విచారణను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం వాయిదా వేసింది. ఇదిలా ఉండగా.. ఏపీ, తెలంగాణ మధ్య కృష్ణా జలాలను పునః పంపిణీ చేయాలని ఇటీవల కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే.

## అందరికీ కృతజ్ఞతలు ..ఎంపీ నామ నాగేశ్వరరావు



ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 1 (అక్షరంన్యూస్)

ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి అహర్నిశలు శ్రమించి, మద్దతు తెలిపి, వెన్నుదన్నుగా నిలిచిన పార్టీ నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యకర్తలకు , అభిమానులకు, శ్రేయోభిలా షులకు , బీఆర్ఎస్ పక్షంగా ఉండి ఓట్లు వేసిన ప్రజలందరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ పక్షంగా ఉండి ఓట్లు వేసిన అన్నా తమ్ముళ్లు,అక్కా చెల్లెళ్ళు, ప్రజలందరికీ రుణ పడి ఉంటామని ఎంపీ నామ పేర్కొన్నారు.

## తుమ్మల నాగేశ్వరరావు ను కలిసిన మున్నూరుకాపు సంఘం నాయకులు...



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 1 (అక్షరంన్యూస్)

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగించుకున్న సందర్భంగా ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు ను శుక్రవారం మున్నూరుకాపు సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. తుమ్మలను కలిసిన వారిలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి శెట్టి రంగారావు,ఐఎన్టీయుసి జిల్లా అధ్యక్షులు,సంఘం జిల్లా నాయకులు కొత్త సీతారాములు,సీనియర్ నాయకులు పొదిలా రవికుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లూరి సోమనాథం, తాళ్లూరి హన్మంతరావు,సముద్రాల శ్రీనివాసరావు,సంపటి నరసింహారావు,గంగిశెట్టి శ్రీనివాసరావు, సముద్రాల సత్యం, చౌడపు నరసింహారావు, శీలంశెట్టి వేణు, సుదా నరసింహారావు,ప్రమోద్, మధు తదితరులు పాల్గొన్నారు.

## చాలాకాలం తరవాత ప్రశాంతంగా నిద్రపోయా

- **ఎగ్జిట్ పోల్స్ తిప్పితిప్పి చెబుతున్నాయి**
- **అసలు ఫలితాలు మాకు అనుకూలంగా ఉంటాయి**
- **మంత్రి కెటిఆర్ ట్వీట్**

హైదరాబాద్,డిసెంబర్1 అక్షరంన్యూస్)

చాలా కాలం తర్వాత రాత్రి కంటి నిండా నిద్రపోయానని తెలంగాణ మంత్రి కెటిఆర్ అన్నారు. ఈమేరకు కెటిఆర్ ట్వీట్ చేశారు. ' ఎగ్జిట్‌పోల్స్ ఫలితాల్లో అతిశయోక్తులు ఉన్నాయి. అసలైన ఫలితాలు మాకు శుభవార్తలు చెబుతాయి ' అని కెటిఆర్ పేర్కొన్నారు. గురువారం పోలింగ్ అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ 88 సీట్లు వస్తాయని భావించామని.. వేర్వేరు కారణాల వల్ల 70కి పైగా స్థానాల్లో తమ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. మంత్రి కేటీఆర్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటారన్న విషయం తెలిసిందే. శుక్రవారం ఆయన ఒక ఆసక్తికర ట్వీట్ చేశారు. చాలా రోజుల తర్వాత ప్రశాంతంగా నిద్రపోయానని ట్విటర్ వేదికగా కేటీఆర్ వెల్లడించారు. ఆ తరువాత ఎగ్జిట్‌పోల్స్‌పై కూడా స్పందించారు. అయితే ఎగ్జిట్‌పోల్స్ అనంతరం ఆయన చెప్పిన మాటనే తిప్పి తిప్పి చెబుతున్నారు. ఎగ్జిట్ పోల్స్ అనేవి పొలిటికల్ హీట్‌ను పెంచవచ్చు కానీ ఎగ్జాక్ట్ పోల్స్ మాత్రం పక్కాగా శుభవార్తను అందజేస్తాయని పేర్కొన్నారు.నిన్న పోలింగ్ ముగియగానే కొన్ని సర్వే సంస్థలు ఎగ్జిట్ పోల్స్‌ను విడుదల చేశాయి. అధికార పార్టీ అయితే ఈ ఎగ్జిట్ పోల్స్‌ను నమ్మడం లేదు. మంత్రి కేటీఆర్ 70కి పైగా స్థానాల్లో అధికారంలోకి వస్తామని ఇప్పటికీ చాలా నమ్మకంగా చెబుతున్నామన్నారు. రియల్ పోల్ రిజల్ట్ డిసెంబర్ 3న వస్తుంది కాబట్టి కార్యకర్తలు ఎవరూ కంగారపడవద్దని సూచిస్తున్నారు. డిసెంబర్ 3 న తప్పని తేలితే ఎగ్జిట్ పోల్స్ చేసినవారు ప్రజలకి క్షమాపణ చెబుతారా అని మరీ ప్రశ్నిస్తున్నారు.

## తెలంగాణలో హంగ్ వచ్చే పరిస్థితి లేదు

- **కెటిఆర్ , కవితలవి దింపుడు కల్లం ఆశలు**
- **సిపి నారాయణ సంచలన వ్యాఖ్యలు**

హైదరాబాద్,డిసెంబర్1 అక్షరంన్యూస్)

తెలంగాణలో హంగ్ ప్రభుత్వం రాదని... కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని సీపీఐ నేత నారాయణ ధీమా వ్యక్తం చేశారు.టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని శాసనసభాపక్ష నేతగా కేసీఆర్ ఆహ్వానించే పరిస్థితి రానుందన్నారు. ప్రశ్నిస్తున్నాడని ఒక్కపుడు కేసీఆర్... రేవంత్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయించారని.. అదే రేవంత్ రెడ్డికి స్వాగతం పలకడానికి కేసీఆర్ రెడీగా ఉండాలన్నారు. బీఆర్ఎస్ గెలుపుపై కేటీఆర్, కవితవి దింపుడు కల్లం ఆశలని ఆయన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సీపీఐ నేత నారాయణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ పదేళ్ళ పాటు సుస్థిరమైన ప్రభుత్వాన్ని కాంగ్రెస్ నడుపుతుంని తెలిపారు. కేసీఆర్ లాంటి నియంత కంటే.. ఐదేళ్ళల్లో ఐదుగురు ముఖ్యమంత్రులు మారినా పర్లేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ క్యాంపుకు పోవాల్సిన అవసరం లేదన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యం గెలవబోతోందని... అహంభావం ఓడిపోతుందని వెల్లడించారు. ఐదు గురు ముఖ్యమంత్రులు మారినా మంచిదే కానీ.. ఒక్క ముఖ్యమంత్రి ఉంటేనే ప్రమాదకరమన్నారు. కొత్తగూడెంలో సీపీఐ విజయం సాధిస్తుందని నారాయణ ధీమా వ్యక్తం చేశారు.

## బాలికపై యువకుడి అత్యాచారం

- **పోలీసులకు ఫిర్యాదుతో నిందితుడి అరెస్ట్**

హైదరాబాద్,డిసెంబర్1( అక్షరంన్యూస్)

తొమ్మిదేళ్ల బాలికపై సాయి(23) అనే యువకుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న కూతుర్ని అడగ్గా అసలు విషయం బయటకు వచ్చింది. విషయం తెలిసి బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెండు రోజులు స్కూళ్లకి సెలవు ప్రకటించడంతో మైనర్ బాలిక ఇంట్లోనే ఉంటోంది. సాయి అనే యువకుడు పలుమార్లు లైంగిక దాడికి పాల్పడినట్లు మైనర్ బాలిక తల్లితో చెప్పింది. తల్లిదండ్రులకు చెబితే చంపుతానని సాయి సదరు మైనర్ బాలికను బెదిరించినట్టుగా తెలుస్తోంది. అనంతరం పోలీసులకు తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. సాయిని అరెస్టు చేసి పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

# శ్రీవారిని దర్శించుకున్న చంద్రబాబు

**భార్య భువనేశ్వరితో కలసి రాక**

**తన ఇష్టదైవం వెంకటేశ్వరుడని వెల్లడి**





తిరుమల,డిసెంబర్1( (అక్షరంన్యూస్)

మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు తిరుమల శ్రీనివాసుడిని దర్శించుకున్నారు. భార్య భువనేశ్వరితో కలిసి ఉదయం స్వామి సేవలో పాల్గొన్నారు. వైకుంఠం కాంప్లెక్స్ వద్ద అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో చంద్రబాబుకు ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందించారు. చంద్రబాబుతోపాటు పలువురు టీడీపీ నేతలు కూడా తిరుమలేశుడిని దర్శించుకున్నారు. తాను వేంకటేశ్వర స్వామి పాదాల చెంత పుట్టానని... అంచెలంచెలుగా ఎదిగి ప్రజాసేవకు అంకితం అయ్యాను అన్నారు చంద్రబాబు. వెంకటేశ్వర స్వామి తమ ఇంటి దైవం, ఎప్పుడూ ఆయన్ని ప్రార్థించి ఏ కార్యక్రమంమైనా ప్రారంభిస్తామన్నారు. 2003 బ్రహ్మోత్సవాల్లో దేవుడికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు వచ్చిన సమయంలో అలిపిరి వద్ద 24 క్లైమోర్ మైన్స్ దాడి చేశారని గుర్తు చేశారు. ఆ టైంలో సాక్షాత్తు శ్రీ వేంకటేశ్వరస్వామి ప్రాణభిక్ష పెట్టాడని అభిప్రాయపడ్డారు. మొన్న నాకు కష్టం వచ్చినప్పుడు వేంకటేశ్వర స్వామికి మొక్కుకున్నానని అందుకే ఆయన దర్శనం చేసుకున్న తర్వాతే వేరే కార్యక్రమం చేస్తానని చెప్పానని అన్నారు. ఆ మొక్కును ఇవాళ తీర్చుకున్నట్టు పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని ఎల్లప్పుడూ తలచుకుంటూనే ఉంటానన్నారు. ఆయన్ను తలచుకున్న తర్వాతే ఏ పనికైనా శ్రీకారం చుడుతానని వెల్లడించారు. ధర్మాన్ని కాపాడాలని మాత్రమే ఆయన్ని కోరుకుంటానన్నారు. కలియుగంలో వెంకటేశ్వరుడి అవతారంలో పుట్టి, ధర్మాన్ని రక్షించేందుకు ఆయన రావడం జరిగిందని తెలిపారు. భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉండాలనేది తన కోరికని... భారతదేశంలో తెలుగుజాతి నెంబర్ వన్ జాతిగా ఉండాలనేది ఆకాంక్ష, దాని కోసమే పని చేస్తున్నానని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రపంచంలోనే అత్యున్నత నాగరికత భారతదేశానిదని, అందులో తెలుగు ప్రజానికం ఎల్లప్పుడూ ముందు ఉంటుందన్నారు. నా ద్వారా ప్రజల సంకల్పం ముందుకు తీసుకుని వెళ్ళేందుకు శక్తిని ఇవ్వాలని స్వామిని ప్రార్థించానన్నారు. తాను కష్టాల్లో ఉన్న సమయంలో ప్రపంచంలో ఉండే ప్రజలంతా సంఘీభావం తెలిపారని వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. కొండపై రాజకీయాలు మాట్లాడనని స్పష్టం చేశారు. కొండపై గోవింద నామస్మరణ తప్ప వేరే ఏవీ కూడా పలకడానికి వీలేదని వివరించారు. అన్ని విషయాలు రాబోయే రోజుల్లో అందరికి తెలియజేస్తానన్నారు. 45 సంవత్సరాలుగా ప్రజల కోసం ఎప్పటికప్పుడు అధ్యాయనం చేస్తూ, ప్రజలకు సేవ చేస్తూ వచ్చానని వివరించారు. ఇప్పటికే భారతదేశానికి మంచి గుర్తింపు వచ్చింది, అందులో తెలుగువారు అగ్రస్థానంలో ఉన్నారన్నారు.

# మా హక్కులను మాత్రమే కాపాడుకున్నాం

- **చుక్కనీరు కూడా ఎక్కువగా తీసుకున్నది లేదు**
- **మేం తీసుకున్న చర్య చట్టబద్ధమైనదే**
- **నీటి పంచాయితీలకు చంద్రబాబు అసమర్థతే కారణం**
- **సాగర్ ఉద్రిక్తతలపై జలవనరుల మంత్రి అంబటి రాంబాబు**



అమరావతి,డిసెంబర్1 (అక్షరంన్యూస్)

నాగార్జునసాగర్ వద్ద గురువారం మేం చేసిన చర్య న్యాయమైనదని, ధర్మమైనది, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకునేదని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు సమర్థించుకున్నారు. ఇందులో తామేమీ తప్పు చేయలేదన్నారు. నాగార్జున సాగర్ వివాదంపై మంత్రి అంబటి రాంబాబు స్పందించారు. తాము తెలంగాణ భూభాగంలోకి వెళ్లలేదని చెప్పారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడాడుతూ..రాష్ట్ర విభజన సమయంలో సాగర్ గేట్లను సమంగా పంచారు. ఏపీ గేట్లను కూడా తెలంగాణ అధికారులే ఆపరేట్ చేస్తున్నారు. కుడి కాల్వ నిర్వహణ తెలంగాణ చేతుల్లోకి ఎందుకు వెళ్లిందో ఆలోచించాలి. ఏపీ భూభాగంలోనూ తెలంగాణ పోలీసుల చెక్‌పోస్టులు ఉన్నాయి. మేం తెలంగాణ వారి గేట్లు ఆపరేట్ చేయలేదు. తాగునీటి కోసం కూడా తెలంగాణ అనుమతి తీసుకోవాలా? 2వేల క్యూసెక్కులు తాగునీటి కోసం విడుదల చేశాం.తెలంగాణలో మా పార్టీ లేదు. అక్కడ ఏ పార్టీనీ గెలిపించాల్సిన అవసరం మాకు లేదు. మా నీటిని విడుదల చేసుకునే స్వేచ్ఛ మాకు కావాలి. శ్రీశైలం ఎడమ విద్యుత్ కేంద్రాన్ని తెలంగాణ వాడుకుంటోంది. పరిమితికి మించి విద్యుత్ ఉత్పత్తి చేస్తోంది. ఏపీ హక్కులను సాధించుకునే ప్రయత్నం చేస్తున్నాం. ఇప్పటికీ తెలంగాణ దయాదాక్షిణ్యాలపైనే మేం ఉన్నాం. తెలంగాణ వాటా మేం అడగం.. మా వాటా వదులుకోం. ఇకపై ఏపీ వాటా వినియోగంపై మేమే నిర్ణయం తీసుకుంటాం అని అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు. ఈ విషయంలో ప్రభుత్వ చర్య సరైనదేనని, తమ ప్రభుత్వం ఏ తప్పూ చేయలేదని స్పష్టం చేశారు. ఏపీ పోలీసులు చేసింది దండయాత్ర అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తమకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దేందుకు యత్నిస్తే అది దండయాత్ర ఎలా అవుతుందని ప్రశ్నించారు. తమకు రావాల్సిన నీటిని రైతుల పంటల కోసం విడుదల చేస్తే తప్పేంటని నిలదీశారు. 'తెలంగాణలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఆ ప్రభుత్వంతో సత్సంబంధాలు ఉంటాయి. తెలంగాణలో మా పార్టీ లేదు. మేము పోటీ చేయడం లేదు. అలాంటప్పుడు ఎవరినీ ఓడించాల్సిన అవసరం మాకు లేదు. మా వాటాకు మించి మేము ఒక్క నీటి బొట్టునూ వాడుకోం.' అని అంబటి స్పష్టం చేశారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టులో 13వ నెంబర్ గేట్ వరకూ భౌగోళికంగా ఏపీకే చెందుతాయని, వాటినే తాము స్వాధీనం చేసుకున్నట్లు మంత్రి అంబటి ప్రకటించారు. సమయానుగుణంగా వ్యూహాత్మక నిర్ణయం తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని, ఏపీ ప్రభుత్వ హక్కుల్ని కాపాడుకునేందుకే తమ నీటిని తాము వదులుకున్నట్లు చెప్పారు. 2015 ఫిబ్రవరి 12న 7 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేసేందుకు యత్నిస్తే తెలంగాణ ప్రభుత్వం అడ్డుకుందని, ఆ రోజు చంద్రబాబు అసమర్థత వల్లే సాగర్ భూ భాగాన్ని వదులుకున్నారని ఆరోపించారు. విభజన చట్టంలో కృష్ణా నదిని కూడా విభజించారని, నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నాయని, విడిపోయిన తర్వాత కూడా ఉమ్మడిగానే ఉన్నందున కెఆర్ఎంబిని ఏర్పాటు చేశారన్నారు. కెఆర్ఎంబి తాము నిర్వహిస్తామని కేంద్రం చెప్పినా తెలంగాణ అంగీకరించలేదని అంబటి వివరించారు. సాగర్ జలాల విషయంలో ఏపీ హక్కులకు భంగం కలిగేలా తెలంగాణ ప్రభుత్వం ప్రాజెక్టు మొత్తాన్ని స్వాధీనం చేసుకుని నిర్వహించడం వల్ల ఏపీ ప్రయోజనాలకు విఘాతం కలుగుతోందని అంబటి ఆగ్రహం వ్యక్తం చేశారు. విభజన చట్టం ప్రకారం ప్రాజెక్టు 26 గేట్లలో 13 గేట్ల బాధ్యత ఏపీకి ఉందని వివరించారు. అప్పటి చంద్రబాబు ప్రభుత్వ అసమర్థత వల్లే రైట్ కెనాల్ నిర్వహణ తెలంగాణ చేతుల్లోకి వెళ్లిందని విమర్శించారు. తెలంగాణ చెక్ పోస్టులు ఆంధ్రాలో ఎందుకున్నాయని ప్రశ్నించారు. చట్టంలో సమాన హక్కులు వచ్చిన ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వ పెత్తనం ఏంటని నిలదీశారు. సాగర్ విషయంలో ఏపీ పోలీసుల తీరును మంత్రి సమర్థించారు. వారు తమ భూభాగంలో ఉన్నారే తప్ప, తెలంగాణలోకి వెళ్లి స్వాధీనం చేసుకోలేదని స్పష్టం చేశారు. ఆంధ్రా భూభాగంలో ఆంధ్రా పోలీసులు వెళ్లడం తప్పెలా అవుతుందని, ఏపీ పోలీసులపై తెలంగాణ పోలీసులు నమోదు చేసిన కేసులు చెల్లవన్నారు. 'మేము వారితో ఘర్షణ పడలేదు. మా హక్కు సాధించుకున్నాం. ఈ విషయాన్ని తెలుగు ప్రజలందరూ గమనించాలి.' అని అంబటి పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో ఏపీకి 66 శాతం ఏపీకి, తెలంగాణకు 34 శాతం దక్కుతాయని, ఆంధ్రా వాటాకు మించి ఒక్క బొట్టునూ వాడుకోమని తేల్చిచెప్పారు. తెలంగాణ ప్రభుత్వం శ్రీశైలంలో ఎడమగట్టున ఉన్న విద్యుత్ కేంద్రాలను పూర్తి స్వేచ్ఛగా వాడుకుంటోందని అంబటి అన్నారు. తమ భూభాగంలో తమ కాల్వల గేట్లను తెరిపించుకోడానికి ఎవరి అనుమతి అవసరం లేదని స్పష్టం చేశారు. కృష్ణా బోర్డు సభ్యులకు కూడా తమ వాదనలు వినిపిస్తామని, ఇంతటి వివాదం జరగడానికి చంద్రబాబే కారణమని మండిపడ్డారు.

# భవిష్యత్తుకు బంగారు బాటవేస్తాం

**మనోధైర్యంతో ఉండండి...**

**జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీ రావు.**



విజయవాడ,డిసెంబర్1 అక్షరంన్యూస్

తల్లిదండ్రులను కోల్పోయిన మీరు అనాధులు కారని మీ అందరుకు మేము అండగా ఉండి భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తామని మనోధైర్యంతో ముందుకు వెళ్లి ఉన్నత విద్యాను అభ్యసించి ఉపాధి అవకాశాలను అందుకోవడం ద్వారా సమాజంలో ఉత్తమ పౌరులుగా జీవించేందుకు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఆనాధ చిన్నారులకు భరోసా అందించారు.ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బెంజ్ సర్కిల్ సమీపంలోగల వాసవ్య మహిళా మండలి నందు శుక్రవారం ఆనాధుల బాలలతో ఏర్పాటు చేసిన అల్పాహారం విందులో జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు పాల్గొన్ని చిన్నారులతో మమేకమైయ్యారు. చిన్నారులు తమ కుటుంబం గురించి చెప్పిన కొన్ని మాటలకు కలెక్టర్ చలించి పోయారు. బాలలతో ముచ్చటిస్తూ తల్లిదండ్రుల వివరాలు విద్యా వసతి గురించి అడిగి తెలుసుకుని మీరు ఆనాధులు కారని మేమందరం మీకు తల్లిదండ్రులమని మీ అలాన పాలన చూడవలసిన భాధ్యత మా పై ఉందన్నారు. మీరు మనోధైర్యంతో ముందడుగు వేసి మంచి విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత చదువులు చదివితే ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని ఎవరిపై ఆధారపడవలసిన అవసరం లేదని సమాజంలో అందరితో సమానంగా జీవించవచ్చునని చెబుతూ వారికి జీవితంపై భరోసా కల్పిస్తు మనోధైర్యాన్ని నింపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లైగింక జీవితంలో కొందరు తాత్కాలిక సుఖానికి లోనై అడ్డదారులు తొక్కడం ద్వారా ఎయిడ్స్ వ్యాధిని కొనితెచ్చుకుంటున్నారన్నారు. తద్వారా వారి జీవితాలను నాశనం చేసుకోవడమే కాక ప్రాణాలు కోల్పోయి బిడ్డలను ఆనాధులను చేయడం దురదృష్టకరమన్నారు. ఎయిడ్స్ మహమ్మారిని సమూలంగా రూపుమాపి ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో సుమారు 17 వేల మంది ఎయిడ్స్ వ్యాధికి గురి అయిన్నట్లు నివేధికలు తెలియజేస్తున్నాయన్నారు. సమాజానికి బయపడి కొంత మంది వ్యాధిగ్రస్తులు చికిత్స చేయించుకోవడంలేదన్నారు. వ్యాధి లక్షణాలు కలిగిన వారు పరీక్షలు నిర్వహించుకుని అవసరమైన మందులను పౌష్టికాహారాన్ని తీసుకుని వ్యాధిని నివారించుకోగలుగుతారన్నారు. వ్యాధిని అరికట్టేందుకు ప్రతీ ఒక్కరిలో అవగాహన కల్పించి కండోమ్స్ వాడకంపై చైతన్యవంతులు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఎయిడ్స్ వ్యాధి నివారణకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న విస్తృతంగా ప్రచార కారణంగా ఎయిడ్స్ వ్యాది పట్ల అవగాహన పెరిగిందని, తద్వారా ఎయిడ్స్ వ్యాధి బాధితుల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పట్టిందన్నారు. మనం సమాజం నుంచి ఎయిడ్స్ వ్యాధిని దూరం చేయాలే తప్ప వ్యాధిగ్రస్తులను కాదన్నారు. ఎయిడ్స్ వ్యాధికి గురైనా వారి చిన్నారులను వాసవ్య మహిళా మండలి ఆక్కున చేర్చుకుని ఆదరించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాడంలో చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. భవిష్యత్తులో సంతోషంగా జీవించేందుకు ఎటువంటి అవసరం ఉన్న తన దృష్టికి తీసుకురావాలని చిన్నారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డిల్లీరావు చిన్నారులతో కలిసి అల్పాహారాన్ని తీసుకున్నారు. వాసవ్య మహిళ మండలి కార్యదర్శి డా. జి రష్మి మాట్లాడుతూ ఆనాధ పిల్లలను చేరదీసి సంరక్షించే భాధ్యతను 2003 సంవత్సరంలో చేపట్టడం జరిగిందని 2006 సంవత్సరంలో బిల్ క్లింటన్ పౌండెషన్ ఏర్పాటు చేసి ఇప్పటి వరకు దాదాపు 2,500లకు పైగా ఆనాధ పిల్లలను చేరదీసి వసతి, భోజన సౌకర్యం కల్పించడంతో పాటు ఉన్నత విద్యాను అందించామని, తద్వారా అనేక మంది ఉద్యోగాలు అవకాశాలు పొందారన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి బారిన పడిన వారికి ఉచిత మందులను, పౌష్టికాహారాన్ని అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రస్తుతం 80 మంది ఆడపిల్లలకు ఆశ్రయం కల్పిస్తున్నామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డా. జి. సమరం, వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డా. బి కీర్తి, కార్యదర్శి జి. రష్మి, మెడికల్ డైరెక్టర్ డా.పి. దీక్ష, గోర సైన్స్ సెంటర్ డైరెక్టర్ జి. నియంత, ఎమిక్యూర్ ఫార్మా లిమిటెడ్ ప్రతినిధి మల్లికార్జునరావు, వాసవ్య మహిళా మండలి ప్రతినిధులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ నీటి విడుదల ఆపండి

**సాగర్ కెనాల్ వద్ద ఉద్రిక్తలు తొలగించాలి**

**ఎపి ప్రభుత్వానికి కృష్ణా రివర్ బోర్డు మేనేజ్‌మెంట్ ఆదేశాలు**

నల్గొండ,డిసెంబర్1 అక్షరంన్యూస్

నాగార్జున సాగర్ రైట్ కెనాల్‌కు తక్షణమే నీటి విడుదలను ఆపేయాలని కృష్ణా రివర్ బోర్డు మేనేజ్‌మెంట్ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు తెలంగాణ నుంచి తమకు ఫిర్యాదు అందిందని తెలిపింది. అక్కడ ఉద్రిక్తతలు తేవద్దని ఎపికి సూచించింది. సాగర్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు 15 టీఎంసీల నీటి విడుదలకు ఒప్పందం కుదిరింది. అక్టోబర్ 10 నుంచి 20వ తేదీ వరకు ఐదు టీఎంసీలు, జనవరి 8 నుంచి 18 వరకు ఐదు టీఎంసీలు,ఏప్రిల్ 8 నుంచి 24వ తేదీ వరకు ఐదు టీఎంసీలు వాడుకునే విధంగా ఇరు రాష్ట్రాలు ఒప్పందం చేసుకున్నాయి. 2014 నుంచి శ్రీశైలం డ్యాం ఏపీ ప్రభుత్వం ఆధీనంలో, నాగార్జునసాగర్ తెలంగాణ ప్రభుత్వం ఆధీనంలో ఉన్నాయని గుర్తుచేసింది. రెండు జలాశయాల్లో నీటి పంపిణీని కేఆర్ఎంబీ పర్యవేక్షిస్తున్నదని, రెండు జలాశయాల నిర్వహణ బాధ్యతలను కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు అప్పగించేందుకు ఇప్పటికే ఇరు రాష్ట్రాలు సూత్రప్రాయంగా అంగీకరించాయని గుర్తుచేసింది. ఇందుకు ఆపరేషన్ ప్రొటోకాల్ రూపొందించే దిశగా చర్చలు కొనసాగుతున్నాయని, అప్పటివరకు ప్రాజెక్టుల నిర్వహణపై యథాతథస్థితిని కొనసాగించాల్సి ఉన్నదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. అయినప్పటికీ ఏపీ ప్రభుత్వం గతంలో కూడా నాగార్జునసాగర్ డ్యామ్‌ను సైతం ఆక్రమించడానికి యత్నించిందని గుర్తుచేసింది. తాజాగా తెలంగాణ ఎన్నికల్లో నిమగ్నమై ఉండగా, ఇదే అదునుగా బుధవారం అర్ధరాత్రి 100 మంది సాయుధ పోలీసులను దింపి డ్యామ్‌ను అక్రమించేందుకు యత్నించిందని, 13వ గేట్ వద్ద ముళ్ల కంచెను ఏర్పాటు చేసిందని, అక్కడ ఉన్న సీసీ కెమెరాలను ధ్వంసం చేసిందని తెలిపింది. ఇది అప్రజాస్వామికమని పేర్కొన్నది. కుడి కాలువ ద్వారా అక్రమంగా నీటిని తరలించుకుపోతున్నదని మండిపడింది. దీనిపై కేఆర్ఎంబీ వెంటనే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేసింది. దౌర్జన్యపూరితంగా ఏపీ చేపట్టిన నీటి తరలింపును ఆపాలని, డ్యామ్ ఆక్రమణను తొలగించి పూర్వపుస్థితిని పునరుద్ధరించి మొత్తం డ్యామ్ కంట్రోల్‌ను తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించాలని విజ్ఞప్తి చేసింది. డ్యాంను కంట్రోల్‌లోకి తీసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నది. ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్‌కు సహకరించడానికి ఈఎన్సీ హరిరాం, చీఫ్ ఇంజినీర్ ధర్మతోపాటు పలువురు సీనియర్ ఇంజినీర్లను డ్యామ్ వద్దకు పంపించింది.

# అధికారంలోకి వచ్చాక అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం

**లోకేశ్‌ను కలిసి సమస్యలు తెలిపిన బాధులు**

**దివ్యాంగుల చట్టం అమలుకు చర్య తీసుకుంటామని హామీ**

**తూర్పులో కొనసాగిన లోకేశ్ యువగళం యాత్ర**



కాకినాడ,డిసెంబర్1( అక్షరంన్యూస్

: టీడీపీ అధికారంలోకి వచ్చాక చట్టపరిధిలో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయంచేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. టీడీపీ యువనేత నారా లోకేష్‌ను అగ్రిగోల్డ్ బాధితులు కలిశారు. అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలపై లోకేష్ స్పందిస్తూ సీఎం జగన్‌పై విమర్శలు గుప్పించారు. 'మాటతప్పడం, మడమ తిప్పడం జగన్మోహన్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య. అగ్రిగోల్డ్ బాధితులకు ఇప్పటికీ న్యాయం జరగకపోవడం దురదృష్టకరం. లోకేష్ యువగళం పాదయాత్ర తూర్పుగోదావరి జిల్లాలో కొనసాగుతోంది. పాదయాత్రలో భాగంగా కాకినాడలో లోకేష్‌ను దివ్యాంగుల జేఏసీ ప్రతినిధులు కలిసి సమస్యలు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. జగన్ అధికారంలోకి వచ్చాక విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారన్నారు. దివ్యాంగులపై కనీసం మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గత నాలుగున్నరేళ్లలో ఒక్కరికి కూడా మూడు చక్రాల మోటార్ సైకిల్, పనిముట్లు ఇవ్వలేదన్నారు. స్వయం ఉపాధికి సంబంధించిన సబ్సిడీ లోన్లు మంజూరు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక దివ్యాంగుల హక్కుల చట్టం అమలుకు చర్యలు తీసుకుంటామన్నారు. దివ్యాంగులకు విదేశీవిద్య, చంద్రన్న పెళ్లికానుక అమలు చేస్తామన్నారు. దివ్యాంగులపై దాడులకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని లోకేష్ హెచ్చరించారు. పాదయాత్రలో భాగంగా కాకినాడలో లోకేష్‌ను దివ్యాంగుల జేఏసీ ప్రతినిధులు కలిసి సమస్యలు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. జగన్ అధికారంలోకి వచ్చాక విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారన్నారు. దివ్యాంగులపై కనీసం మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గత నాలుగున్నరేళ్లలో ఒక్కరికి కూడా మూడు చక్రాల మోటార్ సైకిల్, పనిముట్లు ఇవ్వలేదన్నారు. స్వయం ఉపాధికి సంబంధించిన సబ్సిడీ లోన్లు మంజూరు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక దివ్యాంగుల హక్కుల చట్టం అమలుకు చర్యలు తీసుకుంటామన్నారు. దివ్యాంగులకు విదేశీవిద్య, చంద్రన్న పెళ్లికానుక అమలు చేస్తామన్నారు. దివ్యాంగులపై దాడులకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని లోకేష్ హెచ్చరించారు.

## అమెరికాలో వైసిపి నేత సత్తారు రాక్షసకాండ

- **చదువు పేరుతో యువకుడికి చిత్రహింసలు**
- **పనిచేయించుకుంటూ అరాచకం**
- **పక్కవారి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు**
- **యువకుడిని విడిపించి..సత్తారు వెంకటేశ్ అరెస్ట్**

విజయవాడ,డిసెంబర్1 అక్షరంన్యూస్

ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ఆర్‌సీపీ నేతగా చెలామణి అవుతున్న సత్తారు వెంకటేష్ రెడ్డి అనే వ్యక్తిని అమెరికాలో సెయింట్ లూయిస్ పోలీసులు అరెస్ట్ చేశారు. అమెరికాలో హ్యూమన్ ట్రాఫికింగ్ చేయడం సహా అనేక నేరాల కింద కేసు నమోదు చేశారు. ఇరవై ఏళ్ల యువకుడ్ని చదువు పేరుతో అమెరికాకు తీసుకు వచ్చి ఇంట్లో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నాడు. చెప్పిన మాట వినకపోతే ఇష్టం వచ్చినట్లుగా దాడి చేస్తున్నాడు. పీవీసీ పైపులతో కొడుతున్నారు. రోజుకు కనీసం మూడు గంటలుకూడా నిద్రపోనీయకుండా పని చేయించుకుంటూ? పదే పదే హింహిస్తూండటంతో ఆ ఇరవై ఏళ్ల యువకుడు పూర్తిగా బలహీనపడ్డాడు. ఇతని పరిస్థితి చూసిన ఇరుగుపొరుగు వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సత్తారు వెంకటేష్ రెడ్డితో పాటు మరో ఇద్దర్ని అరెస్టు చేశారు. బాధితుడ్ని ఆస్పత్రికి తరలించారు. సెయింట్ చార్లెస్ కౌంటిలోని ఓ ఇంట్లో యువకుడ్ని హింహిస్తున్నారని పోలీసులకు సమాచారం రావడంతో ఆ ఇంటికి వెళ్లారు. ఆ ఇంట్లో వాళ్లు పోలీసుల్ని లోపలికి మొదట అనుమతించలేదు. తర్వాత పోలీసులు బలవంతంగా వెళ్లి చూడటంతో ఓ యువకుడు దయనీయ స్థితిలో ఉన్నాడు. దీంతో అతన్ని ఆస్పత్రికి తరలించి ఆ ఇంట్లో ఉన్న ఇద్దరు తెలుగు యువకుల్ని అరెస్టు చేశారు. పెనుమచ్చ శ్రబన్, పెన్మత్స నిఖిల్ అనే వారిని అరెస్టు చేశారు. బాధితుడ్ని హింసిస్తున్న అసలు వ్యక్తి సత్తారు వెంకటేష్ రెడ్డి అని గుర్తించి అతడ్ని వెరే ఇంట్లో అరెస్టు చేశారు. ముగ్గుర్నీ జైలుకు తరలించారు. బాధిత యువకుడ్ని చదువు పేరుతో అమెరికాకు తీసుకు వచ్చి వెట్టి చారికి చేయిస్తున్నాడు సత్తారు వెంకటేష్ రెడ్డి. అన్ని రకాల పనులను చేయించుకునేవాడు. మూడుగంటల కన్నా ఎక్కువ నిద్రపోనిచ్చేవాడు కాదని పోలీసులు ప్రకటించారు. సరైన తిండి పెట్టేవాడు కాదు. కటిక నేల మీద పడుకోమని చెప్పేవాడు. తనపై ఎప్పుడూ సీసీ కెమెరా నిఘా పెట్టి ప్రతి పనిలోనూ తప్పును వెదికి దండించేవాడని పోలీసులు తెలిపారు. అయితే ఆ యువకుడికి అమెరికాలో ఎవరూ తెలియదు. చివరికి ఓ పొరుగు వ్యక్తి పరిస్థితిని గమనించాడు. ఏమైనా సాయం కావాలంటే చెప్పాలని తన ఫోన్ నెంబర్ ఇచ్చాడు. తనను ఇలా హింహిస్తున్నారని చెప్పడంతో ఆ పొరుగు వ్యక్తి పోలీసులకు సమాచారం ఇచ్చి బాధితుడ్ని కాపాడారు. నిందితులు ముగ్గుర్ని అరెస్టు చేసి జైలుకు పంపారు. వీరిపై హ్యూమన్ ట్రాఫికింగ్ తో పాటు , బానిసత్వం చేయించుకునేందుకు అక్రమ రవణా, దాడిచేయడం, కిడ్నాప్ చేయడం, గృహ హింస, క్రిమినల్ చర్య వంటి అభియోగాల కింద కేసు నమోదు చేసి జైల్లో వేశారు.

## ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కార్పోరేట్ వైద్యం అందిస్తున్నాం..

- **అవగాహన కల్పించేలా ఇంటింటికి ప్రచారం..**
- **పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చర్యలు**
- **జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు.**

విజయవాడ,డిసెంబర్1అక్షరంన్యూస్

నిరుపేదకు కార్పోరేట్ వైద్య సహాయాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం పై రూపొందించిన కరపత్రాలను ప్రతి ఇంటికి పంపిణీ చేసి ప్రజలు పథకాన్ని సద్విని యోగం చేసుకునేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు తెలిపారు. "వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ" ఆధ్వర్యంలో రూపొందించిన "డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్య పొందటం ఎలా" కర పత్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు నగరంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేద బలహీన వర్గాల వారికి నాణ్యతతో కూడిన మెరుగైన కార్పోరేట్ వైద్య సహాయం అందించాలనే లక్ష్యంతో డా. వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. జిల్లాలో 49 ప్రైవేట్ కార్పోరేట్ ఆసుపత్రులతో పాటు గ్రామీణ పట్టణ హెల్త్ క్లినిక్‌లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ఏరియా ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జనరల్ ఆసుపత్రులలో 3,257 వైద్య సేవలను పేదలకు ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సహకారాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంపై పూర్తి అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను ప్రతి ఇంటికి పంపిణీ చేసి ప్రజలను చైతన్యవంతులు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు వైద్య సహాయం పొందెందుకు ఆసుపత్రులో ప్రవేశించి ఆరోగ్య మిత్రను కలిసి రిజిస్ట్రేషన్ ప్రక్రియ నుండి డాక్టర్, నర్సింగ్ సేవలు, వైద్య పరీక్షలు, ఉచిత పరీక్షలు, శస్త్రచికిత్సలు, అల్పాహారం, భోజనం వంటి సదుపాయాలను వినియోగించుకోవడంతో పాటు చికిత్స అనంతరం తిరిగి ఇంటికి చేరే వరకు అయ్యే ఖర్చును, ఆరోగ్య ఆసరా సేవలకు అయ్యే ఖర్చును పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందనే సమాచారాన్ని ప్రజలకు తెలియచెప్పాలన్నారు. ఆరోగ్యశ్రీ కింద పొందిన చికిత్సలు నిర్వహించిన వైద్య పరీక్షలు, ప్రభుత్వం ద్వారా నెట్ వర్క్ ఆసుపత్రికి జమ చేసిన మొత్తం వివరాలను వైఎస్సార్ ఆరోగ్యశ్రీ యాప్ ద్వారా పొందుపరిచిన సమాచారాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవచ్చుననే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ పథకం సేవలు సంతృప్తి కరంగా లేకపోతే 104 ద్వారా ఫిర్యాధు చేసి తక్షణమే పరిష్కరించుకునే అవకాశంపై, ఆసుపత్రులలో ఆరోగ్యమిత్ర గాని, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది గాని డబ్బులు అడిగితే 14400 నెంబర్‌కు ఫిర్యాదు చేసే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్న సమాచారాన్ని కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించాలని జిల్లా కలెక్టర్ డిల్లీరావు, జిల్లా వైద్యాధికారులు, సిబ్బందికి సూచించారు. కరపత్రం విడుదల కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, డియంఅండ్ హెచ్‌వో డా. యం సుహాసిని, డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేట్ జె. సుమన్, కనకదుర్గఅమ్మవారి దేవస్థానం ఈఓ రామరావు, టీమ్ లీడర్లు టి. రవి కుమార్, ఐ అశ్విని, పి. శివరామప్రసాద్, సిహెచ్ శ్యామ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బోటులో పేలిన సిలిండర్

**మంటల నుంచి బయటపడ్డ మత్స్యకారులు**

కాకినాడ,డిసెంబర్1(అక్షరంన్యూస్

: కాకినాడ తీరంలో జరిగిన అగ్నిప్రమాదం వల్ల పెను ప్రాణనష్టం తప్పింది. రెస్క్యూటీం సకాలంలో స్పందించి రక్షణ చర్యలు తీసుకోవడంతో 11 మంది ప్రాణాలతో ఒడ్డుకు చేరుకున్నారు. కాకినాడ తీరం నుంచి బోటులో 11 మంది సభ్యులు గల మత్స్యకారులు చేపల వేటకు సముద్రంలోకి వెళ్లారు. తమ వెంట భోజన అవసరాలకు సరిపడే నిత్యావసరాలతో పాటు గ్యాస్ సిలిండర్‌ను వెంట తీసుకెళ్లారు. వంట చేసుకుని భోజనం చేసుకుని తిరిగి వస్తుండగా ఒక్కసారిగా సిలిండర్ పేలి మంటలు వ్యాపించాయి. వారి వద్ద ఉన్న సెల్ ఫోన్ సహాయంతో జరిగిన ఘటనను కోస్టుగార్డ్ సిబ్బందికి సహాయం అందజేశారు. స్పందించిన సిబ్బంది మరో బోటు సహాయంతో ఘటన స్థలానికి చేరుకుని 11 మంది మత్స్యకారులను సురక్షితంగా కాపాడి తీరానికి చేర్చారు.

# ఎపిలో కరువు విలయతాండవం

**చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలం**

**గవర్నర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చిన కాంగ్రెస్ నేతలు**

హైదరాబాద్,డిసెంబర్1(అక్షరంన్యూస్)

రాష్ట్రంలో కరువు కాటకాలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆరోపించారు. గవర్నర్ స్వయంగా జోక్యం చేసుకుని రైతును ఆదుకోవాలని అన్నారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను ఏపీ కాంగ్రెస్ నేతలు కలిశారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు, ప్రభుత్వ వైఫల్యాలపై గవర్నర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం గిడుగు రుద్రరాజు మీడియాతో మాట్లాడుతూ..687 మండలాల్లో కరువు ఉందని నివేదికలు చెబుతున్నా.. ప్రభుత్వం కొన్ని ప్రాంతాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించిందన్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో కరువు పరిస్థితులు ఎక్కువగా ఉన్నాయి. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం స్పందించడం లేదు. పల్నాడు, కర్నూలులో రైతులు ఆత్మహత్య చేసుకున్న ప్రభుత్వం పట్టించుకోలేదు. ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలను రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. కరువు కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలి. కౌలు రైతులను కూడా ప్రభుత్వం ఆదుకోవాలి. ఉపాధి లేక సొంతిల్లు నుంచి వలస పోతున్నారు. నీళ్ల సమస్యను సామరస్యంగా పరిష్కరించు కోవాలి. విభజన హామీల విషయంలో షెడ్యూల్ ప్రకారం నీటి కేటాయింపులు చేపట్టాలి. పోలింగ్ జరిగే రోజున ఇటువంటి గొడవలు చేయడం దురదృష్టకరం. పోలింగ్ రోజున డైవర్ట్ చేయడానికి నీటి పంపకాల పేరుతో ఏమి చేసినా ప్రజల చూస్తూ ఊరుకోరని తెలిపారు.

## అన్నిరంగాల్లో యూపి అగ్రగామి

**డబుల్ ఇంజిన్ సర్కార్‌తో దూకుడు**

**అసెంబ్లీలో వెల్లడించిన సిఎం యోగి**

లక్నో,డిసెంబర్1(అక్షరంన్యూస్)

ఉత్తరప్రదేశ్ అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నడుస్తోందని సిఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వం సక్రమంగా పనిచేస్తోందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్దేశకత్వరలో రాష్ట్రంపై ఉన్న అభిప్రాయంలో మార్పు వచ్చిందని, ఈరోజు ప్రజలంతా యూపీని ఎంతో గౌరవంతో చూస్తున్నారని ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్ అన్నారు. అసెంబ్లీలో శుక్రవారంనాడు ఆయన మాట్లాడుతూ, గతంలో అధికారంలో ఉన్న వారు అసెంబ్లీలో తప్పుడు లెక్కలు చూపించేవారని, వారి తప్పుదాలను ప్రజలు మరిచిపోరని చురకలు అంటించారు. గతంలో సమాజ్‌వాదీ పార్టీ ప్రభుత్వం నాలుగు సార్లు అధికారంలో ఉంది. ఇవాళ యూపీ ప్రజల దృక్పథం మారింది. ఇది.. న్యూ ఇండియాకు న్యూ ఉత్తరప్రదేశ్. మన రాష్ట్రం ఆర్థిక ప్రగతి సాధిస్తుంటే అది విపక్ష సభ్యులకు కూడా సంతోషదాయకం కావాలని సీఎం అన్నారు. 2016-17లో ఉత్తరప్రదేశ్ జీఎస్‌డీపీ సుమారు రూ.13 లక్షల కోట్లు ఉండేదని, ఇవాళ 2023-24లో రూ.24.5 లక్షల కోట్లు ఉందని, రాష్ట్ర బ్జడెట్ కూడా పెరిగిందని చెప్పారు. దేశ మొత్తం జనాభాలో 16 శాతం మంది రాష్ట్రంలో నివసిస్తున్నారని, 2017 నుంచి యావరేజ్ బ్జడెట్ రెట్టింపు అయిందని చెప్పారు. ఇదే తరహా బ్జడెట్‌తో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని యోగి ఆదిత్యానాథ్ చెప్పారు.

## మహిళా వ్యాపారికి మున్సిపల్ సిబ్బంది వేధింపులు

గుంటూరు,డిసెంబర్1(అక్షరంన్యూస్)

తెనాలిలో మున్సిపల్ సిబ్బంది వేధింపులతో ఓ మహిళ రోడ్డున పడింది. నాదెండ్ల లక్ష్మీ అనే చిరు వ్యాపారి కుటుంబంపై మున్సిపల్ సిబ్బంది వేధింపులకు పాల్పడింది. గత పదేళ్లుగా లక్ష్మి రోడ్డు ప్రక్కన టిఫిన్ బండి నడుపుకుంటోంది. దాని మీదే జీవనోపాధి పొందుతోంది. తాజాగా బండి తీసేయాలని లక్ష్మిపై మున్సిపల్ సిబ్బంది ఒత్తిడి తీసుకొస్తోంది. ఈ నేపథ్యంలో టిఫిన్ బండిని బలవంతంగా తొలగించేశారు. వైసీపీ నేతలు తాడిబోయిన రమేష్, తాడిబోయిన రఘురాంలు వేధిస్తున్నారని లక్ష్మి ఆవేదన వ్యక్తం చేసింది. లక్ష్మి కుటుంబం రోడ్డుపై బైఠాయించి కన్నీటి పర్యాంతమైంది. గతంలో ఎప్పుడు ఇలాంటి వేధింపులు చూడలేదని వాపోయింది.

## సిబిఐ కోర్టులో లొంగిపోయిన భాస్కర్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్1(అక్షరంన్యూస్)

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు నిందితుడు, కడప ఎంపీ అవినాష్‌రెడ్డి తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డికి కండిషన్ బెయిల్ ముగిసింది. కండిషన్ బెయిల్ ముగియడంతో సీబీఐ కోర్టులో భాస్కర్‌రెడ్డి లొంగిపోయారు. ఇప్పటికే భాస్కర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌ను సీబీఐ కోర్టు కొట్టివేసింది. ఆయన ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సీబీఐ కోర్టు కండిషన్ బెయిల్ మంజూరు చేసింది. నవంబర్ 30 వరకు కండిషన్ బెయిల్ మీద భాస్కర్‌రెడ్డి బయట ఉన్నారు. కండిషన్ బెయిల్ ముగియడంతో చంచల్ గూడా జైల్లో భాస్కర్‌రెడ్డి లొంగిపోయారు. ప్రస్తుతం చంచల్ గూడా జైల్లో భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

## నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున అవకాశాలు

**పుంగనూరులో ఎటక్ట్రిక్ బస్సుల తయారీ కంపెనీ**

**వివరాలు వెల్లడించిన కలెక్టర్ షణ్మోహన్**

చిత్తూరు,డిసెంబర్1అక్షరంన్యూస్)

: జిల్లాలో చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి చొరవతో దేశంలో అత్యాధునిక టెక్నాలజీతో చిత్తూరు జిల్లా పుంగనూరులో ప్రముఖ జర్మన్ పరిశ్రమ ఎలక్ట్రిక్ బస్సులు తయారీ చేసే పెప్పర్ మోషన్ పరిశ్రమను ఏర్పాటు చేసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ తెలిపారు. పుంగనూరులో పెప్పర్ మోషన్ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ పరిశ్రమ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్,పెప్పర్ మోషన్ వాహనాల తయారీ సంస్థ సి ఈ ఓ, ప్రతినిధి బృందంతో కలసి శుక్రవారం పుంగనూరు ఎంపిడిఓ కార్యాలయం వద్ద విలేరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెప్పర్ మోషన్ సీఈవో ఆంద్రియాస్ హేగర్,సీటీవో డాక్టర్ మథియాస్ కెర్లర్, సీఎస్‌వో సత్య,,÷నాన్స్ డైరెక్టర్ ఉవే స్టెల్టర్, నా ఉర్త్ ఎలక్టానిక్ ఇండియా ఎండి హర్ష ఆద్య, పెప్పర్ మోషన్ సిఐఓ రాజశేఖర్ రెడ్డి నల్లప రెడ్డి, సి ఎస్ వో సత్య బులుసు,సీసీవో రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ మాట్లాడుతూ జిల్లా చరిత్రలో ఈ దినం సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజని, రూ.4,640 కోట్ల పెట్టుబడితో 800 ఎకరాల విస్తీర్ణంలో పుంగనూరు లో ప్రముఖ జర్మన్ పరిశ్రమ పెప్పర్ మోషన్ ఎలక్రిక్ వాహనాల తయారీ పరిశ్రమ ఏర్పాటుకు కృషి చేసిన రాష్ట్ర విద్యుత్, ఇందన, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి డా.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపి, లోక్ సభ ప్యానల్ స్పీకర్ పి.వెంకటమిథున్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. చదువుకున్న నిరుద్యోగ యువత ఉద్యోగాల కొరకు తన కుటుంబాన్ని, గ్రామాన్ని వదిలి బెంగళూరు, చెన్నై వంటి నగరాలకు వెళ్ళే అవసరం లేకుండా పెప్పర్ మోషన్ ఎలక్రిక్ వాహనాల తయారీ పరిశ్రమ ఏర్పాటు ద్వారా. స్థానికం గా 8100 ఉద్యోగాలు పొందవచ్చునని తద్వారా ఈ పరిశ్రమ చుట్టూ ఉన్న భూముల విలువ పెరుగు తుందని, పుంగనూరు ముఖచిత్రం మారుతుందని, అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందన్నారు.

# జనసేనకు ప్రజలే అండదండ

- ప్రజల కోసమే మా పోరాటం
- జనసేన పెట్టినప్పుడు ధైర్యమే ఆయుధం
- యువత అండదండలతోనే ముందుకు సాగుతున్నాం
- వైసిపి ప్రభుత్వ వైఫల్యాలపై రాజలేని పోరాటం
- ఎపిలో ఎన్నికలకు మరో వందరోజులే ఉన్నాయి
- ఇప్పటి నుంచే కదనరగంలోకి దిగాల్సిందే
- జనసేన విస్తృతస్థాయి సమావేశంలో పవన్ కళ్యాణ్

అమరావతి,డిసెంబర్1అక్షరంన్యూస్)

వైసీపీకి భావజాలం లేదని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యల కోసం జనసేన రాజీలేని పోరాటం చేస్తోందని, ఇదే జనసేనతో ఉన్న బంధం అన్నారు. ప్రజలు జనసేనను నమ్మారని, పోరాటానికి స్ఫూర్తిని ఇచ్చారని అన్నారు. తెలంగాణలో పోరాటం చేయడానికి ఇదే కారణమని అన్నారు. అలాగే ప్రధాని అంతటి వ్యక్తి జనసేన బలాన్ని గుర్తించడం చిన్న విషయం కాదన్నారు. శుక్రవారం నాడు జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నేతలతో పవన్ కళ్యాణ్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. పవన్ అధ్యక్షతన జరిగిన భేటీలో నాదెండ్ల మనోహర్, నాగబాబు, రాష్ట్రస్థాయి నేతలు పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాట కార్యాచరణ ప్రకటించారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై జనసేన నేతలతో చర్చించారు. జనసేన, టీడీపీ ఉమ్మడిగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఈ సందర్భంగా చర్చించారు. అనంతరం పవన్ మాట్లాడుతూ...వైసీపీ వంటి పార్టీలకు ఈ పరిణామాలు ఇబ్బంది అనిపిస్తాయి. బీజేపీ, టీడీపీతో ఎలా కలుస్తారని నన్ను అంటున్నారు. అసలు నన్ను విమర్శించే అర్హత వైసీపీలో ఎవరికీ లేదు. నేను ఏ నిర్ణయం తీసుకున్నా అది ప్రజలు క్షేమం, రాష్ట్ర అభివృద్ధే ముఖ్యంగా తీసుకుంటాను. జనసేనకు యువతే పెద్ద బలం. రాష్ట్రంలో జనసేనకు ఆరున్నర లక్షల క్యాడర్ ఉంది. నేను మొదట్నుంచీ పదవులు కోరుకోలేదు. స్వార్థం వదిలేయాలని నేతలను కోరుతున్నాను. చేసే పని, పోరాటమే మనకు గుర్తింపు ఇస్తుంది. యువత ధైర్యంగా ముందుకు వచ్చి ఓటు వేయాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. ఇతర రాష్ట్రాల యువత కూడా మనకు మద్దతిస్తున్నారు. జనసేన యువత బలం చూసి బీజేపీ పెద్దలే ఆశ్చర్యపోయారు. నన్ను, నా భావజాలాన్ని నమ్మే యువత వస్తున్నారు. నేనేం చేసినా దేశ సమగ్రత గురించే ఆలోచిస్తాను. నేను మొదట్నుంచీ పదవులు కోరుకోలేదు. స్వార్థం వదిలేయాలని నేతలను కోరుతున్నాను. చేసే పని, పోరాటమే మనకు గుర్తింపు ఇస్తుంది. యువత ధైర్యంగా ముందుకు వచ్చి ఓటు వేయాలని ముందునుంచీ పిలుపు ఇచ్చానని చెప్పారు. ఏపీ భవిష్యత్తును ఒన నిర్దిష్టమైన విధానంలో అభివృద్ధి పథంలో నడిపించాలి. ఏపీలో ఎన్నికల కోసం వంద రోజుల సమయమే ఉంది. మనం ప్రజల్లోకి వెళ్లాలి.జనసేన పార్టీ స్థాపించినప్పుడు గుండె ధైర్యం తప్ప నాతో ఎవరూ లేరు. జనసేనకు బలం మన యువతరం. రెండు కోట్ల లోపు బ్జడెట్‌తో నేను పార్టీ పెట్టాను.జనసేనకు 13వేల మందిగా ఉన్న యువత నేడు 6 లక్షలకు చేరారు. ప్రజలు నాకు ఇస్తున్న గౌరవంతో నాకు మరింత కృతజ్ఞత పెరుగుతుంది. సమస్యలు పట్ల స్పందించడమే నా విధానం. సుగాలి ప్రీతి విషయంలో చాలా ఆవేదన చెందాను. పది మందికి డబ్బులు ఇవ్వకుండా స్వచ్ఛందంగా యువత తరలి వస్తున్నారని పవన్ కళ్యాణ్ తెలిపారు. హైదరాబాద్‌లో అత్యల్ప ఓటింగ్ బాధాకరం. తెలంగాణ ఎన్నికల ఓటింగ్ శాతం చూసి బాధ కలిగించింది. బీజేపీ వంటి జాతీయ పార్టీ అధ్యక్షులు కూకట్‌పల్లిలో జనసేన కండువా కప్పుకుని ప్రచారం చేయడం ఆనందం కలిగించింది. జనసేనకు కమిట్‌మెంట్‌తో పనిచేస్తున్న యువతను చూసి వారు ఆశ్చర్యపోయారు. యువత ఆదరణ చూసే తెలంగాణలో 8 చోట్ల పోటీ చేశాం.మాజీ సీఎం కుమార్తె, సీఎం సోదరిగా ఉన్న వారు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి నిలపలేక పోయారు. తెలంగాణలో నేను పెద్దగా పర్యటనలు చేయలేదు. నా భావజాలం నచ్చి నాతో కలిసి యువత అడుగులు వేసింది. ఎనిమిది స్థానాల్లో వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పోటీ చేశారు. జనసేన ఐడియాలజీ నచ్చే వారు ముందుకు వచ్చారు.జనసేన అనేది వ్యక్తుల పార్టీ కాదు... భావజాలంతో నడిచే పార్టీ... ఇది భవిష్యత్తులో తప్పకుండా కనిపిస్తుంది. ప్రాంతీయ పార్టీలకు వ్యతిరేకం అన్న బీజేపీ జనసేనను మిత్ర పక్షంగా కలుపుకుందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# గార ఎస్‌బిఐలో భారీ కుంభకోణం

- కుదువపెట్టిన 7 కిలోల బంగారు ఆభరణాలు మాయం
- మహిళా ఉద్యోగి ఆత్మహత్యతో క్లిష్టంగా మారిన కేసు
- రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

శ్రీకాకుళం,డిసెంబర్1అక్షరంన్యూస్)

గార ఎస్‌బీఐలో ఖాతాదారులు కుదవ పెట్టిన బంగారు ఆభరణాలు మాయం కావడం జిల్లాలో సంచలనం సృష్టిస్తోంది. రూ.4కోట్ల 7లక్షల విలువైన 7కిలోల బంగారం కనబడకపోవడం కలకలం రేపుతోంది. ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్నట్లు చెబుతున్న ఒక మహిళా ఉద్యోగి ఇప్పటికే ఆత్మహత్య చేసుకుని చనిపోవడంతో కేసు మరింత సంక్లిష్టంగా మారింది. ఇప్పుడీ వ్యవహారం బ్యాంకు వర్గాలను కుదిపేస్తోంది. బంగారు ఆభరణాలు గల్లంతుపై పోలీసులకు లిఖిత పూర్వక ఫిర్యాదు కూడా అందడంతో ఇందులో ఎవరి ప్రమేయం ఏమిటో తేల్చే పనిలో పోలీసు యంత్రాంగం నిమగ్నమైంది. ఇప్పటికే ఫిర్యాదులో నలుగురిని నిందితులగా స్పష్టంగా పేర్కొన్నారు. వీరితో పాటు బ్యాంకు అధికారులు, బయట వ్యక్తుల జోక్యంపైనా అనుమానాలుండటంతో పోలీసు వర్గాలు ఆరా తీస్తున్నాయి. ఈ బాగోతం ఎస్‌బీఐ బ్రాంచ్‌లో చోటు చేసుకున్నా జిల్లాలో అన్ని బ్యాంకులు అప్రమత్తమయ్యే పరిస్థితి ఏర్పడింది. ఇలాంటివి ఇంకెక్కడైనా జరిగి ఉండొచ్చేమోనని బ్యాంకు వర్గాలు జాగ్రత్త పడుతున్నాయి. బయట వ్యక్తుల వద్ద బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి సొమ్ము తీసుకోవడం శ్రేయస్కరం కాదని చాలా మంది బ్యాంకుల్లో తమ ఆభరణాలను కుదవ పెట్టి సొమ్ము తీసుకుంటారు. ఆ నమ్మకాన్ని గార ఎస్‌బీఐలో పనిచేసిన కొంతమంది ఉద్యోగులు వమ్ము చేశారు. సూత్రధారులు, పాత్రధారులెవరో విచారణలో తేలనున్నప్పటికీ రూ.4కోట్లకు పైగా విలువైన 7కిలోల బంగారాన్ని మాయం చేశారంటే చిన్న విషయం కాదు. ఇప్పుడా ఖాతాదారులంతా గగ్గోలు పెడుతున్నారు. సాధారణంగా బ్యాంకులో గోల్డ్ లోన్ విభాగం ప్రత్యేకంగా ఉంటుంది. దానికొక అసిస్టెంట్ మేనేజర్ హోదాలో ఉన్న అకౌంటెంట్ ఉంటారు. క్లర్క్ లేదా అప్రైజర్ ఉంటారు. వీరిద్దరు ఖాతాదారుల నుంచి తాకట్టు బంగారాన్ని తీసుకుంటారు. వీరితో పాటు ఇద్దరు కస్టోడియన్‌లు ఉంటారు. అకౌంటెంట్, క్లర్క్ తీసుకున్న బంగారాన్ని కస్టోడియన్‌లతో కలిపి సేఫ్‌లలో భద్రపరుస్తారు. ఆ ఇద్దరు కస్టోడియన్‌ల వద్ద ఉన్న వేర్వేరు తాళాలను ఉపయోగిస్తే తప్ప భద్రపరచడం గాని, తీయడం గానీ జరగదు. ఇంతటి పకడ్బందీ వ్యవహారం ఉండే బ్రాంచ్‌లలో దాదాపు 7కిలోల బంగారం పక్కదారి పట్టిందంటే ఇందులో చాలామంది ప్రమేయం ఉండొచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. బంగారం ఆభరణాలు కుదవ పెట్టిన ఖాతాల బ్యాగులు 2500 వరకు ఉన్నట్లు సమాచారం. అందులో 86 బ్యాగులలో ఉన్న బంగారు ఆభరణాలు మాయమమ్యాయి. ఓ ఖాతాదారు బ్యాంకుకు తనఖా పెట్టిన బంగారం విడిపించేందుకు వెళ్లగా బంగారం కనబడటం లేదని సమాధానం రావడంతో వ్యవహారం బయటికొచ్చింది. దాంతో అదే రోజు సాయంత్రం మరికొందరు ఖాతాదారులు బ్యాంకు వద్దకు చేరి విషయమై మేనేజరు సీహెచ్ రాధాకృష్ణ వద్ద అడుగగా రెండు రోజుల్లో చెబుతామని నచ్చ చెప్పి వెనక్కి పంపించారు. ఈ నేపథ్యంలో ఆ బంగారు ఆభరణాల రుణాల విభాగం బాధ్యతలు చేపడుతున్న అకౌంటెంట్ స్వప్నప్రియను గట్టిగా ప్రశ్నించేసరికి 26బ్యాగులలో ఉన్న రూ. కోటి 75లక్షల బంగారు ఆభరణాలను తెచ్చి ఇచ్చారు. మిగతా 60బ్యాగుల బంగారు ఆభరణాలపై క్లారిటీ ఇవ్వలేదు. ఇంతలో ఆమె ఆత్మహత్యాయత్నా నికి పాల్పడ్డారు. విశాఖలో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ ఘటనతో బంగారు ఆభరణాలు గల్లంతు వ్యవహారం మిస్టరీగా మారిపోయింది. అంతవరకు వ్యవహారాన్ని గుట్టుగా ఉంచిన అధికారులు తప్పని పరిస్థితుల్లో గార పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇవి ఎవరి చేతుల్లోకి వెళ్లాయి. ప్రస్తుతం ఎవరి వద్ద ఉన్నాయి. కీలకమైన వ్యక్తి చనిపోవడంతో దీంట్లో ఉన్న పాత్రధారులెవరో తేలాల్సి ఉంది. ఇంతవరకు అంతర్గతంగా తేల్చుకుందామని భావించినా పరిస్థితి చేయిదాటిపోవడంతో ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ గార పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్యాంకు అకౌంటెంట్ ఉరిటి స్వప్నప్రియ ఆత్మహత్య చేసుకుని చనిపోయిందని, బంగారం మాయంపై ఆమె పాత్రపై కూడా విచారణ చేస్తామన్నారు. దీనిపై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. గురువారం ఉదయం నుంచి గార పోలీస్‌స్టేషన్‌లో ఈ కేసు విషయమై ఇన్‌చార్జి డీఎస్పీ విజయకుమార్, శ్రీకాకుళం ఒకటో పట్టణ సీఐ ఎన్.సన్యాసినాయుడు, బ్యాంకు ఆర్‌ఎం రాజు, గార బ్రాంచి మేనేజర్ సీహెచ్ రాధాకృష్ణతో మాట్లాడారు. బ్యాంకులో ఖాతాదారులు తనఖా పెట్టిన బంగారం మాయమయ్యే సమయంలో లాకర్‌రూంలో ఉన్న సీసీ పుటేజీలే ఈ కేసు దర్యాప్తులో కీలకం కానున్నాయి. ఇప్పటికే బ్యాంకు అధికారులు ఈ పుటేజీలు గమనించారని తెలుస్తోంది.

# హెచ్‌ఐవీ ఎయిడ్స్ రహిత సమాజమే మన లక్ష్యం..

- ఎయిడ్స్ నిర్మూలనే ధ్యేయంగా పనిచేయాలి
- హెచ్‌ఐవీ నివారణకు కమ్యూనిటీ నాయకత్వం వహించాలి
- ఎయిడ్స్ ఉన్న వారిని సమాజంలో కలుపుకోవాలి
- ఏఆర్టీ మందులు తీసుకుంటూ సాధారణ జీవితం సాధ్యం
- అందుబాటులో హెచ్‌ఐవీ మందులు
- ఎయిడ్స్ మరణాల సంఖ్య గణనీయంగా తగ్గుదల
- రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజేంద్ర కుమార్

విజయవాడ,డిసెంబర్1అక్షరంన్యూస్)

హెచ్‌ఐవీ ఎయిడ్స్ రహిత సమాజమే మన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజేంద్ర కుమార్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రాష్ట్ర స్థాయిలో లెట్ కమ్యూనిటీస్ లీడ్ అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ దేశంలో ఉన్న మొత్తం హెచ్‌ఐవి రోగుల సంఖ్యలో మన రాష్ట్రంలో 13? మాత్రమే ఉన్నారన్నారు. రాష్ట్రంలో ఉన్న కమ్యూనిటీ పెద్దలు, భాగస్వాములు కలిసి హెచ్‌ఐవిని ఎదుర్కోవడానికి అనేక వినూత్న కార్యక్రమాలను చేపట్టడంతో రాష్ట్రంలో హెచ్‌ఐవి ఇన్ఫెక్షన్ శాతం 2014తో పోలిస్తే 2021 కి 68? తగ్గిందన్నారు. అదే విధంగా ఎయిడ్స్ మరణాల సంఖ్య 73.75 శాతానికి తగ్గాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొత్త కార్యక్రమాలను నిర్వహించి వాటితో సత్ఫలితాలు సాధించి దేశానికే మార్గదర్శకంగా నిలవగా ఈ పద్ధతులను దేశమంతా అనుసరించడం గర్వకారణమన్నారు. ఇకపై రాష్ట్రంలో కొత్త హెచ్‌ఐవీ కేసులు రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ఏఆర్టీ మందులు తీసుకుంటూ హెచ్‌ఐవీ రోగులు సాధారణ జీవితం గడపవచ్చని సూచించారు. ఏఆర్టీ మందులు రాష్ట్రంలో అన్ని హెల్త్ సెంటర్లలో అందుబాటులో ఉన్నాయన్నారు. హెచ్‌ఐవీ రోగులకు మానసిక స్థైర్యాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గర్భిణీ స్త్రీలలో హెచ్‌ఐవి మరియు సిఫిలిస్ లేకుండా చూడడం, వివక్షను తొలగించడం ప్రమాదకర ప్రవర్తన కలిగిన వారిలో సుఖ వ్యాధులు మరియు జననేంద్రియ వ్యాధులకు ప్రత్యేక సేవలు అన్ని చోట్ల అందేలా చూడడంతో హెచ్‌ఐవీ వ్యాప్తిని అరికట్టగలిగామని రాజేంద్ర కుమార్ వివరించారు. రాష్ట్రంలో మే 23 నుండి యూత్ ఫెస్ట్ - 2023 నిర్వహించామని, ప్రధానంగా మారథాన్ మరియు క్విజ్ పోటీలు కూడా నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానాల్లో నిలిచిన వారిని అక్టోబర్ 8వ తారీఖున గోవాలో నిర్వహించిన జాతీయస్థాయి 10 కే మారథాన్ కు పంపించామన్నారు. రాష్ట్రానికి చెందిన ట్రాన్స్ జెండర్స్ ఇద్దరు తొలి, ద్వితీయ బహుమతులు సాధించారని చెప్పారు. హెచ్‌ఐవి తో పాటు యోగ, శారీరక వ్యాయామం, పోషకాహారంపై రాష్ట్ర యువతలో అవగాహన కల్పించి వారిలో డయాబెటిస్, రక్త పోటు రాకుండా చేయడం కోసం ప్రత్యేకంగా సేఫ్ లైఫ్ క్యాంపెయిన్ ను చేపట్టామన్నారు. ఈ కార్యక్రమం మొదటగా కేఎల్ యూనివర్సిటీలో ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఇందులో 66 మంది సభ్యులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ఆరు నెలల ఫెలోషిప్ ను పూర్తి చేశారని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండటం ఎలా, వ్యాధులకు దూరంగా ఉండడం ఎలా, వ్యాధులు ఉన్న వారిని ఎక్కడికి వెంటనే పంపాలి తదితర విషయాలను గ్రామస్థాయిలో జనాభాకు తెలపడం జరిగిందన్నారు.

# రౌడీవేర్ బ్రాండ్‌లో రష్మిక

హైదరాబాద్,డిసెంబర్1(అక్షరంన్యూస్)



సోషల్ మీడియాలో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోన్న భామల్లో టాప్‌లో ఉంటుంది కన్నడ సోయగం రష్మిక మందన్నా. పుష్ప సినిమాతో సూపర్ పాపులారిటీ సంపాదించుకున్న రష్మిక కొన్ని రోజులుగా నెట్టింట డిఫరెంట్ గెటప్స్‌లో కనువిందు చేస్తుందని తెలిసిందే. దీనిక్కారణమేంటో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. రణ్ బీర్ కపూర్ టైటిల్ రోల్‌లో నటించిన యానిమల్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది రష్మిక మందన్నా. రష్మిక మందన్నా, విజయ్ దేవరకొండ క్రేజీ కాంబో గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. గీతగోవిందం, డియర్ కామ్రేడ్ సినిమాలతో హిట్ పెయిర్‌గా నిలిచిన ఈ ఇద్దరు.. ఆఫ్ స్క్రీన్‌లో కూడా మంచి అనుబంధాన్ని కొనసాగిస్తారని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. విజయ్ దేవరకొండ ఫ్యామిలీతో కూడా సూపర్ బాండింగ్ కొనసాగిస్తుంది రష్మిక. కాగా ఎప్పటికప్పుడు నెటిజన్లు, మూవీ లవర్స్‌లో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుంటారు రష్మికా-విజయ్ దేవరకొండ. విజయ్ దేవరకొండ హోం బ్రాండ్ రౌడీ వేర్ (ఖీనీలిటా లి।జీస)కు మార్కెట్‌లో ఏ రేంజ్‌లో పాపులారిటీ ఉంటుందో తెలిసిందే. ఇప్పుడిదే రౌడీ వేర్‌లో కనిపించి నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది రష్మిక .స్టైలిష్ బ్లాక్ గాగుల్స్ పెట్టుకున్న రష్మిక మందన్నా రౌడీ వేర్ బ్రాండ్ హుడీ వేసుకొని.. ఎయిర్‌పోర్టులో నుంచి వస్తున్న విజువల్స్ హల్ చల్ చేస్తున్నాయి. రష్మిక మందన్నా.. ఏంటీ సంగతి అంటూ తెగ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు నెటిజన్లు. రణ్‌బీర్‌కపూర్ అవార్డు విన్నింగ్ పర్‌ఫార్మెన్స్‌తో అదరగొట్టేశాడని ఇప్పటివరకు వచ్చిన టాక్ చెబుతోంది. ఇక తన పాత్రకు పోసే రష్మిక మందన్నా ఎప్పటిలాగే గీతాంజలి సింగ్ పాత్రలో జీవించేసిందని అంటున్నారు సినీ జనాలు. రష్మిక మందన్నా ప్రస్తుతం పుష్ప ది రూల్‌లో నటిస్తోంది. మరోవైపు ఫీ మేల్ సెంట్రిక్ కథాంశంతో సినిమా కూడా చేస్తోంది. ఈ సినిమాకు రెయిన్ బో టైటిల్ ఫిక్స్ చేశారు. ఇప్పటికే లాంఛ్ చేసిన టైటిల్ పోస్టర్ నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఈ బైలింగ్యువల్ ప్రాజెక్ట్‌కు శాంతరూబన్ దర్శకత్వం వహిస్తున్నాడు. డ్రీమ్ వారియర్స్ పిక్చర్స్ పతాకంపై ఎస్.ఆర్ ప్రభు, ఎస్.ఆర్ ప్రకాష్ బాబు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జస్టిన్ ప్రభాకరణ్ సంగీతం అందిస్తున్నాడు.

# యానిమల్‌లో హింసపాళ్లు మరీ ఎక్కువే

### ప్రేక్షకులను పిచ్చెక్కించేలా సీన్స్

హైదరాబాద్,డిసెంబర్1(అక్షరంన్యూస్)




'యానిమల్' సినిమా తండ్రి కొడుకుల మధ్య వున్న అనుబంధం, భావోద్వేగాల మధ్య నడుమ సాగే ఒక కథ. కానీ దర్శకుడు సందీప్ ఈ కథని చాలా హింసాత్మకంగా, కర్స్ పదాలతో కొంచెం సాగదీసినట్టుగా చెప్పాడు. రణబీర్ అత్యుత్తమ ప్రతిభ కనపరిచాడు అలాగే రష్మిక మందన్న కూడా. రణబీర్ అభిమానులకి ఈ సినిమా నచ్చే అవకాశం వుంది, కుటుంబంతో చూడటంలో కొంచెం ఇబ్బంది పడతారు. తెలుగు దర్శకుడు సందీప్ రెడ్డి వంగా, బాలీవుడ్ సూపర్ స్టార్ రణబీర్ కపూర్ తో 'యానిమల్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. మునుపెన్నడూ లేనంత విధంగా ఈ సినిమాని తెలుగులో చాలా ఎక్కువగా ప్రచారం చేశారు. అందుకే ఈ సినిమాకి అదిరిపోయే అడ్వాన్స్ బుకింగ్స్ వచ్చాయి. రష్మిక మందన్న ఇందులో కథానాయకురాలు, అనిల్ కపూర్, బాబీ డియోల్ ముఖ్య పాత్రలు పోషించారు. కరన్ విజయ్ సింగ్ (రణబీర్ కపూర్) కి తండ్రి బలబీర్ సింగ్ (అనిల్ కపూర్) అంటే చిన్నప్పటి నుంచి చాలా ఇష్టం. తండ్రి పుట్టినరోజు నాడు తండ్రికి శుభాకాంక్షలు చెప్పడానికి స్కూల్ నుండి ఇంటికి వచ్చి తండ్రి కోసం ఇల్లు, ఫ్యాక్టరీ అంతా తిరుగుతాడు కానీ, తండ్రి వ్యాపారవేత్త కావటంతో కుమారుడికి సమయం కేటాయించలేకపోతాడు. అక్కడ నుండి విజయ్ జీవితం మొదలవుతుంది, ఇక కుటుంబంని తనే చూసుకోవాలని అనుకుంటాడు. అందుకే

కాలేజీలో తన సిస్టర్ ని ఎవడో చెయ్యి పట్టుకున్నాడు అని తెలిసి కాలేజీకి గన్ పట్టుకెళ్లి బెదిరించి వాళ్ళందరినీ కొడతాడు. కుటుంబ సభ్యులకు ఎటువంటి ఆపద వచ్చినా, విజయ్ ఎంతటి దూరం అయినా వెళతాడు. తండ్రి కొడుకు ప్రవర్తన చూసి వాడు పెద్ద క్రిమినల్ అని, ఎలా తయారవుతాడో అని ఇంటి నుండి వెళ్లిపొమ్మంటాడు. గీతాంజలి (రష్మిక మందన్న) అనే అమ్మాయిని పెళ్లి చేసుకొని ఇద్దరు పిల్లలతో అమెరికాలో ఉన్న విజయ్ తండ్రి మీద ఎవరో మర్డర్ చెయ్యడానికి ప్రయత్నించారని ఇండియా వచ్చాడు? అప్పుడు విజయ్ ఏమి చేసాడు, ఎలా తండ్రిని కాపాడుకున్నాడు? బాబీ డియోల్ కి విజయ్ కి ఏంటి వైరం? తండ్రి బలబీర్ మీద ఎవరు దాడి చేశారు? ఇవన్నీ తెలుసుకోవాలంటే 'యానిమాల్' చూడాల్సిందే.

దర్శకుడు సందీప్ రెడ్డి ఇంతకు ముందు విజయ్ దేవరకొండ కథానాయకుడిగా 'అర్జున్ రెడ్డి' చేసాడు. అదే సినిమాని హిందీలో రీమేక్ చేసాడు. రెండూ ఘన విజయం సాధించాయి. ఇప్పుడు ఈ 'యానిమల్' మూడో సినిమా, చెప్పాలంటే రెండో సినిమా, ఎందుకంటే రెండో సినిమా రీమేక్. సందీప్ తనదైన శైలి ఎంచుకున్నాడు కథలు చెప్పడానికి, అందులో హింస ఉంటుంది, కర్స్ పదాలు ఉంటాయి, అవి కొందరికి నచ్చుతాయి, కొందరికి నచ్చవు. కానీ అతను ఏమి చెప్పాలనుకున్నాడో అది మొహమాటం లేకుండా చెపుతున్నాడు. అందుకే అతని సినిమాలు కుటుంబంతో చూడటానికి ఎబ్బెట్టుగా ఉంటుంది. ముఖ్యంగా ఈ 'యానిమల్' సినిమాలో రెండో సగంలో రష్మిక, రణబీర్ మధ్య వచ్చే సన్నివేశాలు అలాంటివి. తండ్రిని చంపడానికి కొందరు ప్రయత్నిస్తారు, తండ్రిని కాపాడుకోవడానికి ఎంతవనుందిని అయినా చంపడానికి, లేదా చనిపోవడానికి సిద్ధం అవుతాడు కొడుకు. సొంత బావ అని కూడా చూడడు, అతన్ని వదలడు. తండ్రి కోసం ఏదైనా చేస్తాడు. కథ అంత సింపుల్. ప్రతి సన్నివేశంలో ఒక ఇంటెన్సిటీ ఉంటుంది, భయానక దృశ్యాలు ఉంటాయి, అలాగే చాలా ఆసక్తి ఉంటుంది. అది కొందరికి నచ్చదేమో, కానీ సందీప్ అలానే చెప్పాలనుకున్నాడు. క్లైమాక్స్ లో బాబీ డియోల్ ని చంపే దృశ్యం చూసి ప్రేక్షకులు అందరూ ఒక్కసారిగా మొహం పక్కకి తిప్పుకున్నారు, ఎందుకంటే అంత హింస చూడలేక. దీనికి సీక్వెల్ వుంది అని చెప్పే సన్నివేశం కూడా హింసాత్మకమే. అలాగే రణబీర్, అనిల్ కపూర్ మధ్య వచ్చే సన్నివేశాలు చాలా భావోద్వేగాలతో ఉంటాయి. కుటుంబం, తల్లి పడే బాధ, ఇవన్నీ బాగానే చూపిస్తాడు కానీ, హింస, శృంగారం పాళ్ళు మరీ ఎక్కువయిపోయాయి.

# దక్షిణాది అలనాటి నటి సుబ్బలక్ష్మి కన్నుమూత



హైదరాబాద్,డిసెంబర్1(అక్షరంన్యూస్)

దక్షిణాది చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. సీనియర్ నటి ఆర్ సుబ్బలక్ష్మి (87) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె కొచ్చిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి తుది శ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆమె మనవరాలు సౌభాగ్య సోషల్ మీడియా వేదికగా తెలిపారు. 'నా బలం, మా అమ్మమ్మను నేను కోల్పోయాను' అంటూ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. ఆమెకు ఇద్దరు అమ్మాయిలు,, ఒక కుమారుడు ఉన్నారు. సుబ్బలక్ష్మి తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషలతోపాటు సంస్కృతంలో కూడా ఓ సినిమా చేశారు. తెలుగులో వేణు తొట్టెంపూడి నటించిన 'కళ్యాణ రాముడు' సినిమాలో బామ్మ పాత్రలో కనిపించారు, నాగచైతన్య 'ఏ మాయ చేసావె'లో సమంతకు అమ్మమ్మగా నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. చివరిగా 'బీస్ట్' సినిమాలో సుబ్బలక్ష్మి కనిపించారు. ఏక్ దీవానా తా, దిల్ బేచారా చిత్రాలతో బాలీవుడ్ ప్రేక్షకుల్ని పలకరించారు. మొత్తం మీద 70కు పైగా చిత్రాల్లో నటించారు. సినిమాల్లోనే కాకుండా బుల్లితెరపై కూడా ఆమె సందడి చేశారు. ఎన్నో సీరియళ్లలో నటించి ఆకట్టుకున్నారు. సినీ పరిశ్రమలోకి రాకముందు జవహర్ బాలభవన్‌లో సంగీత, నాట్య శిక్షకురాలిగా పనిచేశారు. 1951లో ఆల్ ఇండియా రేడియోలో ఉద్యోగం చేశారు. సౌత ఇండియా నుంచి ఆల్ ఇండియా రేడియోలో పనిచేసిన తొలి లేడీ కంపోజర్‌గా సుబ్బలక్ష్మి రికార్డు సృష్టించారు. అంతే కాకుండా డబ్బింగ్ ఆర్టిస్టుగా కూడా పేరు తెచ్చుకున్నారు. సుబ్బలక్ష్మి మరణవార్త తెలుసుకుని ఇండస్ట్రీకి చెందిన ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు.

## తంగలాన్ డబ్బింగ్‌లో మాళవిక బిజీ

హైదరాబాద్,డిసెంబర్1(అక్షరంన్యూస్)



మాళవిక మోహనన్ సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటారు. తీరిక దొరికిన ప్రతిసారీ అభిమానులతో ముచ్చటిస్తుంటారు. తన సినిమాలకు సంబంధించిన అప్‌డేట్‌లను ఇస్తుంటారు. ప్రస్తుతం ఆమె విక్రమ్ హీరోగా రూపొందుతోన్న 'తంగలాన్'లో నటిస్తున్నారు. తాజాగా విడుదల చేసిన టీజర్‌లో మాళవిక తన లుక్‌తో అందరినీ ఆశ్చర్యపరిచారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి అప్‌డేట్‌ను ఇస్తూ మాళవిక చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. 'వైవిధ్యమైన కథతో రూపొందుతున్న సినిమా ఇది. చిత్రీకరణ పూర్తయింది. ఇటీవల డబ్బింగ్ పనులు మొదలయ్యాయి. సినిమా మేకింగ్‌లో నాకు అన్నిటికంటే కష్టమైన పని డబ్బింగ్ చెప్పడం. నేను ఈ సినిమాకు డబ్బింగ్ చెప్పేటప్పుడు ఎవరైనా వచ్చి నాచేయి పట్టుకుని ధైర్యానిస్తారా?' అంటూ సరదాగా పోస్ట్ పెట్టారు. ఇలాంటి పోస్ట్ పెడితే నెటిజన్లు ఊరుకుంటారా? 'నేను రెడీ అంటే నేను రెడీ.. డబ్బింగ్ థియేటర్‌లో నీ పక్కనే కూర్చుని ధైర్యం చెబుతా' అంటూ ఫన్నీ కామెంట్స్ పెడుతున్నారు. 'తంగలాన్' చిత్రం పా.రంజిత్ దర్శకత్వంలో రూపొందుతోంది. కర్ణాటక, కోలార్ గోల్డ్

ఫీల్డ్స్‌లోని కార్మికుల జీవితాల చుట్టూ జరిగే వాస్తవిక ఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కుతున్నారు. ఇందులో విక్రమ్ ఓ తండాకు చెందిన వ్యక్తిగా కనిపించనున్నారు. భారతీయ, విదేశీ భాషల్లో 2డీ, 3డీలో ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. 2024 జనవరి 26న ప్రేక్షకుల ముందుకొస్తుందీ సినిమా.

## బచ్చులమల్లిలో అల్లరి నరేశ్






హైదరాబాద్,డిసెంబర్1(అక్షరంన్యూస్)




టాలీవుడ్ దిగ్గజ దర్శకుడు దివంగత ఈవీవీ సత్యనారాయణ తనయుడిగా ఎంట్రీ ఇచ్చి సినీ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు హీరో అల్లరి నరేష్. తొలి ప్రయత్నంలోనే 'అల్లరి'తో హిట్ కొట్టి.. సినిమా పేరునే ఇంటి పేరుగా మార్చుకున్నారు. అయితే కొంతకాలంగా ఆయన సీరియస్ కథలపై దృష్టిపెట్టారు. ఈ క్రమంలో 'నాంది', 'ఉగ్రం', 'ఇట్లు మారేడుమిల్లి' చిత్రాలు చేశారు. ఇప్పుడు 'సోలో బ్రతుకే సో బెటరు' ఫేం సుబ్బు దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నాడు. 'బచ్చల మల్లి' అనే టైటిల్‌తో రానున్న ఈ సినిమా కూడా సీరియస్ బ్యాక్‌డ్రాప్‌లోనే ఉంటుండగా.. తుని ప్రాంతంలో జరిగిన కొన్ని యదార్థ సంఘటనల స్ఫూర్తితో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని సమాచారం. ఈ ప్రాజెక్ట్ శుక్రవారం అఫీషియల్‌గా లాంఛ్ అయ్యింది. ఈ వేడుకకు అనిల్ రావిపూడి ముఖ్య అతిథిగా వచ్చి ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. అనంతరం ఈ వేడుకలో టాలీవుడ్ దర్శకులు మారుతి, బుచ్చిబాబు సనా దర్శకుడికి స్క్రిప్ట్ అందజేశారు. ఇక అల్లరి నరేశ్‌కి ఇది 62వ చిత్రం. ఈ సినిమా కథ 1990 నేపథ్యంలో ఉండబోతుంది. రావు రమేశ్, హరితేజ, ప్రవీణ్ తదితరులు నటిస్తున్న ఈ సినిమాను హాస్యా మూవీస్ పతాకంపై రాజేశ్ దండా, బాలాజీ గుత్తా నిర్మిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతాన్ని సమకూర్చనున్నాడు. ఇందులో నరేష్ కి జోడీగా అమృత అయ్యర్ కనిపించనుంది

## దిల్ రాజు ఇంట పెళ్లిబాజాలు

హైదరాబాద్,డిసెంబర్1(అక్షరంన్యూస్)

నిర్మాత దిల్ రాజు ఇంట త్వరలోనే పెళ్లిబాజాలు మోగనున్నాయి. ఆయన సోదరుడు, నిర్మాత శిరీష్ తనయుడు హీరో ఆశిష్ రెడ్డి (ంబతిబఠ ఖీ।టటా) ఓ ఇంటివాడు కాబోతున్నారు. ఆంధ్రప్రదేశకు చెందిన అద్విత రెడ్డి అనే అమ్మాయిని ఆయన వివాహం చేసుకోనున్నారు. గురువారం వీరి నిశ్చితార్థ వేడుక జరిగింది. ఇరు కుటుంబాలు, కొద్దిమంది అతిథులు ఈ వేడుకకు హాజరై సందడి చేశారు. అద్విత తండ్రి వ్యాపారవేత్త అని తెలుస్తోంది. వీరిద్దరి వివాహాన్ని వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎ÷-లాన్ చేశారని సన్నిహిత వర్గాల నుంచి సమాచారం. ఆశిష్ 'రౌడీబాయ్స్' సినిమాతో హీరోగా టాలీవుడ్‌కి పరిచయం అయ్యాడు. ప్రస్తుతం మరో రెండు చిత్రాలతో బిజీగా ఉన్నారు. విశాల్ కాశీ దర్శకత్వంలో నటిస్తున్న 'సెల్ఫిష్' త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో 'లవ్‌టుడే' ఫేమ్ ఇవానా కథానాయికగా కనిపించనుంది.

# రామగుండంలో రాష్ట్రంలో గెలిచేది బీ.ఆర్.ఎస్ పార్టీ



- 3న ఓట్ల లెక్కింపు రోజు గెలిచేది నేనే...
- ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా నేనే ఉంటా..
- బీ.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 1/అక్షరం న్యూస్:** రామగుండం నియోజకవర్గంలో ప్రజల ఆశీస్సులతో, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తల నిర్విరామ కృషితో తిరిగి తానే ఎమ్మెల్యేగా గెలువబోతున్నానని,రానున్న అయిదేళ్లలో ప్రజలకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తానని,మరింత మెరుగైన సేవలందిస్తానని మూడులో ఓట్ల లెక్కింపు రోజు గెలిచేది నేనే ఎమ్మెల్యేగా ఐదేళ్లు ఉండేది నేనే అని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ ధీమాతో అన్నారు. స్థానిక ప్రధాన చౌరస్తా సమీపంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన పార్టీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు దాదాపు రెండు నెలల పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ, గడపగడపకూ తీసుకెళ్లడంలో సఫలీకృతులయ్యారని, తన గెలుపే లక్ష్యంగా కృషి చేసారని కృతజ్ఞతలు తెలిపారు.రామగుండం నియోజకవర్గం చైతన్యానికి మారుపేరని,ఉద్యమ కారులను కన్నగడ్డ అని,తనను అక్కున చేర్చుకున్న నేల అని,2018లో తనకు ఎమ్మెల్యేగా సేవచేసే గొప్ప అదృష్టం,అవకాశమిచ్చిన ప్రజల కోసం రోజులో 18గంటలు, సంవత్సరంలో 350 రోజులు వారి సౌకర్యాల కల్పనలోనే,వారి సేవలోనే గడిపానన్నారు.ప్రజలను మభ్యపెట్టడానికి,ప్రలోభ పెట్టడానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్నో కుట్రలు చేసాడన్నారు.తాను ప్రజాప్రతినిధులకుగానీ,ప్రజలకు గానీ,ఓటు కోసం మద్యం,మాంసం పంచలేదని,ఒక్క రూపాయి కూడా ఎవరికీ ఇవ్వలేదన్నారు.ప్రజలు ధర్మం దిక్కు,న్యాయం వైపే ఉన్నారని,ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో,తనతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మిన లబ్ధిదారులు,ప్రజలు స్పందించిన తీరు అమోఘమని కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలోనూ, రామగుండం నియోజకవర్గంలోనూ మళ్ళీ రానున్నది బిఆర్ఎస్ పాలనేనన్నారు.ఈ విలేకరుల సమావేశంలో అంతర్గం జడ్పీటిసి ఆముల నారాయణ,కార్పొరేటర్లు, ఎన్ వి రమణ రెడ్డి,బాదే అంజలి,కో ఆప్షన్ మెంబర్ తస్నీమ్ భాను,పిటి స్వామి,కౌశిక హరి,గోపు ఐలయ్య యాదవ్,దేవరాజ్,జేవిరాజు,కాల్వ శ్రీనివాస్, నూతి తిరుపతి,నారాయణ,ఎల్లయ్య,శ్రీనివాస్,సమ్మయ్య, గాదం నందు,బండరాజు,కొర్రి ఓదెలు,చింటూ, సంధ్యారెడ్డి,స్వాతి, కళావతి,సమ్మెట సప్న,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## "మానవత్వం గెలుస్తుంది"

- భద్రాద్రి జిల్లాలో ఐదుకు ఐదు స్థానాలు గెలుచుకుంటాం
- కాంగ్రెస్ ,సీపీఐ పార్టీలకు ఓటు వేసి సహకరించిన ప్రజల కృతజ్ఞతలు: సాబీర్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ డిసెంబర్.01/అక్షరం న్యూస్ :** సీపీఐ పార్టీ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు గెలుపు కొరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అహర్నిశలు కృషి చేశారని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాష అన్నారు. శుక్రవారం నాడు శేషగిరి భవన్ నందు జరిగిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా కార్యదర్శి సాబీర్ పాష మాట్లాడుతూ జిల్లాలోని భద్రాచలం, అశ్వరావుపేట, ఇల్లందు, పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు సిపిఐ పార్టీ శ్రేణులు కృషి చేశారన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం ఖాయమని ఆయన చెప్పారు. 30వ తేదీన జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ సిపిఎం, టీజేఎస్, టిడిపి ప్రజాపంథా లు బలపరిచిన సిపిఐ అభ్యర్థి కూనమనేని సాంబశివరావు కంకి కోడవలి గుర్తుపై ఓటు వేసి సహకరించిన కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు జిల్లా కార్యదర్శి సాబీర్ పాష ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు దగ్ధం

-కుటుంబ సభ్యలకు ఆర్థిక సహాయం అందజేసిన
-అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్01/అక్షరం న్యూస్:** మండల పరిధిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు దగ్ధం పరిశీలించి కుటుంబ సభ్యలకు ఆర్థిక సహాయం అందజేసిన అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు. అనంతరం అయిజ మండలం బింగిదొడ్డి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా గొల్ల నర్సింహులు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేరు, బారి ఆస్తి నష్టం వాటిల్లింది. షార్ట్ సర్క్యూట్ శుక్రవారం ఉదయం ఒక్కసారిగా మంటలు వ్యాపించి ఇల్లు మొత్తం చుట్టూ ముట్టాయి. క్షణాల వ్యవధిలో ఇల్లు దగ్ధమైంది.నిరాశ్రయులైన గొల్ల నర్సింహులు కుటుంబ సభ్యులకు అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు గారు ఆర్థిక సహాయం 10000 రూపాయలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ చిన్న రాముడు, సింగిల్ విండో డైరెక్టర్ దొడ్డెన్న, ఎక్లాస్పూర్ గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, ఉప్పల మాజీ సర్పంచ్ లక్ష్మన్న, వేణి సోంపురం సర్పంచ్ నర్సోజి, వార్డ్ మెంబర్ బజారి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధి ఉన్నవారితో కలిసి జీవించటం వల్ల వ్యాధి సోకదు

- లైంగిక సంబంధాల వల్ల మాత్రమే ఎయిడ్స్ వ్యాధి ఒకరి నుండి మరొకరికి సోకు తుంది
- ఎయిడ్స్ వ్యాధి ఉన్నవారిపట్ల మానవతా దృక్పథంతో వారిని మనలో కలుపుకోవాలి
- ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డా.జె.వి.ఎల్.శిరీష




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ డిసెంబర్.01/అక్షరం న్యూస్**బీ ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డా.జె.వి.ఎల్.శిరీష పిలుపునిచ్చారు. డిసెంబర్ 01 న ప్రపంచ ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం తెలంగాణ గురుకుల డిగ్రీ బాలికల కళాశాల యందు సెక్యూర్ సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ జె.వి.ఎల్ శిరీష ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... ఎయిడ్స్ వ్యాధి కలుషితమైన సిరంజి సూదుల వలన, పరీక్షలు చేయకుండా రక్త మార్పిడి చేయట వలన, హెచ్ఐవి వ్యాధి సోకిన తల్లి గర్భము నుండి బిడ్డకు, సురక్షితము కానీ లైంగిక సంబంధాల వలన ఎయిడ్స్ వ్యాధి ఒకరి నుండి మరొకరికి సోకుతుంది .ఈ వ్యాధికి చికిత్స లేదు, నివారణనే దీనికి మార్గం కాబట్టి, ఎవరికైనా ఈ వ్యాధి పట్ల అనుమానం ఉంటే వారు సమీపంలో ఉన్న ఐసీటీసీ సెంటర్లను సందర్శించి అక్కడ ఎలిసా పరీక్షలను చేయించుకోవడం ద్వారా ఈ వ్యాధిని నిర్ధారించుకోవచ్చు అని వివరించారు.

ఈ వ్యాధి సోకిన వారికి చికిత్స ఉండదు కానీ జీవితకాలం పెంచడానికి మందులు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా వారికి అవగాహన కల్పించడం కోసం ఏ ఆర్ టి సెంటర్లను కూడా ఏర్పాటు చేయడం జరిగినదని .కావున ఈ వ్యాధి సోకిన వారు ఈ అవకాశాలను వినియోగించుకోవాలని, అదేవిధంగా ఎయిడ్స్ వ్యాధి ఉన్నవారి వారితో కలిసి జీవించటం వలన రాదు కావున ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ వ్యాధి ఉన్నవారిపట్ల మానవత దృక్పథంతో వారిని మనతో కలుపుకోవాలని ,వారికి మంచి సలహాలను ఇస్తూ వారి జీవితకాలం పొడిగింపుకి మన వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.

ఈ వ్యాధి పట్ల అవగాహన కొరకు టోల్ నంబర్1097 సంప్రదించవలెనని, రాష్ట్రంలో ఈ వ్యాధి యొక్క తీవ్రత క్రమక్రమంగా తగ్గుతూ రావడానికి కారణం ప్రజలలో ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన పెరగడం అని, అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన పెంచుకొని వారి వారి ప్రాంతాలలో పఈ వ్యాధి పట్ల అవగాహన కల్పిస్తూ ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం.హెచ్. ఓ డాక్టర్ సుకృత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మోహన్, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజర్ సత్యకుమార్, కోఆర్డినేటర్ రామకృష్ణ, సెక్యూర్ ఎన్జీవో రాజేంద్రప్రసాద్, డిగ్రీ కళాశాల ప్రధాన ప్రిన్సిపాల్ రాజేశ్వరి, డిప్యూటీ డెమో లు ఎండి.ఫైజ్ మోహియిద్దీన్, నాగలక్ష్మి , ఐసిటిసి కౌన్సిలర్లు, ఔట్రిచ్ వర్కర్లు, కళాశాల సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతి



**కరీంనగర్/సైదాపూర్,డిసెంబర్01(అక్షరం న్యూస్):**శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతిని ముదిరాజుల ఆధ్వర్యంలో నిర్వహించి నివాళులుఅర్పించి నినాదాలు చేశారు.ఆయన గురించి వారు మాట్లాడుతూ...

మలిదశ ఉద్యమంలో మొట్టమొదటిగా తెలంగాణ కోసం ఆత్మత్యాగం చేశాడని, తెలంగాణ అమరుడుగా నిలిచిపోయాడని అన్నారు.14 వ వర్ధంతిని ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు ఎలబోయిన రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.కిష్టయ్య త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ పోలీస్ కిష్టయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సైదాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు నెల్లి రాములు ముదిరాజ్,మాజీ అధ్యక్షులు బొల్ల సమ్మయ్య,నీర్ల వెంకటరాజం,నెల్లి రాజు,ముని శ్రీనివాస్,నీర్ల సతీష్,గుల్ల రమేష్,నెల్లి రాము,గుల్ల సురేష్,నెల్లి విజయ్,బొల్ల బన్నీ, నెల్లి వరుణ్ కుమార్,సుమన్, ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి బొగ్గు డిస్పాచ్ ఉత్పత్తిలో విశేషమైన వృద్ధిని నమోదు చేసింది

**జ్యోతి నగర్ డిసెంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** భారతదేశంలోని ప్రముఖ ఇంటిగ్రేటెడ్ పవర్ యుటిలిటీ అయిన ఎన్ టి పి సి లిమిటెడ్, దాని క్యాప్టివ్ గనుల నుండి 2023-24 ఆర్థిక సంవత్సరంలో నవంబర్ చివరి వరకు బొగ్గు పంపకంలో 90% గణనీయమైన వృద్ధిని నమోదు చేసింది. గత సంవత్సరం సంబంధిత కాలంతో పోలిస్తే మరియు 12.17 మిలియన్ టన్నులు బొగ్గు ఉత్పత్తితో పోలిస్తే, ఈ ఏడాది నవంబర్ 30 వరకు 23.12 మిలియన్ మెట్రిక్ టన్నుల బొగ్గు పంపిణీని సాధించింది.

అదనంగా, కంపెనీ ఈ ఏడాది నవంబర్ 30 వరకు 22.08 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించింది, అదే కాలానికి మునుపటి సంవత్సరంతో పోలిస్తే 80% పెరుగుదలను గుర్తించింది. ఈ అత్యుత్తమ పనితీరు దాని క్యాప్టివ్ గనుల నుండి బొగ్గు ఉత్పత్తిని పెంపొందించడానికి మరియు దేశం యొక్క ఇంధన అవసరాలను తీర్చడానికి సమర్థవంతమైన సరఫరాను నిర్ధారించడానికి ఎన్ టి పి సి యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

ఇప్పటి వరకు, ఎన్టిపిసి దాని నాలుగు ఆపరేషనల్ క్యాప్టివ్ బొగ్గు గనుల నుండి 91 మిలియన్ మెట్రిక్ టన్నుల కంటే ఎక్కువ బొగ్గును ఉత్పత్తి చేసింది, అంటే జార?ండ్‌లోని పక్రి బర్వాదిహ్ %డ% చట్టి-బరియాతు బొగ్గు గనులు, ఒడిశాలోని దూలంగా బొగ్గు గనులు మరియు ఛత్తీస్‌గఢ్‌లోని తలైపల్లి బొగ్గు గని.

బొగ్గు ఉత్పత్తిలో స్థిరమైన వృద్ధిని సాధించడానికి, ఎన్టిపిసి అనేక వ్యూహాలు మరియు సాంకేతికతలను అమలు చేసింది. వీటిలో కఠినమైన భద్రతా చర్యలు, మెరుగైన గని ప్రణాళిక, పరికరాల ఆటోమేషన్, శ్రామికశక్తి శిక్షణ మరియు నిరంతర పర్యవేక్షణ మరియు విశ్లేషణ వ్యవస్థల అమలు వంటివి ఉన్నాయి. కార్యకలాపాలను ఆప్టిమైజ్ చేయడం, ఉత్పాదకతను పెంపొందించడం మరియు శ్రామికశక్తి భద్రతను నిర్ధారించడంలో ఈ కార్యక్రమాలు కీలక పాత్ర పోషించాయి.

ఎన్ టి పి సి దేశానికి నమ్మకమైన మరియు స్థిరమైన శక్తిని అందించడానికి కట్టుబడి ఉంది. బొగ్గు ఉత్పత్తి మరియు డెస్పాచ్‌లో ఈ అద్భుతమైన వృద్ధి ఎన్టిపిసి యొక్క కార్యాచరణ నైపుణ్యానికి మరియు భారతదేశ ఇంధన అవసరాలను తీర్చడంలో దాని సహకారానికి నిదర్శనం. కంపెనీ తన పనితీరును మరింత మెరుగుపరచడానికి మరియు దేశం యొక్క శక్తి లక్ష్యాలకు మద్దతు ఇవ్వడానికి వినూత్న సాంకేతికతలు మరియు స్థిరమైన పద్ధతులను అన్వేషించడం కొనసాగిస్తుంది.

# ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన అవసరం

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/డిసెంబర్ 1 /అక్షరం న్యూస్ :** ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు అందరు కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. డిసెంబర్ 1 ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగ శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల, చుంచుపల్లి మండలం లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఎయిడ్స్ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్త పాటించాలని తెలిపారు. యుక్త వయసు వారు సరైన అవగాహన లేకపోవడం వల్ల ఈ మహమ్మారి బారినపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ఎయిడ్స్ సోకిన వారిని చులకనగ చూడవద్దని, వారి పట్ల వివక్ష చూపరాధని తెలిపారు. కొత్తగూడెం గవర్నమెంట్ హాస్పిటల్ చర్మ వ్యాధుల డాక్టర్ మోహన కృష్ణ రెడ్డి హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువత గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు బానిస కావద్దని సూచించారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల ఏమైన అనుమానం ఉన్నట్లయితే తక్షణమే పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. యువత చెడు మార్గాలను ఎంచుకొని హెచ్ఐవి ఎయిడ్స్ బారిన పడుతున్నారని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి ఉన్నవారితో సహజీవనం, కలిసి ఉండటం, కలిసి భుజించడం వలన వ్యాధి రాదని, రక్త మార్పిడి, సూదులు, లైంగిక సంబంధాల వల్ల వ్యాధి సోకుతుందని తెలిపారు. ఈ వ్యాధి పట్ల విద్యార్థులకు కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి చైతన్యవంతులను చేయాల్సిన అవసరం ఎంతైన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్, జనరల్ సెక్రెటరీ ఆర్. రామారావు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తం రావు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, న్యాయవాదులు లక్కినేని సత్యనారాయణ, మెందు రాజమల్లు, శ్రీనివాసరావు,కళాశాల ప్రిన్సిపల్ జె.రమేష్,అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ జ్యోతి విశ్వకర్మ, నాగ స్రవంతి కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాలురు వసతి గృహానికి న్యాయమూర్తి ఆకస్మిక తనిఖీ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం /డిసెంబర్ 1/అక్షరం న్యూస్ :** జిల్లా న్యాయ సేవాధీకార సంస్థ కార్యదర్శి జి.భానుమతి, శుక్రవారం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ / జూనియర్ కళాశాల, పాల్వంచ బాలుర వసతి గృహానికి ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. మెరుగైన సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగ వసతి గృహం తరగతి గదులు, కిచెన్ రూం, స్టోర్ రూమ్ లను న్యాయమూర్తి పరిశీలించారు. పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హాస్టల్ సిబ్బందిని ఆదేశించారు. సౌచాలయాలు, వసతి గృహ ఆవరణం శుభ్రంగా లేకపోవడంతో న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు.

## టిబిజికెఎస్ నాయకులు శ్యామ్ బాబు సతీమణి భౌతికా యానికి నివాళులు అర్పించి సంతాపం తెలిపిన ఎండీ రజాక్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / కొత్తగూడెం/ డిసెంబర్ 1 / అక్షరం న్యూస్ :** టిబిజికెఎస్ నాయకులు మాజీ సింగరేణి ఉద్యోగి శ్యాంబాబు సతీమణి జమున(55) అనారోగ్యంతో శుక్రవారం మరణించారు . వారికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమార్తె సింగరేణి ఉద్యోగి. టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ రజాక్, వారి మిత్ర బృందం తో రామవరం ఎస్ సి బి నగర్ లోని వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూల మాల వేసి వారి ఆత్మకు శాంతి కలగాలని నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ధాన్యం కొనుగోలులో గోల్ మాల్

- బస్తాకు 2కేజీ ల చొప్పున తూకంలో తేడా
- సెంటర్ ను నిర్వాహకులపై అధికారులు చర్యలు రైతుల ఆందోళన



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) డిసెంబర్ 1 :** మండలంలోని కుసుంబాయి తండలో కంచనపల్లి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తూకంలో బస్తాకు రెండు కిలోల చొప్పున గోల్ మాల్ చేస్తున్నట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.శుక్రవారం రైతులు విలేకరులతో మాట్లాడుతూ కంచనపల్లి పిఎస్ సిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని కుసుంబాయి తండాలో ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అప్పటి నుండి రైతుల వద్ద నిర్వాకులు వరి ధాన్యం కొనుగోలును చేస్తున్నట్టు వారు తెలిపారు.అయితే గత రెండు రోజుల క్రితం కొంతమంది రైతులకు చెందిన వరి ధాన్యాన్ని బస్తాలలో నింపి నిర్వాహకులు బస్టాకు 41 కేజీల చొప్పున తూకం వేయడం జరిగింది. నిర్వాహకులు వేసిన తూకం వేసిన బస్తాలపై అనుమానం వచ్చిన రైతులు శుక్రవారం అందులో ఒక రైతుకు చెందిన ధాన్యం బస్తాలను కొన్నింటిని తీసుకొని వేరొక చోట తూకం వేయగా 42 కేజీల 950 గ్రాములుగా చేపిస్తుందటంతో వారు మోసం పోతున్నట్టు గుర్తించారు.వరి ధాన్యం కొనుగోలు సెంటర్ నిర్వాహకులు బస్తాకు రెండు కిలోల చొప్పున తూకంలో మోసం చేస్తుండడంతో రైతులంతా కలిసి శుక్రవారం ఆందోళనకు దిగారు. ఒక బస్తాకు 2కేజీలు అంటే ఒక లారీ లోడ్ అయితే సుమారు 600 బస్తాల వరకు ఉంటుంది.అంటే ఒక లారీ లోడులో 12 క్వింటాల్( 30 బస్తాలు) కాగా ప్రభుత్వం నిర్ణయించిన ధర 2,203 ఉన్నది. అయితే రైతుల నుండి కొనుగోలు చేసిన,ఎక్కువగా ఉన్న ధాన్యన్ని నిర్వాహకులు వేరొక సంబంధిత వ్యక్తుల పేరు మీద ట్రక్ షీట్ రాసి మిలర్లతో కొమ్ముకై లారీ లోడ్ కు 26 వేల 436 రూపాయల వరకు రైతులను మోసం చేస్తున్నట్టు రైతులు ఆరోపిస్తున్నారు.ధాన్యం కొనుగోలు సెంటర్ ప్రారంభమైన నాటి నుండి ఇప్పటివరకు 24 లారీల వరి ధాన్యన్ని మిల్లుర్లకు తరలించినట్టు రైతులు తెలిపారు.దీన్నిబట్టి రైతులు కొనుగోలు కేంద్రానికి తెచ్చిన వరి ధాన్యంలో నిర్వాహకులు తూకంలో ఎంత మోసం చేస్తున్నారో అధికారులు గుర్తించి నిర్వాహకులపై చట్టపర మైన చర్యలు తీసుకోవా లని రైతులు విజ్ఞప్తి చేస్తున్నా రు.అధికారుల పర్యవేక్షణ లోపం రైతులకు శాపంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పోలీస్ స్టేషన్లో సైతం ఫిర్యాదు చేస్తున్నటు రైతులు భుక్యా మాన్ సింగ్, బానోతు చంద్రు, ధరావత్ సునీత,వాంకుడోత్ అనిత,భూక్యా మంగమ్మ, భూక్య రమేష్, బానోతు శ్రీను, మాలోతు బిచ్చ, బానోతు సంజీవ, బానోతు తరుణ్, బానోతు రమేష్ లు తెలిపారు.



# భీమదేవరపల్లిలో ఇసుక తోడేళ్లు..



- యథేచ్ఛగా అక్రమ రవాణా
- విచ్చలవిడిగా ఇసుక డంపులు
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- మండలంలో గుట్టుగా సాగుతున్న దందా..



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 1 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుంది. మండలంలోని వాగుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా గుట్టు చప్పుడు కాకుండా ఇసుకను తరలిస్తున్నారు. గతంలో రాత్రి సమయంలో తరలించిన ఇసుకాసురులు నేడు నిర్భయంగా పట్ట పగలే రవాణా చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇన్ని రోజులు ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ఇసుకాసురులు రెచ్చిపోయి ఇసుక డంపులను ఏర్పాటు చేసుకున్నారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడడంతోనే ఇసుకాసురులు రెచ్చిపోతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలోని గాంధీనగర్ గ్రామంలో విచ్చలవిడిగా ఇసుక డంపులను ఏర్పాటుచేసి సొమ్ము చేసుకుంటున్నారని సమాచారం. గాంధీనగర్ గ్రామానికి హుజురాబాద్, జమ్మికుంట ప్రాంతాల నుండి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించి డంపులను ఏర్పాటు చేస్తున్నారని తెలుస్తోంది. మండలంలోని తదితర గ్రామాల్లో ఉన్న వాగుల నుండి తీసిన ఇసుకను ఫిల్టర్ చేసి అమ్ముతూ వారి దందా విచ్చలవిడిగా కొనసాగిస్తున్నారు. విచ్చలవిడిగా నడుస్తున్న ఈ దందా ను అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేయటం చట్ట విరుద్ధమని తెలిసిన, ఇసుక మాఫియా మాత్రం ఇవేవీ తమకు పట్టవు అన్నట్లుగా వ్యవహరిస్తోంది. నిబంధనలను తుంగలో తొక్కి చట్ట విరుద్ధంగా ఇసుక రవాణా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగానే గండి కొడుతున్నారు.

**కొరవడిన అధికారుల పర్యవేక్షణ...**

మండల వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణా పై అధికారుల పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్లు కనబడుతోంది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఇసుకాసురులు రెచ్చిపోయి యదేచ్చగా తమ దందా కొనసాగిస్తున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇసుకాసురుల పై ఉక్కు పాదం మోపి వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# 11వ గని సీనియర్ మైనింగ్ సర్దార్ కొలని భాస్కర్ రెడ్డి పదవి విరమణ

- ఘనంగా సన్మానించిన ఆత్మీయులు.
- సింగరేణి అధికారులు కార్మికులు యూనియన్ నాయకులు ఆత్మీయ సన్మానం.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 1/అక్షరం న్యూస్:** రామగుండం ఏరియా 1 గోదావరిఖని 11వ బొగ్గు గనిలో 61 సంవత్సరాలు పనిచేస్తూ బొగ్గు ఉత్పత్తికి కష్టపడి శ్రమించి ఉత్పత్తి ఉత్పాదకతకు కృషిచేసిన సీనియర్ మైనింగ్ సర్దార్ కోలనీ భాస్కర్ రెడ్డి శుక్రవారం పదవి విరమణ పొందారు. గని ఆవరణలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో గని అధికారులు తోటి కార్మికులు యూనియన్ నాయకులు కుటుంబ సభ్యులు ఆత్మీయులు భాస్కర్ రెడ్డిని ఘనంగా పూలమాలలు శాలువాలతో ఆత్మీయంగా సన్మానించి సత్కరించారు.ఈ సందర్భంగా గని అధికారులు మాట్లాడుతూ అందరితో ఆత్మీయంగా మంచి మనసుతో మెదిలిన భాస్కర్ రెడ్డి సింగరేణి సంస్థకు ఎన్నో సేవలు అందించారని ఆయన పదవి విరమణ అనంతరం సతి సమేతంగా కుటుంబ సభ్యులతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో గడపాలని దేవుడు వారికి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలిగించాలని కోరారు. ప్రతి ఉద్యోగికి విరమణ అనేది తప్పదని కలిసిమెలిసి పనిచేసిన పదవి విరమణ పొందడం అందరికీ వస్తుందని అన్నారు.సింగరేణి సంస్థ నుండి బ్రీఫ్ కేస్ శాలువా పూలదండలు కప్పి స్వీట్లు అందించి సన్మానించారు.తర్వాత కుటుంబ సభ్యులు ఆత్మీయ స్నేహితులు కార్మికులు భాస్కర్ రెడ్డి అన్నపూర్ణ దంపతులను శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కోలని భాస్కర్ రెడ్డి అన్నపూర్ణ దంపతుల కుటుంబ సభ్యులు కొడుకు కోడలు సుధీర్ రెడ్డి మేఘనా రెడ్డి,అల్లుడు కూతురు సృజన,మనవడు ఇషాంత్,ఆత్మీయ కుటుంబ స్నేహితులు అక్షరం ప్రతినిధి సిరిమల్లె మధు సునీత, చిప్ప రాజేశం అనిత,చందుపట్ల రామ్ చంద్రారెడ్డి, దేవరకొండ బుచ్చయ్య పటేల్,మోర శ్రీనివాస్ 11వ గని కార్మికులు మామిడి కొమురయ్య యాదవ్ ఓవర్ మెన్ సత్యనారాయణ రెడ్డి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలిస్తే ఐదు వేల మెజారిటీ.. బిఆర్ఎస్ గెలిస్తే 1000లోపే..

- రామగుండం నియోజకవర్గం లో అంతుచిక్కని ఓటర్ నాడి




**జ్యోతి నగర్ డిసెంబర్ 1 పెద్దపెల్లి జిల్లా అక్షరం న్యూస్ నవంబర్ 30వ** నెల రామగుండం అసెంబ్లీ ఎన్నికల్లో 1,51,000 ఓట్లు పోలయ్యాయి. ఎన్నికల్లో ఎవరు గెలుస్తారని విషయంలో స్పష్టమైన గణాంకాలు లేకపోయినా కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని అనేక వర్గాలు చెబుతున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాకముందు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టిఆర్ఎస్ గాలి రామగుండం లో కూడా వీచింది. ఎన్నికల ప్రకటన విడుదలైన రోజు నుంచి గాలి మారింది. రాష్ట్రంలో 10 సంవత్సరాలు కెసిఆర్ పాలన చూసాము ఇక మారుద్దాం అనే నిర్ణయానికి వచ్చారు. అప్పటివరకు మొత్తం కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవుతాడని భావించిన అందరి అభిప్రాయాలు తలకిందులు అయ్యాయి. ఉద్యోగాల కల్పన లేకపోవడంతో నిరుద్యోగులు రైతుబంధు ధనవంతులకు ఇవ్వడంతో పేద రైతులు ఎమ్మెల్యే చెప్పినవారికి దళిత బంధు ఇవ్వడంతో మిగతావారు డబల్ బెడ్ రూమ్ ఇల్లు రాకపోవడంతో నిరాశ్రయులు ఇలా మొత్తం పార్టీకి వ్యతిరేకంగా తయారయ్యారు. కాంగ్రెస్ పార్టీ వైపు గాలి వీచింది. రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్సింగ్ ప్రజల్లో తిరుగుతూ తనకు అనుకూలంగా ఓటర్లను ప్రసన్నం చేసుకున్నారు. అనేక రకాలుగా తన వంతు ప్రయత్నాలు కొనసాగించారు. మొదటిసారి ఎమ్మెల్యేగా చేసిన కోర్ కంటి చందర్ సైతం ఐదేళ్లు సర్వశక్తులు వడ్డీ ప్రజలకు దగ్గరవడానికి ప్రయత్నించారు అనేక కార్యక్రమాలు నిర్వహించారు ఇదే
చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సొంతంగా లక్షలాది రూపాయలు వెచ్చించి అనేక మందికి ఉపాధి అవకాశాలు కల్పించారు. ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మా ఖాన్సింగ్ 5000 ఓట్ల మెజార్టీ గెలుపు పొందేఅవకాశం ఉంది. ఓటింగ్ సరళిని బట్టి చూస్తే టిఆర్ఎస్ కాంగ్రెస్ హోరాహోరీగా తలపడ్డాయి. ఎన్నికల రోజు బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకొండ చందర్ కార్యకర్తలు అందుబాటు లేకుండా పోయాడని వార్తతో ప్రతికూల పవనాలు వీసాయి. సంవత్సరం నుంచి మంచినీళ్లు డబ్బు ఖర్చు చేసిన ఎమ్మెల్యే చివరి క్షణంలో డబ్బులు సరిగ్గా పంపిణీ చేయలేదని చాలా డివిజన్లో వ్యతిరేక ఓటు పడినట్టు తెలుస్తుంది. ఈ డబ్బు పంపకాల విషయంలో కాంగ్రెస్ అభ్యర్థి పరిస్థితి కూడా కొన్ని డివిజన్లు అలాగే ఉంది. ఇద్దరి పట్లఅనేకమంది అసంతృప్తి వ్యక్తం చేసినా నిశ్శబ్ద ఓటర్లు మాత్రం తమ పని తాము చేసుకుపోయారు. రాష్ట్రవ్యాప్తంగా వీచిన కాంగ్రెస్ పార్టీ గాలి ఇక్కడ కూడా కొనసాగింది. అయితే ఓటింగ్ సమయంలో సైలెంట్ ఓటర్లు ఎక్కువగా టిఆర్ఎస్ పార్టీకి వేసినట్టుగా ఊహాగాన లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే 5000 మెజార్టీతో గెలుస్తాడని అంచనా ఉంది. ఒకవేళ హోరాహోరీగా జరిగితే టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకొండ చందర్ 1000 లోపు మెజారిటీతో గెలుస్తాడని అంచనాలున్నాయి. ఏదిఏమైనా మూడవ తారీఖు ఫలితాలు వెలబడే వరకు ఇలాంటి ఊహగానాలు సాగుతూనే ఉంటాయి . ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి కద్దుల సంధ్యారాణి ఊహించని రీతిలో పెద్ద ఎత్తున ఓటు బ్యాంకు చేసుకుంది. చివరి క్షణంలో వజ్రం గుర్తుతో పోటీ చేసిన సుమారు సత్యనారాయణ కూడా భారీగా ఓట్లు సాధించినట్లు తెలుస్తోంది.